బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 17 | సోమవారం | 01-07-2024 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

రూ. 12 వేల కోట్ల సమీకరణకు ఎన్‌టిపిసికి గ్రీన్ సిగ్నల్

ప్రజాపక్షం/హైదరాబాద్ : నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి)కి మంచి రోజులు వచ్చాయి. బాండ్లు, ఎన్సిడిల ద్వారా రూ. 12 వేల కోట్ల నిధులను సమీకరించేందుకు బోర్డు ఆమోదం తెలిపినట్లు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ వెల్లడించింది. ప్రైవేట్ ప్లేస్‌మెంట్ కింద విడతల వారీగా బాండ్లను విక్రయించ నున్నట్లు సెబీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ బాండ్ల టెన్యూర్, లిస్టింగ్ వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది.

బొగ్గు బ్లాక్‌లపై

బిజెపి, బిఆర్ఎస్‌ది ఒకే వైఖరి

కేంద్ర సర్కార్ తీసుకువస్తున్న ఎంఎండిఆర్ చట్టానికి బిఆర్ఎస్ మద్దతు

మోదీని మించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అబద్ధాలు

తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు కృషి

మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/ ఖమ్మం

బొగ్గు బ్లాకుల విషయంలో బిజెపి, బిఆర్ఎస్ ది ఒక్కటే వైఖరి అని, బిజెపి ఎంఎండిఆర్ చట్టాన్ని తీసుకు వస్తుంటే బిఆర్ఎస్ మద్దతునిచ్చిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్త గూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలం రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మొదలైందని కోయగూడెం అరవిందో కంపెనీకి మరో చోట అవంతి కంపెనీకి కట్టబెట్టి ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఆయన తెలిపారు. బొగ్గు బావుల విషయంలో బిజెపి కి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అబద్ధాలు చెప్పడంలో మోదీనే మించి పోయారన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సమావేశ నిర్ణయాలను ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలకు బొగ్గు ఉత్పత్తిని అప్పగించినప్పుడు తెలంగాణలో ఎందుకు ఇవ్వరని ఆయన ప్రశ్నించారు. చట్ట విరుద్ధమైన బొగ్గు బ్లాకుల వేలాన్ని అడ్డుకుంటామన్నారు. వేలాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జూలై ఐదు నుంచి ఆందోళనలు చేస్తామని సాంబశివరావు తెలిపారు. జూలై ఐదున కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో ఆందోళనలు చేస్తామని బొగ్గు బ్లాకుల వేలాన్ని ఉపసంహరించుకునేంత వరకు తమ ఆందోళన కొనసాగుతుందని సాంబశివరావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఒకటిన కలెక్టరేట్లను ముట్టడించాలని సిపిఐ నిర్ణయించిందన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు సిపిఐ ప్రణాళికా తరువాయి 2లో

పార్లమెంట్‌లో నీట్ తుపాన్!

పరీక్షా పేపర్ లీకేజీ, అగ్నిపథ్, ద్రవ్యోల్బణంపై అట్టుడకనున్న ఉభయసభలు

పలు అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టు

న్యూఢిల్లీ : పార్లమెంట్ సమావేశాలు సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. అయితే నీట్ పరీక్షా పేపర్ లీకేజీ వివాదం, అగ్నిపథ్ పథకం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై ఉభయసభల్లో వాడివేడిగా చర్చ జరగనుంది. ప్రజా సమస్యలపై విపక్ష సభ్యులు అధికార పక్షాన్ని నిలదీయనుంది. పేపర్ లీక్ వ్యవహారంతో పాటు నిరుద్యోగ సమస్యను కూడా ప్రతిపక్షాలు లేవనెత్తే అవకాశం ఉంది. లోక్‌సభలో బిజెపి సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభించనున్నారు. ఈ తీర్మానాన్ని బిజెపి అగ్రనేత, దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె, మొదటి సారి లోక్‌సభకు ఎన్నికైన బన్సూరి స్వరాజ్ సమర్థించనున్నారు. ధన్యవాద తీర్మానంపై చర్చకు లోక్‌సభ 16 గంటల సమయం కేటాయించగా, మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ సమాధానంతో ముగియనుంది. అదే విధంగా రాజ్యసభలో చర్చకు 21 గంటల సమయం కేటాయించగా, ప్రధాని బుధవారం సమాధానం చెప్పే అవకాశం ఉంది. కాగా, పార్లమెంట్ సమావేశాలు ఈనెల 24వ తేదీన ప్రారంభం కాగా, సభ్యుల ప్రమాణం స్వీకారం, రాష్ట్రపతి ప్రసంగం, స్పీకర్ ఎన్నిక వంటి కార్యక్రమాలు ముగిశాయి. అయితే రాష్ట్రపతికి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు ముందు నీట్ చర్చిచాలని ప్రతిపక్షాలు డిమాండ్ తరువాయి 2లో

బలమైన ప్రతిపక్షంతో మోదీ సర్కార్

విధానాలు మార్చుకోక తప్పదు

సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా

బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరమని, కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా విమర్శించారు. అతి కొద్ది కార్పొరేట్లకు అనుకూలంగా బిజెపి తన విధానాలను అమలు చేస్తుందని, దేశ సంపదను దోచిపెట్టడమే గాక ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించే పనిలో దుస్సాహసానికి పాల్పడుతుందని ఆయన తెలిపారు. ఖమ్మంలో జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో తరువాయి 2లో

లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవికి

పోటీలో అవదేశ్ ప్రసాద్

ఇండియా కూటమి యోచన

న్యూఢిల్లీ : లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌గా సమాజ్‌వాదీ పార్టీ ఎంపి అవదేశ్ ప్రసాద్‌ను పోటీ పెట్టాలని విపక్ష 'ఇండియా' కూటమి భావిస్తోంది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్య నగరం అంతర్భాగంగా ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫైజాబాద్ నియోజకవర్గం నుండి ఆయన సంచలన విజయం సాధించారు. ఆయననే డిప్యూటీ స్పీకర్ పదవికి పోటీ పెట్టేందుకు రెండు అంశాలను విపక్షాలు పరిగణలోకి తీసుకున్నట్లు తెలిసింది. అందులో ఒకటి బిజెపి తరువాయి 2లో

స్మార్ట్ సిటీ మిషన్ గడువు పొడిగింపు

సిఎం రేవంత్ రెడ్డి చొరవతో స్పందించిన కేంద్రం

ప్రజాపక్షం/ హైదరాబాద్/కరీంనగర్ ప్రతినిధి

స్మార్ట్ సిటీ మిషన్‌ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 24న సిఎం రేవంత్ రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి జూన్ నెలాఖరుతో ముగియనుంది. రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు చేపట్టారు. వరంగల్‌లో ఇప్పటివరకు 45 పనులు పూర్తయ్యాయి. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్ లో 25 పనులు పూర్తి కాగా రూ.287 కోట్లతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. ఈ విషయాలను ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి తరువాయి 8లో

త్వరలో కాంగ్రెస్‌లోకి సబితా ఇంద్రారెడ్డి !

బిఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల్లో చర్చ

ఆమె కుమారుడు కార్తీక్‌రెడ్డి కూడా! కీలక పదవి ఇచ్చే అవకాశం

ప్రజాపక్షం/హైదరాబాద్

కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ స్పీడ్ అందుకుంది. ఎంఎల్ఎలు, పలువురు నాయకులు ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరుతుండడంతో బిఆర్ఎస్ విలవిల్లాడుతోంది. తాజాగా బిఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ తగులుతోంది. మాజీ మంత్రి, రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గం ఎంఎల్ఎ పి.సబితా ఇంద్రారెడ్డి సైతం పార్టీ మారేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కాంగ్రెస్‌లో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, అషాఢ మాసం ప్రారంభంలోనే ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. ఇటీవల నియోజకవర్గ పర్యటనలో మంత్రి పదవిపై ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. 'హోమ్ విద్యాశాఖలను మీ కోసమే ఖాళీగా ఉంచారేమో మేడమ్. మీరు వెళ్తే మీకే ఆ శాఖ ఇస్తారేమో' అని ఒకరు నవ్వుతూ వ్యాఖ్యానించగా తరువాయి 2లో

పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు

డ్రగ్స్ నియంత్రణలో స్నిఫర్ డాగ్స్

ప్రజాపక్షం/హైదరాబాద్

డ్రగ్స్ తనిఖీలలో పోలీసులు కొత్త వరవడికి శ్రీకారం చుట్టారు. డ్రగ్స్‌ను పసిగట్టేందుకు నార్కోటిక్ బ్యూరో పోలీసులు శిక్షణ ఇచ్చిన స్నిఫర్ డాగ్స్‌ను రంగంలోకి దించారు. ఈ ప్రత్యేక జాగిలీల ద్వారా ఆదివారం సాయంత్రం పోలీసులు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిధిలో ఉన్న వివిధ పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలీసులతో పాటు జాగిలాలు ఒక్కసారిగా పబ్బుల్లో దర్శనమివ్వడంతో పబ్బు నిర్వాహకులు, వినియోగదారులు ఒక్కసారిగా అవాకయ్యారు. ఒక్కో పబ్బులో సుమారు రెండు గంటల పాటు జాగిలాల సహాయంతో తనిఖీ నిర్వహించారు. అయితే ఈ సందర్భంగా ఎక్కడా కూడా డ్రగ్స్ అనవాళ్లను గుర్తించలేదు. ఇలా చేయడం ద్వారా పబ్బులలో డ్రగ్స్‌ను అరికట్టవచ్చని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి తనిఖీలు మునుముందు కూడా ఆకస్మికంగా జరుతాయని అన్నారు. పబ్బులలోనే కాకుండా ఫంక్షన్ హాల్స్, ఫాంహౌజ్‌లు, గెట్టుగెదర్ తరువాయి 2లో

తెలంగాణ వాదనను పట్టించుకోరా?

పోలవరంపై ఏపి వడివడిగా ముందుకే...

సిడబ్ల్యూసికి మరోసారి తెలంగాణ వాదనలు వినిపించే అవకాశం !!

ప్రజాపక్షం / హైదరాబాద్

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌పై తెలంగాణ చేస్తున్న ఆందోళనలను కేంద్రం పట్టించుకోవడం లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు రెండో సారి కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి)కు దృష్టికి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పోలవరం బ్యాక్ వాటర్‌పై సంయుక్త సర్వేను పరిష్కరించాలని కోరింది . పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురవుతున్న ప్రాంతాలు, డ్రైనేజీలు, పూడిక, పూడికతీత, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ ముంపునకు గురికావడం, వరద రక్షణ చర్యలపై గత రెండేళ్లుగా అప్పటి తెలంగాణ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పలు సమావేశాల్లో లేవనెత్తుతోంది. ఆంధ్రప్రదేశ్ నుండి ఎటువంటి చర్యలు లేవని, తెలంగాణ ఆందోళనలు , వరద రక్షణ చర్యలపై పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పిపిఎ) సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సిడబ్ల్యూసికి మరో సారి తెలంగాణ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర వాదనలు వినిపించే అవకాశం ఉంది. కాగా తెలంగాణ వాదనలు ఇలా ఉంటే.. అటు ఏపి మాత్రం పోలవరంపై వడివడిగా ముందుకు సాగుతోంది. ఈ మేరకు ఏపిలోని పోలవరంలో కీలక సాంకేతిక సవాళ్లను పరిష్కరించేందుకు అంతర్జాతీయ జలవనరుల నిపుణుల బృందం ప్రాజెక్టును ఆదివారం పరిశీలిచింది. అమెరికా, కెనడా తదితర దేశాల నుంచి నలుగురు నిపుణులు ఢిల్లీకి చేరుకుని అటునుండి ఏపికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర జలనరుల శాఖ అధికారులతో ముందుగా ఢిల్లీలో నిపుణులు బృందం సమావేశం అయ్యారు. అనంతరం రాత్రి రాజమండ్రికి చేరుకున్న నిపుణులు పోలవరం ప్రాజెక్టు వద్ద అధికారులతో భేటీ అనంతరం ప్రాజెక్ట్ సైట్‌ను పరిశీలించారు. దీనితో పాటు అక్కడి అధికారులను అడిగి ప్రాజెక్టు వివరాలు తెలుసుకుంటున్నారు. కెనడాకు చెందిన నలుగురు నిపుణులు శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి పోలవరంలో పనిని ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు అంతర్జాతీయ నిపుణులు అక్కడే ఉంటారు. మొదటి రెండ్రోజుల పాటు ప్రాజెక్టును వారు పూర్తిగా పరిశీలిస్తారు. ప్రతి కట్టడాన్ని క్షుణ్ణంగా పరిశీలించేలా ఇప్పటికే పర్యటన షెడ్యూల్ సిద్ధమైంది. ఆ తర్వాత మరో రెండ్రోజుల పాటు సమస్యల పరిష్కారాలపై మేధోమథనం చేయనున్నారు. ఇందులో పోలవరం తరువాయి 2లో

డిఎస్‌కు కన్నీటి వీడ్కోలు

శ్రీనివాస్ మృతదేహానికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

విద్యార్థుల సంఖ్య ఆధారంగానే

'టీచర్ల' కేటాయింపు

కనీసం పది మంది విద్యార్థులకు ఒక టీచర్

61 మంది విద్యార్థులు దాటితే మంజూరైన పోస్టుల భర్తీ

గతంలో జరిగిన పొరపాట్లు, లోపాలకు స్వస్తి

కొత్తగా నిబంధనలు రూపొందించిన విద్యాశాఖ

ప్రజాపక్షం/హైదరాబాద్

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టనున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు, లోపాలను సవరించారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఎక్కువ మంది,ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తక్కువ మంది ఉపాధ్యాయులు ఉన్న విధానానికి ప్రభుత్వం స్వస్తి పలకనుంది. పాఠశాల విద్యాబోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగానే కొత్త నిబంధనలను రూపొందించారు. విద్యార్థుల సంఖ్యతో పాటు మెరుగైన విద్యా బోధనను దృష్టిలో పెట్టుకుని ఆయా పాఠశాలలకు పోస్టులను కేటాయించారు. దీనికి అనుగుణంగానే ఆయా పాఠశాలకు మంజూరైన పోస్టులను భర్తి చేసేలా వెబ్‌ఆప్షన్లను కేటాయించారు. రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పదోన్నతులను ప్రభుత్వం ఇటీవలే తరువాయి 8లో

అమల్లోకి కొత్త చట్టాలు

న్యూఢిల్లీ : బ్రిటిష్ వలస పాలన కాలంనాటి చట్టాలకు ముగింపు పలుకుతూ న్యాయ వ్యవస్థలో కీలక మార్పులను తీసుకువస్తూ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు అమలులోకి రానున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియం సోమవారం దేశ వ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో జీరో ఎఫ్ఐఆర్, ఆన్‌లైన్‌లో పోలీసులకు ఫిర్యాదు, ఎస్ఎంఎస్ వంటి ఎలక్ట్రానిక్ మోడ్‌ల ద్వారా సమన్లు జారీ చేయడం, క్రూరమైన నేరాలకు సంబంధించిన నేర దృశ్యాలను తప్పనిసరి వీడియోగ్రఫీ వంటి నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వటమే కాకుండా రాజద్రోహం పదాన్ని తొలగించారు. భారతీయ న్యాయ సంహితలో రాజద్రోహం స్థానంలో దేశద్రోహం అనే కొత్త పదాన్ని చేర్చారు. రాజ్యాంగ ఆదర్శాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత సమాజంలో నేరాలను త్వరగా పరిష్కరించేందుకు ఈ మార్పులు దోహదపడతాయని కేంద్ర ప్రభుత్వ అధికారిక వర్గాలు వెల్లడించాయి.

'శిక్షల కంటే న్యాయం కోసమే'

కొత్త చట్టాలు పౌరులకు శిక్షలు విధించడం కంటే న్యాయం అందించడానికి ప్రాధాన్యం ఇస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. వలసవాద నేర న్యాయ చట్టాల ముగింపును సూచిస్తూ, అందరికీ న్యాయం చేయాలన్న తలంపుతో కొత్త చట్టాలు అమల్లోకి తరువాయి 8లో

'ఆసియా నాటో'లా ఆ మూడు దేశాలు : ఉత్తర కొరియా

దక్షిణకొరియా, అమెరికా, జపాన్ సంయుక్త విన్యాసాలపై మండిపాటు

దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల సంయుక్త మిలిటరీ విన్యాసాలను 'ఆసియా తరహా నాటో' అని ఉత్తరకొరియా విమర్శించింది. దీనికి ప్రాణాంతక ప్రతిచర్యలు తప్పబోవని హెచ్చరించింది. వార్షిక విన్యాసాలు నిర్వహించాలని గత ఏడాది అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ అధినేతలు త్రైపాక్షిక సమావేశంలో నిర్ణయించారు. ''డిమొక్రాటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా(డిపిఆర్‌కె)కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే మిలిటరీ బలప్రదర్శన చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామ'ని ప్యాంగ్యాంగ్ విదేశాంగ మంత్రి ఆదివారం కెసిఎన్‌ఎ వార్తా సంస్థకు అధికారిక ప్రకటనలో పేర్కొంది. 'అమెరికా–జపాన్–ఆర్‌ఒకె సంబంధాలు పూర్తి స్థాయి ఆసియా తరహా నాటో మాదిరిగా కనిపిస్తున్నాయ'ని, ఇది ప్రాణాంతక ప్రతిచర్యలకు దారి తీస్తుందని హెచ్చరించింది. 'అమెరికా, దాని అనుచరులు తమ మిలిటరీ విభాగాలను బలోపేతం చేసుకునే చర్యలను డిపిఆర్‌కె పట్టించుకోకుండా ఏనాడు లేదని తెలిపింది. మూడు దేశాల తాజా విన్యాసాలలో వాషింగ్టన్ న్యూక్లియర్ సహిత ఎయిర్‌క్రాఫ్ట్ యుఎస్ఎస్ థియోడర్ రూస్‌వెల్ట్, టోక్యోకు చెందిన లక్షిత క్షిపణి విధ్వంసిని జెఎస్ అలాగో, సియోల్‌కు చెందిన కెఎఫ్–16 ఫైటర్ జెట్‌లు పాల్గొన్నాయి. సంయుక్త విన్యాసాలను తమపై దండయాత్రకు అభ్యాసం లాంటిదని ప్యాంగ్యాంగ్ గతంలోనే విమర్శించింది. రష్యాతో ఉత్తర కొరియాకు పెరుగుతున్న సంబంధాల పట్ల దక్షిణ కొరియా ఆందోళన వ్యక్తం చేస్తుంది.

నైజీరియాలో బాంబు పేలుళ్ళు: 18 మంది దుర్మరణం

వివాహవేడుక, ఆసుపత్రి, అంతిమయాత్రలో ఆత్మాహుతి పేలుళ్ళు

నైజీరియా దేశంలోని ఈశాన్యరాష్ట్రం బోర్నోలో జరిగిన బాంబు పేలుళ్ళలో 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 48మంది తీవ్రంగా గాయపడ్డారు. మొదటి పేలుడు ఒక వివాహ కార్యక్రమంలో సంభవించింది. మరొక పేలుడు గ్వోజా జనరల్ ఆసుపత్రి, మూడవ పేలుడు శవయాత్రలో సంభవించింది. ఈ ఘటనకు కారణాలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఆత్మాహుతి దళాలే వరుస పేలుళ్ళకు కారణమని వార్తలు వస్తున్నాయి. వివాహ కార్యక్రమంలో ఒక మహిళ , ఒక పిల్లవాడిని నడుము కట్టుకొని బాబు పేలుళ్ళకు పాల్పడినట్లు సమాచారం అందుతోంది. బోర్నో స్టేట్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (సెమా) ప్రకారం 18 మంది మృతుల్లో పిల్లలు, పురుషులు, మహిళలు, గర్భిణులు ఉన్నారు. బోకో హరామ్ సంస్థ పేలుళ్ళ వెనుక ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.

పోటీ నుండి తప్పకోవాలని బైడెన్‌పై పెరుగుతున్న ఒత్తిడి

'డియర్ బైడెన్... తప్పుకో': చిన్ననాటి స్నేహితుడి లేఖ

కుటుంబసభ్యులతో చర్చించేందుకు క్యాంప్ బెల్‌కు వెళ్ళిన బైడెన్

నవంబర్‌లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా రెండవసారి అధ్యక్ష పదవి రేసులో ఉన్న ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పోటీ నుండి తప్పుకోనున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. ఇటీవల గత గురువారం నాడు ఆయన తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన ముఖాముఖిలో ఘోరంగా విఫలమయ్యారు. చర్చ సందర్భంగా పలుమార్లు తడబడడం, కొన్ని విషయాలు మరిచిపోవడం, పీల గొంతుతో మాట్లాడడం ఆయన మద్దతుదారులనే తీవ్ర నిరాశ పరిచింది. ఇలాగైతే ఎన్నికల్లో డెమొక్రాట్‌లు గెలవడం కష్టమేనని ఆ పార్టీ వాళ్ళే భావిస్తున్నారు. దీంతో జోబైడెన్ బరి నుండి తప్పుకోవాలని డెమొక్రాట్ పార్టీ దాతలు, సభ్యులు భావిస్తున్నారు. కొంత మంది దాతలు తమ విరాళాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు.నియమావళి ప్రకారం పార్టీ ఇప్పుడు అభ్యర్థిని మార్చే అవకాశం లేదు. స్వయంగా బరిలో ఉన్న అభ్యర్థే తప్పుకోవాల్సి ఉంటుంది. దీంతో జో

బైడెన్ పై తీవ్ర వత్తిడి వస్తుంది. ఈ నేపథ్యంలో ఆయన క్యాంప్ డేవిడ్‌కు వెళ్ళారు. అక్కడ ఆయన తన కుటుంబసభ్యులతో పోటీ విరమణ అంశంపై కూడా చర్చించే అవకాశం ఉందని మీడియా కథనాలు వెలువడ్డాయి.

పోటీ నుండి తప్పుకో మిత్రమా

అమెరికా జో బైడెన్ చిన్ననాటి స్నేహితుడు, దీర్ఘకాలిక మద్దతుదారుడు జే పరిని కూడా ఆయనను పోటీ నుండి తప్పుకోవాలని సూచించారు. ఈ మేరకు బైడెన్‌కు ఆయన రాసిన భావోద్వేగపూరిత లేఖ 'సిఎన్ఎన్'లో ప్రచురితమైంది. బైడెన్‌కు జే పరిని తల్లి బేబీ సిట్టర్‌గా వ్యవహరించేవారు. దేశం భారీ సంక్షోభంలో ఉన్నప్పుడు బైడెన్ నేతృత్వంలో సాధించిన విజయాలను జే కొనియాడారు. ముఖ్యంగా మహమ్మారి సమయంలో ఆర్థిక సంక్షభం తలెత్తినప్పుడు బైడెన్ వ్యవహరించిన తీరు, గన్ సంస్కృతిని నియంత్రించడం, మౌలికసదుపాయాలను పెంపొందించడం, నేరాలను నియంత్రించడం, ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం వంటి చర్యలను ఆయన ప్రస్తావించారు. ఉక్రేన్‌కు విజయవంతంగా మద్దతు కూడబెట్టినందుకు ప్రశంసించారు. అదే సమయంలో ఇటీవల మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన ముఖాముఖిలో బైడెన్ తీరుపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జీరబోయిన గంతు, తరచు వణకడం,మధ్య మధ్యలో మరిచిపోవడం, వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని, 82 సంవత్సరాలకు చేరువవుతున్న సమయంలో అధ్యక్ష పదవికి మీరు సరైన ఎంపిక కాబోరని బైడెన్‌కు జే సలహా ఇచ్చారు. అధ్యక్షుడిగా మరొక విడతలో దేశాన్ని ఏ మేరకు విజయవంతంగా ముందుకు తీసుకెళ్తారనే అంశంపైఆందోళన ఉందన్నారు. 'నీవు ఇప్పుడు నాలాగే వృద్ధుడవు. మన శరీరాలు ఒకప్పటి లాగా సహకరించబోవు. కొన్ని సార్లు ఉదయమే లేవడానికి కూడా ఇబ్బంది పడుతుంటామని' పేర్కొన్నారు. దేశ భవిష్యత్తునుపై దృష్టిలో పెట్టుకోవాలని, మరొక చురుకైన డెమోక్రాటిక్ అభ్యర్థి కోసం పోటీ నుండి వైదొలిగి చరిత్రలో నీదైన ముద్ర వేయాలని కోరారు. అలా జరగకపోతే ట్రంప్ గెలిచే ప్రమాదముందని, అప్పుడు ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ట్రంప్ గెలిస్తే ఉక్రేనియన్‌లపై విరుచుకుపడేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్వేచ్ఛ ఇచ్చినట్లు అవుతుందని, అలాగే ఇజ్రాయిల్ ప్రధానికి నెతన్యాహూకు బ్లాంక్ చెక్ ఇచ్చినట్లవుతుందని అన్నారు. గవర్నర్ గ్రెచెన్ విట్మర్, గావిన్ న్యూసమ్, జె.బి.ప్రిట్జ్‌కర్ వంటి బలమైన అభ్యర్థులలో ఒకరిని ట్రంప్‌పై పోటీలో పెట్టాలని సూచించారు.

ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీకి జరుగుతున్న ఆకస్మిక ఎన్నికల తొలిరౌండ్ పోలింగ్ సందర్భంగా ఆదివారం పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఫ్రెంచ్ ఓటర్లు

గాజాలో మరింత ఉధృతమైన పోరు

జనావాసంపై పేలుడు.. ఆరుగురి దుర్మరణం..

ఉత్తర, దక్షిణ గాజాలో ఇజ్రాయిల్, పాలస్తీనా బలగాల మధ్య తీవ్ర యుద్ధం జరుగుతుంది. రఫాలోని ఒక ఇంటిపై జరిపిన పేలుడులో చిన్నారులు సహా ఆరుగురు సామాన్య పౌరులు మరణించారు. కాల్పుల విరమణ చర్చలలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. అయితే శాశ్వత కాల్పుల విరమణతో కూడిన ఎలాంటి ప్రతిపాదననైనా సానుకూలంగా పరిశీలించేందుకు హమాస్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మరో వైపు ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిలీల కోసం వేలాది గృహాల నిర్మాణానికి ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రణాళికపై ఆమోద ముద్ర వేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఆక్రమిత పాలస్తీనాలో ఇజ్రాయిల్ అక్రమ నిర్మాణాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నప్పటికీ ఆ దేశం పట్టించుకోకుండా ముందుకు సాగుతోంది. ఈ నిర్మాణాలను పూర్తి చేయడమే తమకు అత్యంత ప్రాధాన్యత అంశమని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ ముందుకు సాగుతున్నారు.

నీట్ తుపాన్!

(మొదటి పేజీ తరువాయి

చేశారు. ఉభయసభల్లోనూ వెల్‌లోకి వెళ్లి నిరసనలు తెలపడంతో పార్లమెంట్ దద్దరిల్లింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులతో ఎన్‌టిఎ మే 5న నీట్ యుజి నిర్వహించింది. జూన్ 4న ఫలితాలు ప్రకటించగా, బీహార్ వంటి రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, ఇతర అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఇదిలా ఉండగా, రాజ్యసభలో చర్చను ప్రారంభిస్తూ, బిజెపి సభ్యుడు సుధాన్షు త్రివేది మోదీని 'అతుల్నియా' (అసమానమైన) అని అభివర్ణించారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలతో వ్యవహరించే విషయంలో, మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అనుసరించిన విధానంలో చాలా తేడా ఉందన్నారు. బిజెపి సభ్యురాలు కవితా పాటిదార్ ఈ తీర్మానాన్ని బలపరిచారు. చర్చలో ఇప్పటివరకు తొమ్మిది మంది పాల్గొన్నారు. నీట్ అంశంపై ప్రత్యేక చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సభలో శుక్రవారం చర్చను చేపట్టాల్సి ఉండగా, ప్రతిపక్ష ఇండియా బ్లాక్ సభ్యుల ఆందోళనలతో లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. నీట్‌పై చర్చ జరగాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు రాజ్యసభలో పెద్దఎత్తున ఆందోళన చేశారు. ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే తోటి సభ్యులతో కలిసి వెల్‌లోకి దూసుకెళ్లారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కాంగ్రెస్ సభ్యుడు ఫూలో దేవి నేతమ్ రాజ్యసభలో నినాదాలు చేస్తూ స్పృహతప్పి పడిపోయారు. దీంతో ఆయనను రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. అయితే సభ్యుడి స్పృహ తప్పి పడిపోయాని సభా కార్యక్రమాలను వాయిదా వేయకుండా కొనసాగించారని, రాజ్యసభ సభ్యుడి ఆరోగ్యంపై ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని విపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని నిలదీశారు.

కాంగ్రెస్‌లోకి సబితా ఇంద్రారెడ్డి!

(మొదటి పేజీ తరువాయి

మంత్రి పదవి కావాలంటే అదృష్టం ఉండాలని, నుదుటి రాత బాగాలేకుంటే ఏమీ చేయలేమని సబితా ఇంద్రారెడ్డి సరదాగా బదులిచ్చారు. అయితే బిఆర్ఎస్ అధికారంలో లేనందున మంత్రి పదవి సాధ్యం కాదని చెప్పకుండా అదృష్టం ఉండాలని ఆమె వ్యాఖ్యానించడంతో త్వరలోనే ఆమె కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ఆమె అనుచరులలో చర్చ జరుగుతున్నది.

కుమారుడికి సైతం కీలక పదవి!

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సబితా ఇంద్రారెడ్డి హోం మంత్రిగా పనిచేశారు. 2019లో కాంగ్రెస్‌ను వీడి బిఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి దక్కించుకున్నారు. అయితే బిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఆమె పార్టీ మారేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఆమె కుమారుడు కార్తిక్ రెడ్డి సైతం కాంగ్రెస్‌లో చేరబోతున్నారని, ఆయనకు నామినేటెడ్ పోస్టును కూడా కాంగ్రెస్ ఆఫర్ చేసిందనే ప్రచారం జరుగుతోంది.

మరోసారి పట్నం, పట్లోళ్ల కాంబినేషన్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజకీయల్లో పట్నం, పట్లోళ్ల ఫ్యామిలీలదే ఆధిపత్యం. ఏ పార్టీ పవర్ లో ఉన్నా ఈ రెండు కుటుంబాల్లో ఎవరో ఒకరు అధికార పక్షంలో ఉండటం గ్యారెంటీ. అయితే 2019 తర్వాత ఈ సీన్ మారింది. పట్నం మహేందరెడ్డి, పట్లోళ్ల సబితా ఈ ఇద్దరూ బిఆర్ఎస్‌లో చేరడంతో రెండు కుటుంబాలు అధికార పక్షంలో ఉన్నాయి. అయితే ఇటీవల పట్నం మహేందర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరగా తాజాగా సబితా ఇంద్రారెడ్డి సైతం కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో ఈసారి పట్నం, పట్లోళ్ల కాంబినేషన్ కాంగ్రెస్‌లోనూ ఉండబోతున్నదనే చర్చ జిల్లాలో వినిపిస్తోంది.

పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలు నిర్వహించే స్థలాలలో కూడా జాగిలాలను ఉపయోగిస్తామని పోలీసులు అంటున్నారు. డ్రగ్స్ ఎక్కడ దాచిపెట్టినా జాగిలాలు వాసనను పసిగడుతాయని చెబుతున్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అందుకనుగుణంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకుని కార్యచరణ మొదలుపెట్టారు. ఒకపక్క శాంతి భద్రతల పోలీసులు, మరోపక్క నార్కోటిక్ బ్యూరో పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారు.

ఒకే వైఖరి

(మొదటి పేజీ తరువాయి

బద్ధంగా ముందుకు సాగుతుందని అందుకు తగిన కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీ అంతర్భాగంగా ఉందని చైతన్య వంతమైన ఈ రాష్ట్రంలో బిజెపికి అవకాశం దక్కదన్నారు. నిర్మాణం లేకుండా సెంటిమెంట్ పై ఆధారపడిన బిఆర్ఎస్ అధికారంలో లేకుండా బతకడం కష్టమని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ లేదా ఇతర రాజకీయ పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు సిపిఐకి అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఉమ్మడి 10 జిల్లాల్లోను కమ్యూనిస్టు పార్టీకి నిర్మాణం ఉందని దానిని మరింత విస్తృత పరిస్తే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. బలమైన ప్రాంతాలను పార్టీ విస్తృతికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పొత్తులు అనివార్యమవుతున్నాయని కాని ఇదే సమయంలో ఇతరులపై ఆధారపడే అవకాశం రాకుండా భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తున్నామని కూనంనేని తెలిపారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే కమ్యూనిస్టులు బలంగా ఉన్నచోట కాంగ్రెస్‌భారీమెజార్టీతో విజయం సాధించిందని కమ్యూనిస్టులు బలహీనంగా ఉన్నచోట బిజెపి గెలిచిందన్నారు. కాంగ్రెస్ సైతం ఈ వాస్తవాన్ని గుర్తించాలని పలుకుబడి కలిగి ప్రజల్లో సానుకూల భావనతో ఉన్న కమ్యూనిస్టులను గుర్తించాలని డిఎంకె మాదిరి మిత్ర పక్షాలకు కూడా సరైన అవకాశాలు కల్పించాలని కూనంనేని సూచించారు.

కమ్యూనిస్టుల కార్యక్రమాల వల్లనే :

కమ్యూనిస్టుల కార్యాచరణ, బిజెపి వ్యతిరేక ప్రచారం నిర్వహించడం వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా తగ్గిందని సాంబశివరావు తెలిపారు. బిజెపి మతోన్మాద ప్రచారాన్ని తిప్పికొడుతూ దేశ వ్యాప్తంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించడం జరిగిందని సాంబశివరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అంశాల వారీగా మద్దతునిస్తూనే ప్రజా సమస్యలు ముఖ్యంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం, రైతులు, కూలీలు, మధ్య తరగతి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపియేతర రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు సిపిఐ సిద్ధమవుతుందన్నారు. ఇందు కొరకు ఒక పక్క ఆందోళనలు మరో పక్క సైద్ధాంతిక శిక్షణ ప్రచారాలను ముమ్మరం చేస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో తీసుకున్న కార్యాచరణను అమలు చేస్తూ హన్మకొండలో పార్టీ నిర్మాణ కౌన్సిల్‌ను నిర్వహించాలని నిర్ణయించడంజరిగిందని సాంబశివరావు తెలిపారు. మీడియా సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయసమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాగం హేమంతరావు, పర్వ పద్మ, తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, బాల మల్లేష్, బాల నర్సింహా, కె. శంకర్‌పాల్గొన్నారు.

విధానాలు మార్చుకోక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను నివేదించారు. ప్రజల్లో బిజెపి పట్ల వ్యతిరేకత మొదలైందని, కాని ఓడించే స్థాయికి చేరుకోలేదని, బలమైన ప్రతిపక్షంతో బిజెపి తన విధానాలను మార్చుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని అజీజ్ పాషా అన్నారు. మతోన్మాద చర్యల నుంచి తిరోగమన బాట పట్టక తప్పదని, ఇప్పటికైనా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ లౌకిక వాదాన్ని కాపాడాలన్నారు. బిజెపి వ్యతిరేక ప్రచారంలో కమ్యూనిస్టులు ముందు వరుసలో నిలిచారని, దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు బలమైన కేంద్రాల్లో మోదీ, ఎన్‌డిఏకు గట్టి ఎదురు దెబ్బ తగిలిందన్నారు. కాంగ్రెస్ మరింత విశాల దృక్పథంతో మిత్ర పక్షాలను కలుపుకునిపోయి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని పాషా అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎన్నో ఆశలు ఉన్నాయని, ఆ ఆశలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం అమలులో వేగాన్ని పెంచాలని అజీజ్ పాషా సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను ప్రజలు విశ్వసించారని, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా హామీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2,500 నగదు బదిలీ, ఆర్థిక చేయూత, ద్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల విషయంలో త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పింఛన్ల విషయంలో ఇచ్చిన నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. కాంగ్రెస్ రాజకీయ నిర్ణయాలు సైతం బిఆర్ఎస్‌తో కొన్ని సరిపోలుతున్నాయని చెప్పారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తులు, ప్రజాప్రతినిధుల కంటే ప్రజలు విపక్షంగా మారకుండా చూసుకున్నప్పుడే అధికార పార్టీ మనుగడ కొనసాగుతుందని పాషా తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయని ఆయన తెలిపారు. సంఖ్యా బలం కంటే ప్రజల ఆలోచనల్లో కమ్యూనిస్టు సానుకూల ధృక్పథం పెరుగుతుందని కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. కొందరు కుహనా మేధావులను పక్కన పెడితే మేధావి వర్గం సైతం కమ్యూనిస్టుల అవసరాన్ని గుర్తించి ప్రజలకు మేలు జరగాలంటే కమ్యూనిస్టులు ఉండాలన్న ప్రచారాన్ని ముందుకు తేవడం అత్యంత సానుకూల పరిణామమని పాషా తెలిపారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీని విస్తరించేందుకు సమిష్టి కృషి జరగాలన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి ఆందోళనలకు కార్యకర్తలను సమాయత్తం చేయాలని అజీజ్ పాషా పిలుపునిచ్చారు. పాలకులు ఎవరైనా ప్రజలే ముఖ్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టుల ఎజెండా కావాలని ఆయన సూచించారు. పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె. సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోటీలో అవదేశ్ ప్రసాద్

(మొదటి పేజీ తరువాయి

ఘనంగా ప్రచారం చేసుకున్న అయోధ్య రామమందిరం ఉన్న నియోజకవర్గంలో గెలుపొందడం, రెండవది, జనరల్ స్థానం నుండి దళితుడైన అవదేశ్ గెలుపొందడం. అవదేశ్ అనుభవం కూడా ఘనంగానే ఉంది. ఆయన తొమ్మిది సార్లు ఉత్తర్‌ప్రదేశ్ శాసనసభకు, ఇటీవల లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనను డిప్యూటీ స్పీకర్ స్థానానికి పోటీ చేయించడం ద్వారా దేశవ్యాప్త చర్చకు తెరలేస్తుందని కూటమి భావిస్తుంది. అవదేశ్ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని తృణమూల్ కాంగ్రెస్ ప్రతిపాదించినట్లు తెలిసింది. టిఎంసి ప్రధాన కార్యదర్శి, ఎంపి అభిషేక్ బెనర్జీ ఇప్పటికే ఈ అంశంపై ప్రతిపక్ష కూటమిలోని వివిధ పక్షాలతో, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎస్‌పి అధినేత అఖిలేశ్ యాదవ్‌లతో చర్చించినట్లు సమాచారం.

ఆర్టిఫిసియల్ రంగానికి కేంద్రం ప్రోత్సాహం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పియూష్ గోయల్‌ను సన్మానించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రజాపక్షం / హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ టెక్నాలజీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రోత్రహిస్తుందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. స్టార్టప్ కల్చర్ మన దేశ ప్రగతిలో ఇప్పటికే కొత్త అధ్యాయం లిఖించిందని ఆయన వెల్లడించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యక్రమంలో భాగంగా అనేక ఆర్ అండ్ డి సంస్థలకు గ్రాంట్లు లభించాయని కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన వాణిజ్య వ్యాపార వేత్తల ఆత్మీయ సదస్సు కు మరో కేంద్ర మంత్రి పీయుష్ గోయల్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వానికి, పారిశ్రామికవేత్తలకు మధ్య నిర్మాణాత్మకమైన చర్చకు ఈ వేదిక చాలా కీలకమైందని కిషన్ రెడ్డి అన్నారు. ఇలాంటి నిర్మాణాత్మక చర్చల ద్వారానే అందరి భాగస్వామ్యంతో దేశ భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపే క్రమంలో మనకు ఎదురయ్యే సవాళ్ల గురించి భారతీయ కార్పొరేట్ కంపెనీలతో చర్చించేందుకు, వినూత్న ఆలోచనలు పంచుకోవడానికి, శక్తివంతమైన భాగస్వామ్యాలను నిర్మించడానికి ఇది మంచి వేదిక అవుతుందన్నారు. పరిశోధన, అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, సాంకేతికత అభివృద్ధికి మన హైదరాబాద్ కేంద్ర బిందువుగా ఉందన్నారు. ఈ విషయం చాలా సార్లు నిరూపితమైంది కూడానని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లో తయారైన వ్యాక్సిన్ యావత్ ప్రపంచంలో కరోనా భయాన్ని తొలగించిందన్నారు. మన దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ గా తీర్చిదిద్దడానికి మన స్టార్టప్‌లు సాంకేతికంగా అద్భుతమైన పురోభివృద్ధిని సాధించాయన్నారు. ప్రైవేట్ రంగం భాగస్వామ్యం, సాంకేతిక పురోగతి ద్వారా సుస్థిరమైన ఆర్థిక ప్రగతిని సాధ్యమవుతుందని కిషన్ రెడ్డి అన్నారు. జిఎస్‌టి బ్యాంకింగ్ సంస్కరణలు, డిజిటైజేషన్ ను పరుగులు పెట్టించడం వంటి సంస్కరణలు దేశాన్ని వేగంగా ముందుకు నడిపించాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి గారి మార్గదర్శనంలో, 2030 నాటికి 100 మిలియన్ టన్నుల కోల్ గ్యాసిఫికేషన్ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తున్నాం. ఈ విషయంలో ప్రైవేటు రంగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను సన్మానించారు.

తెలంగాణ వాదనను పట్టించుకోరా?

(మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం నిపుణులు, సీఎస్ఎంఆర్ఎస్ సంస్థ ప్రతినిధులు, వ్యాప్కోస్, బావర్, కెల్లర్, మేఘా కంపెనీ ప్రతినిధులు, అంతర్జాతీయ డిజైన్ సంస్థ అఫ్రి ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ఆ తర్వాత నైపుణ్య ఏజెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ నిపుణుల బృందం చర్చించనున్నారు.

తెలంగాణ వాదనల నేపథ్యంలోనే..

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌పై తెలంగాణ చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టులో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నట్లు ఏపి ప్రభుత్వం భావిస్తోంది. ఈ సవాళ్లను పరిష్కరించుకుంటూనే ఏపి ముందుకు వెళ్లాలని భావిస్తోంది. ఇందులో భాగంగా డిజైన్లను రూపొందించేందుకు అంతర్జాతీయ

డిఎస్‌కు కన్నీటి వీడ్కోలు

ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి

శ్రీనివాస్ మృతదేహానికి సిఎం రేవంత్‌రెడ్డి నివాళి

ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి : మాజీ మంత్రి డి.శ్రీనివాస్ అంత్యక్రియలు నిజామాబాద్ బైపాస్ రోడ్డు సమీపంలోని ఫామ్‌హౌస్‌లో ఘనంగా జరిగాయి. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. అంతకు ముందు నిజామాబాద్‌లోని ప్రగతినగర్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు డీఎస్ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమ యాత్ర, కంఠేశ్వర్, బైపాస్ రోడ్డు మీదుగా ఆయన వ్యవసాయ క్షేత్రం వరకు సాగింది. అక్కడ అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లను ముందే చేసి ఉంచారు. ఈ అంతిమ యాత్రలో రాజకీయ పార్టీల నేతలు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. అంతకు ముందు నిజామాబాద్‌లోని నివాసంలో శ్రీనివాస్ పార్థివ దేహానికి సిఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం డిఎస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిసిసి చీఫ్‌గా, మంత్రిగా డిఎస్ సేవలు అందించారని తెలిపారు. నిజామాబాద్ నుంచి బలహీన వర్గాల వారికి అవకాశం కల్పించింది డిఎస్సే అని కొనియాడారు. కుటుంబ సభ్యుల ఆలోచనలతోనే డీఎస్‌ను గుర్తుపెట్టుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అవసరాన్ని సోనియా గాంధీతో వివరించటంతో ఆనాడు కరీంనగర్ సభలో 2004లో సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆమోదించి నాలుగు కోట్ల ప్రజలకు మాటివ్వటం జరిగిందన్నారు. పిసిసి అధ్యక్షునిగా 2004లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి డిఎస్ ఎంతో కృషి చేశారని,

2009లోనూ డిఎస్ సారథ్యంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకున్నారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొంతకాలం పార్టీకి దూరమైనా పార్లమెంటులో సిఎస్‌ను సోనియాగాంధీ ఆప్యాయంగా పలకరించేవారని తెలిపారు. డీఎస్ చనిపోయినప్పుడు కాంగ్రెస్ జెండా తనపై కప్పాలనే ఆయన కోరికను నెరవేర్చడానికే కాంగ్రెస్ జెండాను ఆయనపై కప్పామని తెలిపారు. ఇలా ఆయన చివరి కోరికను డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసానికి పంపించి నెరవేర్చామన్నారు. డిఎస్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ అండగా నిలబడుతుందని, వారి పిల్లలతో నాకు సాన్నిహిత్యం ఉందని, ఆయన మీద ఉన్న గౌరవం, ఎనలేని సేవలను గుర్తించి ఇక్కడికి వచ్చి నివాళులర్పించటం జరిగిందని వారి కుటుంబ సభ్యులతో చర్చించి ఈ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత డిఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. డి.శ్రీనివాస్ కుటుంబం కాంగ్రెస్ కుటుంబమని ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. సిఎం వెంట సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందాన్, నరాల రత్నాకర్, కేశ వేణు నాయకులున్నారు.

జల సంరక్షణతోనే...మానవాళి మనుగడ సాధ్యం

- డాక్టర్స్ డే సందర్భంగా ఇగ్నైటింగ్ మైండ్స్, వాక్ ఫర్ వాటర్ ఆధ్వ ర్యంలో 5కె వాక్
- పాల్గొన్న డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరామ్ ప్రభృతులు

ప్రజాపక్షం/హైదరాబాద్ : జల సంరక్షణకు, భూగర్భ జలాల పెంపుదలకు, వాననీటి సద్వినియోగానికి ప్రజలందరూ తమవంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నీటి సంరక్షణను ఒక ఉద్యమంగా చేపట్టాల్సిన తరుణం ఆసన్నమైందని డిఆర్‌డిఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి అన్నారు. వాననీటి సంరక్షణ చేయకపోతే మానవాళి మనుగడ ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు.

జులై 1వ తేదీన వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్ దుర్గం చెరువు పార్కులో ఇగ్నైటింగ్ మైండ్స్, వాక్ ఫర్ వాటర్, సింగరేణి సంస్థల ఆధ్వర్యంలో జల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు 5కిలో మీటర్ల నడక (5 కె వాక్) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వాక్ ఫర్ వాటర్ వ్యవస్థాపకులు కరుణాకర్ రెడ్డి నిర్వహణలో చేపట్టిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీటిని కాపాడుకోవడాన్ని ప్రతీ ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఖాదీ బోర్డు సభ్యులు పేరాల శేఖర్ రావు మాట్లాడుతూ.. జల కాలుష్యాన్ని నివారించాలని, నదులు లేకపోతే నాగరికత ఉండదన్నారు.

ప్రజలు ఇతర సమస్యల కన్నా పర్యావరణ సమస్యలను అత్యంత ప్రాధాన్యత గల అంశాలు గా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. జల సంరక్షణతోపాటు మొక్కలు నాటడానికి ప్రతీ ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుతం పర్యావరణ సమతుల్యత దెబ్బతి నడంవల్ల అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే తాగునీటికి కూడా యుద్ధాలు చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యం కోసం వైద్యుల అవసరం ఉంటుందని.. కానీ ప్రపంచం మనుగడకు ప్రకృతిని కాపాడుకోవడం ద్వారానే సాధ్యమని.. ఇందుకోసం నీటి సంరక్షణ అత్యంత అవసరమన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని కూడా తగ్గించాలని పిలుపునిచ్చారు. అనంతరం 200మందికి పైగా వైద్యులు ఉత్సాహంగా 5 కిలోమీటర్లు నడిచారు. ఈ 5కె వాక్‌లో పాల్గొన్న వారిని డాక్టర్ సతీష్ రెడ్డి నిర్వాహకులు మెడల్స్‌తో సత్కరించారు.

నిరుద్యోగుల తరఫున అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజాపక్షం/హైదరాబాద్: నిరుద్యోగుల తరఫున రానున్న శాసనసభ సమావేశంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, సభను స్తంభింపచేస్తామని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. నిరుద్యోగులకు బిఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందన్నారు. గ్రూప్స్, నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం గాంధీ ఆసుపత్రిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మోతిలాల్ నాయక్‌ను హరీశ్ రావు ఆదివారం పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి మోతిలాల్ నాయక్‌తో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట

ను నిలబెట్టుకునే వరకు నిరుద్యోగుల తరఫున బిఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. దీక్ష విరమించి, కలిసి పోరాటం చేయాలని ఆయన మోతీలాల్‌నాయక్‌ను కోరారు.

మోతీలాల్ ఆరోగ్యం పట్ల ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని అన్నారు. కోదండరాం నిరుద్యోగుల హక్కుల పట్ల పూర్తి బాధ్యత తీసుకోవాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీ లను అమలు జరిగేలా ముందుకు రావాలని సూచించారు. నిరుద్యోగుల కోసం ప్రొఫెసర్ కోదండరామ్, రియాజ్, బాల్మూరి వెంకట్, ఆకునూరి మురళి,రేవంత్‌రెడ్డి అశోక్ నగర్‌లోని కోచింగ్ సెంటర్ల చుట్ట తిరిగారని, అక్కడికి రాహుల్ గాంధీ ని కూడా తీసుకొచ్చారని హరీశ్‌రావు తెలిపారు. ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్, తన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, ఆరునెలలు గడిచినప్పటికీ జాబ్ క్యాలండర్‌ను విడుదల చేయలేదని ఆరోపించారు.

బానిసత్వపు చట్టాలను మార్చుకోవాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : బానిసత్వపు ఆలోచనలు, బానిసత్వపు చట్టాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం నారాయణగూడలోని కేశవ స్మారక ఆడిటోరియంలో జరిగిన కొత్త చెట్టాలపై చర్చగోష్ఠి కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక దేశాలలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయా దేశాలకు సంబంధించిన అనేక విషయాల్లో మార్పులు వచ్చాయని, ఈ క్రమంలోనే ఐపిసి, సిఆర్‌పిసి చట్టాలను కూడా మార్చామని తెలిపారు. తాను హోంశాఖ సహాయమంత్రిగా ఉన్న సమయంలోనే తన వద్దకు న్యాయవాదులు వచ్చి చట్టాలను మార్చాలన్న అంశాలపై చర్చించారని, వాటిని తాను అమిత్‌షా, నరేంద్రమోదీల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా ఈ చట్టాల మార్పుకు అంకురార్పణ ఏర్పడిందన్నారు. మనం ఇంకా బ్రిటిష్ చట్టాలనే అనుసరిస్తున్నాం.. ఇంకా వారి చట్టాలనే ఎందుకు కొనసాగించాలి మనకు స్వయంగా చట్టాలను తయారుచేసుకునే ఆలోచన, శక్తి లేదా? అని అన్నారు. 75 సంవత్సరాల తరువాత కూడా ఇంకా బానిసత్వపు ఆలోచనతోనే మనదేశం కొనసాగాలా? అని అన్నారు. ప్రధాని మోదీ ఖచ్చితంగా దేశానికి మంచి పనిచేస్తారు. గుడ్డిగా కావాలని కొన్ని వ్యతిరేకించే శక్తు లు, సంస్థలు, ఈ దేశంలో ఉన్నా యి..అందుకే మనం వెనకబడే ఉన్నామన్నారు.

కస్టమ్స్ అధికారులపై సిబిఐ కేసు

శంషాబాద్ విమానాశ్రయంలో సోదాలు

విదేశీ కరెన్సీ విషయంలో అవినీతికి పాల్పడిన వైనం

ప్రజాపక్షం/హైదరాబాద్: అవినీతికి పాల్పడిన ముగ్గురు కస్టమ్స్ అధికారులపై సిబిఐ కేసు నమోదు చేసింది.ఈ మేరకు ఆదివారం శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీ య విమానాశ్రయంలోని కస్టమ్స్ కార్యాలయంతో పాటు హైదరాబాద్‌లోని ముగ్గురు అధికారుల ఇళ్లలో కూడా సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక పత్రాలు, నగదు స్వాధనం చేసుకున్నారు. ఈ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులుగా పనిచేస్తున్న నిజాంపేట్‌కు చెందిన ఎరుకల శ్రీనివాసులు, బోయిన్‌పల్లికి చెందిన పంకజ్ గౌతమ్, సికింద్రాబాద్‌కు చెందిన పెరి చక్రపాణిలపై కేసు నమోదు చేశారు. ఈ ముగ్గరు అధికారులు శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ డ్యూటీ చెల్లించకుండానే కొన్ని కంపెనీలు, వ్యక్తులకు సంబంధించి ఫారెన్ కరెన్సీని ఎక్సేంజ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

కొన్ని కంపెనీలు, వ్యక్తులతో ఈ ముగ్గురు అధికారులు కుమ్మకై విదేశీ, ఇండియా కనెన్సీకి సంబంధించిన వాటిలో అక్రమాలకు పాల్పడి నిందితులకు లబ్దిచేకూర్చారు. ఉద్దేశ్యపూర్వకంగా నేరానికి పాల్పడిన ఈ ముగ్గరు అధికారులపై కేసు నమోదుచేసిన సిబిఐ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఈ ముగ్గరు అధికారులు విమానాశ్రయంలో నమోదు చేసిన కస్టమ్స్ కేసులను కూడా తిరిగి పరిశీలిస్తున్నారు.

నేటి నుండి పాఠశాల విద్యార్థులకు పూర్తిస్థాయి డిజిటల్ పాఠాలు

- ఉదయం 10 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు
- ఏడు సబ్జెక్టులు అరగంట నిడివిగల పాఠ్యాంశాలు

సిఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తి స్థాయి డిజిటల్ పాఠాలు అందించేందుకు టిసాట్ నెట్‌వర్క్ ప్రణాళిక సిద్ధం చేసింది. జూలై 1వ తేదీ నుంచి 2024–25 విద్యా సంవత్సరానికి ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థులకు పూర్తిస్థాయి పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు షెడ్యూల్ ఖరారైంది. విద్యా శాఖ క్యాలండర్ ను అనుసరించి టిసాట్ సిఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రసారాలకు సంబందించి ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత పదిహేను రోజులుగా బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు ప్రసారం చేసిన టిసాట్ 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి 223 పాఠశాలల పని రోజుల్లో 749 గంటల కంటెంట్‌ను 1,498 పాఠ్యాంశ భాగాలుగా విద్యా ఛానల్‌లో ప్రసారం చేస్తున్నట్లు సిఈఓ వివరించారు. ప్రాథమిక విద్యకు సంబందించి తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్ పాఠ్యాంశాల ప్రసారాలుంటాయని వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పాఠశాలల పని రోజుల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు టిసాట్ విద్య ఛానల్‌లో విద్యార్థులకు అనుగుణంగా పాఠ్యాంశ ప్రసారాలుంటాయని, పాఠశాలల్లో ప్రత్యక్షంగా పాఠాలు వినలేని విద్యార్థులు ఆన్‌లైన్ పాఠాలు వినేందుకు చక్కటి అవకాశం కల్పించామని సిఈఓ తెలిపారు. పాఠ్యాంశాలు తెలుగు, ఇంగ్లీష్ తో పాటు ఉర్దూ భాషలోనూ అందుబాటులో ఉన్నాయని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సుమారు 29,478ప్రభుత్వ పాఠశాలల్లోని దాదాపు 58,98, 685 మంది విద్యార్థులు ఈ డిజిటల్ పాఠాలను సద్వినియోగం చేసుకోవాలని సిఈఓ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. పాఠ్యాంశాల కంటెంట్ టిసాట్ శాటిలైట్ ఛానల్ విద్యతో పాటు టిసాట్ యాప్, యూట్యూబ్ లోనూ అందుబాటులో ఉంటాయన్నారు.

ప్రజాహితం కోసం పనిచేస్తున్న బోట్ క్లబ్

ది హైదరాబాద్ బోట్ క్లబ్ అధ్యక్షుడు చెన్నాడి సుధాకర్ రావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో ది హైదరాబాద్ బోట్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజాహితం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని మాజీ ఎంఎల్‌సి, క్లబ్ అధ్యక్షులు చెన్నాడి సుధాకర్ రావు తెలిపారు. ది హైదరాబాద్ బోట్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్త కమిటీ సభ్యులతో కలిసి సుధాకర్ రావు మాట్లాడారు. ప్రత్యేకంగా విద్య, వైద్య రంగాలపై ప్రజలను చైతన్యవంతులు చేయడంతో పాటు మురికివాడల్లో క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులో నిర్వహించడం చేస్తున్నామని చెప్పారు. ప్రత్యేకంగా కొన్ని అభివృద్ధికి నోచుకొని ప్రాంతాలను, కాలనీలను ఎంపిక చేసి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం భవిష్యత్తులో పనిచేస్తామని ప్రకటించారు. కరోనా, తుఫాన్ సమయంలో రూ.10 లక్షల చొప్పున రూ.20 లక్షల రూపాయల సహాయాన్ని క్లబ్ తరఫున అందించామన్నారు. క్లబ్ సభ్యుల కోసం హెల్త్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. క్లబ్ మెంబర్స్ కోసం ఇతర రాష్ట్రాల క్లబ్బులతో ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. తద్వారా బోట్ క్లబ్ సభ్యులు ప్రస్తుతం అనుసంధానమైన వివిధ రాష్ట్రాల్లోని 59 ఆయా క్లబ్‌లలో కూడా సౌకర్యాలను పొందవచ్చని తెలిపారు. 2024 26 సంవత్సరానికిగాను ఎన్నికైన కొత్త కమిటీని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. 8వసారి ప్రెసిడెంట్‌గా చెన్నాడి సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్‌గా ఎ. మురళీధర్ రెడ్డి, సెక్రటరీగా 8వ సారి టి. అమరేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బి. నరేందర్ రావు, కోశాధికారిగా కె. ధరణిధర్, బోట్ క్లబ్ మీటింగ్ కమిటీ మెంబర్స్‌గా హెచ్.వి. సురేందర్ నాథ్, సోమ విజయ్ ప్రకాష్, శేషగిరిరావు తుమ్మల, టి. శ్రీధర్ రెడ్డి, వి. సుధీర్ రెడ్డి, వి. విజయ్ గోపాల్ రావులు ఎన్నికైనట్లు ప్రకటించారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించరూ...

అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు

ప్రజాపక్షం / హైదరాబాద్: వికలాంగులు సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను కోరారు. హైదరాబాదులో ఆదివారం ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ సిపి రాధాకృష్ణను అఖిలభారత వికలాంగుల వేదిక జాతీయ దీక్ష కొల్లి నాగేశ్వరావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేసింది. వికలాంగుల పెన్షన్ పెంపు, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, ప్రతి ఒక్క వికలాంగుడికి డబల్ బెడ్ రూమ్‌ల కేటాయింపు, అర్హులైన వికలాంగులందరికి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన గవర్నర్‌ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ఆసరా పెన్షన్ పెంచకపోవడం దురదృష్టకరమని, ఎంతోమంది దివ్యాంగులు, వృద్ధులు తదితరులు ఆసరా పెన్షన్‌కోసం ఎదురుచూస్తున్నారని ఆయన గవర్నర్‌కు వివరించారు. ప్రభుత్వం అధికారులతో చర్చించి వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని గవర్నర్ హామీ ఇచ్చినట్లు నాగేశ్వరరావు తెలిపారు.

రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రాబోయే నాలుగురోజులు పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. పలుచోట్ల బలమైన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. మరికొన్ని చోట్ల ఉపరితల గాలులు వీస్తాయని హెచ్చరించారు. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామని చెప్పారు. ఆదివారం నుంచి బుధవారం వరకు బలమైన, స్థిరమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందన్నారు. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఆవర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరానికి దగ్గరలో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని అధికారులు తెలిపారు. రాబోయే రెండురోజుల్లో వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందన్నారు. ఆదివారం నుంచి సోమవారం వరకు మలుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్‌లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయన్నారు. పలుచోట్ల బలమైన ఉపరితల గాలులు వీస్తాయని తెలిపారు. జూలై 2 వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించారు. గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కొత్తగూడెం, హన్మకొండ, ములుగు, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్ నగర్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయని చెప్పారు. కొత్తగూడెం జిల్లా ములకలపల్లిలో అత్యధికంగా 87 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని తెలిపారు.

సింగరేణి సిఎండి బలరామ్‌కు ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు

ప్రజాపక్షం/హైదరాబాద్ : సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమే కాకుండా అందరిలోనూ పర్యావరణ స్ఫూర్తిని పెంచేందుకు కృషి చేసిన సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ కు గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ వారు 'ట్రీ మాన్ ఆఫ్ తెలంగాణ' అనే ప్రతిష్టాత్మక అవార్డును ఆదివారం ప్రదానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రీన్ మ్యాపుల్ ఫౌండేషన్ 2024అవార్డుల ప్రదానోత్సవంలో ఆ సంస్థ ఎండి అశుతోష్ వర్మ, ఎన్‌టిపిసి, ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉన్నతాధికారులు ఎన్.బలరామ్‌కు ఈ అవార్డును అందజేశారు. దేశంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రభుత్వరంగ, ప్రైవేట్ రంగ దిగ్గజ కంపెనీలు, అందులోని ప్రభావశీల వ్యక్తులకు గ్రీన్ మ్యాపుల్ వారు ప్రతి ఏడాది ఇటువంటి ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న తమ సంస్థ నిబంధనల ప్రకారం పచ్చదనాన్ని కాపాడడంతో పాటు స్వచ్ఛందంగా కూడా పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని సింగరేణి వ్యాప్తంగా 6 కోట్లకు పైగా మొక్కలు నాటినట్లు చెప్పారు. సింగరేణి సంస్థ చేస్తున్న పర్యావరణ హిత చర్యలకు గుర్తింపుగా 2021–22వ సంవత్సరంలో కార్బన్ న్యూట్రాలిటీ కంపెనీగా సిఎంపిడిఐ గుర్తించిందని పేర్కొన్నారు. ప్రతీ అడుగు పచ్చదనం అన్న నినాదంతో సింగరేణిలో మొక్కలు నాటే యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సింగరేణివ్యాప్తంగా ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది వన మహోత్సవంలో మరో 2 వేల మొక్కలు నాటాలని వ్యక్తిగత లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు వివరించారు. దీంతో 20 వేల మొక్కలు నాటినట్లు అవుతుందన్నారు. కంపెనీలో ఈ ఏడాది 40 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. తనకు అవార్డును ప్రకటించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపిన ఆయన ఈ అవార్డు సింగరేణిలోని పర్యావరణహితులందరికీ చెందుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పర్యావరణహిత కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్‌టి, ఎస్‌సి, బిసి అభ్యర్థులకు ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ

7వ తేదీలోపు దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు – 2025 కోసం తెలంగాణ రాష్ట్ర ఎస్‌టి, ఎస్‌సి, బిసి అభ్యర్థులకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఎస్ఎస్ స్టడీ సర్కిల్‌లో ద్వారా రెసిడెన్షియల్ విధానంలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనుంది. అర్హులైన తెలంగాణ రాష్ట్ర ఎస్‌టి, ఎస్‌సి, బిసి అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈనెల 7వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు తెలిపారు. అభ్యర్థులు అబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలలోపు ఉండాలన్నారు. అభ్యర్థులు http://studycircle.cgg.gov.in లో లాగిన్ అయ్యి ఆన్‌లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు, సూచనల కోసం http://studycircle.cgg.gov.in, http:// twd.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 6281766534 లో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ బిల్లుల వసూళ్లపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: విద్యుత్ బిల్లుల వసూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లుల వసూలును ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారని, పైలెట్ ప్రాజెక్టుగా పాతబస్తీని ఎంచుకున్నారని, ఇది కేవలం పాతబస్తీకి పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆరోపించారు. ప్రైవేటుపరం చేస్తే విద్యుత్ సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు ఇక రాష్ట్రంలో ఉండబో

సాహితీ విహారి

బడుగు ప్రజల గొంతుకైన 'కవిరేడు' చెరబండరాజు

అణచివేత గుండె మంట రగిలిరగిలి అక్షర దావానలమై ఎగ సిపడితే 'చెరబండ రాజు' గీతాల రూపాన్ని సంతరించుకుంటుంది. దిగంబర కవుల్లో ఒకడైన చెరబండరాజు (బద్దం భాస్కర్‌రెడ్డి) కష్టాల కడలి కడుపు మీటి, తిరుగుబాటు కెరటాలపై లేచినవాడు. ప్రజలను మేల్కొల్పిన వాడు. ప్రజల గొంతుకైనవాడు. మాన వ హక్కుల కోసం నినదించిన వాడు. సమసమాజం కోసం పరితపించిన వాడు. అక్షరాలే ఆయుధాలుగా మలచుకున్నవాడు. ధిక్కారమే ఊపిరిగా చేసుకున్నవాడు. కవితలతో విప్లవాల నెగడు సృష్టించిన 'కవిరేడు' చెరబండరాజును ఒక వ్యక్తిగా చూడడానికి వీల్లేదు. అతనొక శక్తి. తాడిత, పీడిత, పేదల ప్రతినిధి. అతని ప్రతి మాటా ఓ నిప్పు కణిక. అతని ప్రతి గీతం అణగారిన వర్గాల ఆశాదీపం. 38 ఏళ్లకే ఏదో పనివున్నట్టు హడావుడిగా వెళ్లినప్పటికీ, కొన్ని తరాలకు సరిపడా స్ఫూర్తిని అందించాడు. 'విప్లవాల యుగం మనది... విప్లవిస్తె జయం మనదే' అంటూ కోట్లాది మందికి మార్గదర్శకం చేశాడు. 'కష్టజీవులను కనలికనలి చావద్దని' కోరాడు. సైనికులై కదలిరావాలని పిలుపునిచ్చాడు. 'పోలీసుల రజ్యాంలో పౌర హక్కులు అడుగంటాయని విమర్శించాడు. కోర్టుల్లో జనన్యాయాన్ని గొంతునులిమి చంపుతున్నారంటూ నిర్భీతిగా ప్రకటించడం చెరబండ రాజుకు మాత్రమే సాధ్యం. 'చెరసాలలు ఉరికొయ్యలు వెలుగును బంధించలేవు' అని తేల్చిచెప్పాడు. 'శ్రమజీవుల శక్తి ముందు ఏ శక్తులు నిలువగలవు'అని ప్రశ్నిస్తూ, ప్రతి బాధిత గుండెనూ జాగృతం చేశాడు. 'ఊపిరి' కవితలో ఎరుపు గురించి అద్భుతంగా వివరించాడు. 'కష్టజీవుల నెత్తురెరుపూ..

కమ్యూనిస్టు జెండ ఎరుపూ... దోపిడీ లేనట్టి బతుకులకెవడు ఆయుధమెత్తినాడో వాడి మాటలు ఎరుపు ఎరుపూ.. వాడి చేతలు ఎరుపు ఎరుపూ' అంటూ కవిత సాగుతుంది. 'గుండె చదరవద్దని.. గుండ్లకు అదరవద్దని' కోరుతూ, 'రండి సోదరులార రండి.. ఎర్రజండా విడువకండి' అని పిలుపునిచ్చాడు చెరబండరాజు. ఇక 'కొండలు పగలేసినం' అనే గీతం లక్షలాది మందిని ఉర్రూతలూగించింది. ఆలోచింప చేసింది. కష్టం ఎవరిది? అనుభవిస్తున్నది ఎవరు? అని ఆయన నిలదీసిన వైనం అద్భుతం. అనన్యసామాన్యం.

'కొండలు పగిలేసినం, బండలనూ పిండినం
మా నెత్తురు కంకరగా ప్రాజెక్టులు గట్టినం

శ్రమ ఎవడిదిరో, సిరి ఎవడిదిరో' అని నిలదీశాడు. శ్రమ దోపిడీని ఎదిరించాడు. ఎవరి భుజాల మీద ఎవరెక్కి కూర్చున్నారో మన కళ్లకు కట్టాడు.

'బంజర్లను నరికినం, పొలాలనూ దున్నినం
మా చెమటలు ఏరులుగా పంటలు పండించినం

గింజెవడిదిరో, గంజెవడిదిరో' అని రైతన్న ఆవేదనను అర్థవంతంగా ఆవిష్కరించాడు. ఈ గీతం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎన్ని విశేషణాలు జోడించినా కరువే.

'మగ్గాలను పెట్టినం, పోగు పోగు వడికినం
మా నరాలె దారాలుగ గుడ్డలెన్నో నేసినం

ఉడుకెవడిదిరో, వణుకెవడిదిరో'అని నేతన్నల ఆవేదనను వర్ణించినా,

'యంత్రాలను తిప్పినం, ఉత్పత్తులు పెంచినం
మా శక్తే విద్యుత్తుగ ఫ్యాక్టరీలు నడిపినం

మేడెవడిదిరో గుడిసెవడిదిరో' అంటూ శ్రామికుల కష్టాన్ని కళ్లకు కట్టినా, అది చెరబండరాజు కలమే అవుతుంది. అందుకే ఆయన మాటలు నినాదాలయ్యాయి. కవితలు నిత్యస్మరణీయాలయ్యాయి. నిజానికి చెరబండరాజు గురించి కొత్తగా చెప్పడానికి ఏముంది? ఏ కష్టజీవి చెమటచుక్కను తట్టినా తెలుస్తుంది. ఏ రైతన్న నాగలిని కదిలించినా చెప్తుంది. ఏ మగ్గం దారపుపోగును స్మృశించినా వివరిస్తుంది. ఎర్ర జెండా.. కమిలిన గుండె.. ఎక్కడ చూసినా చెరబండరాజు కనిపిస్తాడు.

చెరబండరాజు అనగానే ఓ విప్లవ కవి గుర్తుకొస్తాడు. అతని ఆలోచనలే అక్షరూపం దాల్చాయి. అక్షరబద్ధమైన ప్రతి ఆలోచనా ఆచరణీయమైంది. అతను ఓ కవి. ఓ నవలాకారుడు, ఓ పాటల రచయిత. హైదరాబాద్‌కు కేవలం14కిలోమీటర్ల దూరంలోని అంకుశాపూర్‌లో, 1944లో జన్మించిన చెరబండరాజును మృత్యువు మెదడు క్యాన్సర్ రూపంలో వెంటాడింది. 1982 జులై 2న మన నుంచి దూరం చేసింది. మహాకవి శ్రీశ్రీ తన 'మరోప్రస్థానం' కావ్యాన్ని చెరబండరాజుకు అంకితమిచ్చాడంటే, శ్రమజీవుల కవిగా అతని విలువ ఏమిటో అర్థమవుతుంది. హైదరాబాద్‌లోని మలక్‌పేట గవర్నమెంట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దాడు. కవిగా జనహృదయాలను కొల్లగొట్టాడు. 'నన్నెక్కనివ్వండి బోను' అంటూ తెలుగు సాహిత్యాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. విప్లవాన్ని ఊపిరిగా చేసుకున్నాడు కాబట్టే, 1971–1977 మధ్యకాలంలో, వివిధ సందర్భాల్లో మొత్తం మూడేళ్లు జైలు జీవితం అనుభవించాడు. ఫలితంగా ఆనారోగ్యంపాలయ్యాడు. మూడుసార్లు శస్త్రచికిత్స చేయక తప్పలేదు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడే, ప్రభుత్వం అతనిని ఉద్యోగం నుంచి తొలగించింది. ఈ ఘటనతో తెలంగాణ వ్యాప్తంగా నిరసలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ఒక కవి కోసం కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున ఆందోళనలు జరపడం బహుశా అంతకు ముందుగానీ, ఆ తర్వాతగానీ ఎన్నడూ జరగకపోవచ్చు. గత్యంతరం లేని స్థితిలో ప్రభుత్వం ఆయనను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోకతప్పలేదు. అన్యాయాలను, అక్రమాలను, దోపిడీని, దుర్మార్గాన్ని ఏమాత్రం ఉపేక్షించని చెరబండరాజు చివరి శ్వాస వరకూ పోరుబాట వీడలేదు.

'అనారోగ్య బాధితుణ్నే
అయితేనేం యోధుణ్నే
పోరాటం డైరెక్షన్

పాట నాకు అక్సిజన్' అనగలిగే గుండె దిటవు ఎవరికి ఉం టుంది? అందుకేనమో, కవిత్వం ఆయన చెంతచేరి మురిసిపోయిం ది. పాట ఆయన కలం నుంచి జాలువారి సార్థకతను పొందింది. మె దడును తొలుచుతిన్న కేన్సర్ కూడా చెరబండరాజు ఆలోచనలకు అడ్డుకట్టవే యలేకపోయింది. మనిషిని మన నుంచి దూరం చేయగలిగిందే తప్ప, ఆ యన వేసిన స్ఫూర్తి బాటను చెరపలేకపోయింది. 'ప్రజాపోరాటాల విజయాలను రచించకపోయిన రోజే తన మృత్యువడం చెరబండరాజు నిబద్ధతకు నిలువుటద్దం. పాలకుల దమననీతిని ప్రశ్నించినందు కు లాఠీదెబ్బతిని... జైళ్లలో మగ్గుతున్నఖైదీలపై 'వెయ్యి పూల' జల్లు లు కురిపించాడు. 'ఉదయాస్తమయాలలో ఖైదీల కన్నీటితో పూసిన ఎర్రగన్నేరుపూలు నిర్మలంగా మెరుస్తున్నాయి' అంటూ, వాటి ని తెంచవద్దని కోరతాడు. 'ఎందరు నిరపరాధుల జీవితాలు ఈ బందిఖానాలో సమాధి చేయబడ్డాయో'అనివారి నిర్దోషిత్వాన్ని, పాలక వర్గాల అణచివేత ధోరణిని ప్రశ్నిస్తాడు. అందుకే, 'మల్లెలు పరిమళాల అం జలి ఘటిస్తూ తెల్లగా విచ్చుకుంటున్నాయి. మలిన పరచకండి' అని కోరతాడు. 'సమతాస్వాతంత్ర్యాల కోసం పోరాడిన వీరులు ఎందరిక్కడ నరకబడ్డారో' లెక్క తేల్చాలనిఅంటాడు. 'పిరికితనంతో రాజీపడకండి' అంటూ కర్తవ్యబోధ చేస్తాడు. 'వెయ్యిపూలు వికసించనీండి.. వెయ్యి ఆలోచనల ఘర్షణ పడనీండి' అంటూ ముగిస్తాడు. 'పనిచేయని పైత రగతి పద్మాసనం వేసుక్కూర్చున్న ప్రభు సంతతి అదే పనిగా జనం పేరు జపిస్తోంది' అంటాడు చెరబండరాజు 'చరిత్ర పుష్పం' కవితలో. కుహనా రాజకీయవేత్తల అసలు రంగును బయటపెట్టాడు.

'మంగముల్ల మార్గాలేవో
మొసళ్ల మోసాలేవో
కనిపెట్టి మసలుకోవడం
కళ్లున్న వాళ్లు చేసే పని' అంటూ సామాన్యుడిని హెచ్చరించాడు.
'ఒక మెట్టు పైనున్న వాళ్లు
ఎక్కిన నిచ్చెన తన్నేసిన వాళ్లు'... ప్రస్తుత సమాజంలో వేళ్లూనుకున్న ఆర్థిక అసమానతలకు కారణం ఏమిటో దశాబ్దాల క్రితమే తెలియచెప్పాడు.తెలంగాణ పట్ల చెరబండరాజుకు అవాజ్యమైన ప్రేమ. తెలంగాణప్రజలు అణచివేతకు,దోపిడికి,హింసకు గురవుతున్న తీరును చూసి ఆయన చెలించిపోయాడు. కమ్యూనిస్టు పోరాటాలను ఎలుగెత్తి చాటాడు.'ఎర్రెర్రని తెలంగాణ' గీతంలో 'ఇదేనండి ఇదేనండి ఎర్రెర్రని తెలంగాణకమ్యూనిస్టు గుండెకాయ కష్టజీవి కలలకోన' అంటూ కీర్తించాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో 'రైతుకూలి పేదజనం చీమలవలె కదిలొచ్చి లక్షలాది ఎకరాలను హస్తగతం చేసుకొనీమూడువేల గ్రామాలలో ఎర్రజెండ నెగురవేసిన' వైనాన్ని గుర్తుచేశాడు. అంతేకాదు.. సమకాలీన పరిస్థితులను ప్రస్తావిస్తూ,'ఏ ఇంట్లో ఏ బిడ్డడు ఎందుకొరకు చచ్చెననీఅడగండీ ప్రతి పల్లెను ప్రతి చెట్టును ప్రతి గుట్టను ఆత్మకథలు చెప్పునవీ దోపిడింక పోలేదని' అంటాడు. భూమి కోసం..భుక్తి కోసం..విముక్తి కోసంఉద్యమబాట తప్పదని స్పష్టం చేశాడు.

–సత్యశ్రీ

నేస్తమా తల దించకురా

పల్లవి నేస్తమా తల వంచకురా
వాస్తవాన్ని చేదించుమురా
మిత్రమా తలదించకురా
ఆశయన్ని సాధించుము రా
ముల్లెన్ని దారిలో ఉన్న
కళ్ల నీరు రానివ్వకురా
చరణం జీవితం ఒక ప్రస్తానం
అనుభవాలు మైలరాళ్లురా
అపజయాలు అవలోకించు
విజయాలు ఆహ్వానించు
చరణం ఆర్థికంగా ఎదగాలీ
ఆపదలో ఉన్నవారిని
ఆదుకునే మనసుండాలీ
మన మంచిని మన తర్వాత
జనంగుర్తు చేయాలీ

–డా.ఎన్.సూర్యప్రకాష్

ఆడపిల్ల అగ్గిపుల్ల

అనంత జీవ సృష్టి సౌధానికి
వెలుగు బిల్ల
కడవరకు తోడై నిలిచే
కమ్మని వరాల ఖిల్లా
అమ్మ అయి ఆలి అయి
జాలి అయి లాలి అయి
కోటి వరాల కొమ్మ అయి
కాచుకునే కల్పతరువు అమ్మ

– గుండెల్లి ఇస్తారి
9849983874

ఆరుద్ర పురుగులు

మేఘాల దుప్పట్లు ఆరేసిన ఆకసం
ఉరుములు మెరుపుల వర్ష హెచ్చరికలు
చిటపట చినుకుల తొలకరి అక్షింతలు
మట్టి తానమాడి తన్మయత్వ తుల్లింతలు
ఆరుద్ర పురుగుల అపురూప పరుగులు
తాకిన క్షణమేగా మృదు సిల్క్ స్పర్శలు !
వ్రగృహం వదిలిన దీపపు పురుగులు
జ్యోతియే దైవమని ప్రాణార్పణ ప్రదక్షిణలు
అగ్గి పెట్టెల్లో దాచే బంగారు పురుగులు
ఆస్థిపాస్తులంటు మురిసిన చిన్నారులు
రసాయన సాగుతో తరమొద్దు పురుగులు
అపురూప గురుతులు మాపల్లెఅందాలు !

– మధుపాళీ
9949700037

బేల చూపులు

దేవాలయాలు దయ్యాల కొంపలయినవి
న్యాయాలయాల చేష్టలుడిగినవి
జాలి , క్షమ, ఆత్మ, ప్రేమలు అడుగంటినవి
కామ ప్రకోపాలే రాజ్యమేలుతున్నవి
రక్షకుడే భక్షకుడవుతున్నాడు
మానవుడే దానవరూపు దాల్చి నాడు
మానవతుల మాన ప్రాణాలను హరించుడే
నిత్యకృత్య నైవేద్యాలుగా భావిస్తున్నాడు
ప్రకృతి వికృతి తమ ఆకృతులు కోల్పోయినవి
భూదేవి శ్రీదేవి తలలు వాల్చినవి
నింగి కనులు కన్నీళ్ళ కుండలైనవి
గాలి పిరికిదైన బేలచూపులే మిగిలినవి

–నమిలకొండ నాగేశ్వర్ రావు
8688553470

విలక్షణ వ్యక్తిత్వం 'ఎమ్మా' సొంతం

ఆంగ్ల సమాజంలో, 19వ శతాబ్ద ప్రారంభం నాటి ఆర్థిక, సామాజిక అంతరాలను ప్రతిబింబించే నవల 'ఎమ్మా'. జేన్ ఆస్టిన్ రచించిన ఈ నవల 1815లో ప్రచురితమైంది. ఉడ్‌హౌస్ హైబరీ అనే గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ అందమైన, తెలివైన, సంపన్న యువతి 'ఎమ్మా' పాత్రను ఆస్టిన్ మలచిన తీరు అద్భుతం. తప్పులు చేయడం, వాటిని సరిద్దుకోవడం, తనను తాను తెలుసుకోవడం, సమస్యలను సమర్థంగా ఎదుర్కోవడం వంటి జీవితంలోని అనేక కోణాలు ఎమ్మా జీవితంలో కనిపిస్తాయి. హైబరీ గ్రామంలో, తన తండ్రితో కలిసి నివసిస్తున్న యువతి ఎమ్మా. ఆమె హ్యారియెట్ స్మిత్ అనే దిగువ తరగతి అమ్మాయితో స్నేహం చేస్తుంది. హ్యారియెట్ జీవన శైలిని అనుకరించడానికి చేసే ప్రయత్నాల్లో తరచు పొరపాట్లు చేస్తుంది. ఒక్కోసారి చిక్కుల్లో పడుతుంది. హైబరీ గ్రామంలో అంతా ఎమ్మా తీరును విస్మయంగా చూస్తూ ఉంటారు. కొందరు ఆమె వైఖరిని విమర్శిస్తారు. అయితే, ఎమ్మా తన ప్రయత్నాలను కొనసాగిస్తుంది. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటుంది. వ్యక్తిగతంగా ఉన్నత ప్రమాణాల కోసం కృషి చేస్తుంది. ఎన్నోసార్లు స్వీయ ఆవిష్కరణను ఎదుర్కొంటుంది. తనలోని లోపాలను తెలుసుకుంటుంది. విశ్లేషించుకుంటుంది. సరిదిద్దుకుంటుంది. అపార్థాలను తొలగించుకుంటుంది. వినయంగా ఉండడం, తాను చేయదలచుకున్న పనులను శ్రద్ధగా చేయడం అలవాటు చేసుకుంటుంది. ఒక సంపూర్ణ వ్యక్తిత్వంగల మహిళగా తనను తాను ఆవిష్కరించుకుటుంది. ఈ నవల 19వ శతాబ్దపు ప్రారంభంలో ఉన్న పరిస్థితులను మనకు కళ్లకు కడుతుంది. పాత్రలను ఆస్టిన్ తీర్చిదిద్దిన తీరు గొప్పగా ఉంటుంది. ఎమ్మాలో పాఠకులు తమను తాము అర్థం చేసుకుంటున్న భావనకు లోనవుతారు. ఈ నవల శృంగార సంబందాల సంక్లిష్టతను కూడా పరిశోధిస్తుంది. మానవ సంబంధాల ప్రాధాన్యతను గుర్తుచేస్తుంది. ఆనాటి సామాజిక నిబందనలను వివరిస్తుంది. ప్రజల అంచనాలను, అందులోని చిక్కులను విశ్లేషిస్తుంది. నవల్లోని ప్రతి పాత్రను ఆస్టిన్ గొప్పగా మలచింది. ఎమ్మా పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. ధనిక, పేద వర్గాల మధ్య తేడాలు, సామాజిక కట్టుబా ట్లు, సమస్యలు వంటి అత్యంత క్లిష్టమైన, వివాదాస్పదమైన అంశాలను ఆస్టిన్ వ్యంగ్యం గా వివరించిన తీరు, తర్వాతి తరంలో ఎంతో మందికి మార్గదర్శకమైంది. చన్నిచిన్న పాత్రలు... సంఘటనలు.. మాటలతో కూడా సంక్లిష్టమైన అంశాలను చర్చించవచ్చని నిరూపించిన ఆస్టిన్‌ను ప్రశంసించడానికి ఎన్ని విశేషణాలు ఉన్నా తక్కువే. సాహిత్యాభిమానులు, ప్రత్యేకించి ఆంగ్ల సాహిత్యం ఇష్టపడేవారు తప్పక చదవాల్సిన నవల 'ఎమ్మా'.

తిలక్ ఎందుకో వెనుకబడ్డాడు

దేవరకొండ బాలగంగాధర్ తిలక్ అనగానే 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంపుటి ముందుగా గుర్తుకొస్తుంది. శ్రీశ్రీ, అజంతా సరసన నిలిచే ప్రతిభ ఉన్నా, తిలక్ ఎందుకో వెనుకబడ్డాడు. బహుశా ప్రచారం అంటే ఇష్టం లేక కాబోలు. అతను మనసు ఎంత సున్నితమో, కవితలు అంత పదునైనవి. తొలుత దేవులపల్లి కృష్ణశాస్త్రి... తదనంతర కాలంలో శ్రీశ్రీ ఆయనకు మార్గదర్శకులయ్యారు. ఇద్దరి ప్రభావం నుంచి బయటపడి, వచన కవిత్వంలో తిరుగులేదని నిరూపించుకున్నాడు. తెలుగు సాహితీ ప్రపంచంలో తదంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలంలోని మండపాక గ్రామంలో 1921 ఆగష్టు 1న జన్మించిన తిలక్, నలభై ఐదేళ్ల వయసులో, 1966 జూలై 1న అనారోగ్యంతో మరణించాడు. ప్రతి తెలుగు గుండె గర్వంతో ఉప్పేంగేలా అద్భుత కవితా సంపదను అందించి వెళ్లాడు. తిలక్ మరణించిన ఏడాదిలోపు, 1967 ఏప్రిల్‌లో అతను రాసిన కథలతో 'తిలక్ కథలు', రెండేళ్ళకు 1968 జులైలో అతని కవితలతో 'అమృతం కురిసిన రాత్రి' అన్న కవితా సంపుటిని విశాలాంధ్ర ప్రచురణాలయం ప్రచురించింది. ఇది తెలుగు సాహిత్యంలో మంచి ఆదరణ పొందింది. 1971లో ఈ పుస్తక రచనకుగాను మరణానంతరం తిలక్‌కు కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. తిలక్ భావకుడు. అభ్యుదయవాది. స్వాప్నికుడు. ఆదర్శవాది. అతని రచనల్లో మన చుట్టూ ఉండే, తరచు తారసిల్లే బిచ్చగాళ్ళు, అనాథలు, అశాంతులు, దగాపడ్డ తమ్ముళ్ళు, పదుపుగత్తెలు, చీకటిబజారు చక్రవర్తులే ఉంటారు. అణగారిన వర్గాలు.. దోపిడికి గురైన బాధితులు.. నిత్యం బతుకుపోరాటాలు చేసే అభాగ్యులు ఎదుర్కొంటున్న సమస్యలే తిలక్ కవితా వస్తువులు. ఆయన పలకరించని సామాన్యుడు లేడు. ఆరంభంలో, భావ కవిత్వ ప్రభావంతో, ఛందస్సులో విస్తృతంగా కవిత్వం రాశాడు. గోరువంకలు, స్వయంవరక, ఆవాహన, వర్ష, మధువిరహం, శర్వరీప్రియ, అద్వైతమాన్మధం, అమృతభావం వంటి ఎన్నో ఖండకావ్యాలను ఆయన కలం సృష్టించింది. ఆతర్వాత శ్రీశ్రీ కవిత్వం పెనుతుపానుగా మారి, తెలుగు నేలను చుట్టినప్పుడు, అభ్యుదయ కవిత్వాన్ని ఆలింగనం చేసుకున్నాడు. భావుకతకు అభ్యుదయం జత కలిసిందేమో, కళ్ల ముందు కనిపించే ప్రతి సమస్యనూ తన కవిత్వంలో చేర్చుకున్నాడు. అన్నార్తుల కోసం అలమటించాడు. సంప్రదాయవాదాన్ని ఖండించి, సమసమాజ నిర్మాణాన్ని ఆకాంక్షించాడు. అణచివేత కారణంగా అట్టడుగున ఉండిపోయిన కోట్లాది మంది అభ్యుదయాన్ని ఆకాంక్షించాడు.

'దేవుడా
రక్షించు నాదేశాన్ని
పవిత్రులనుండి, పతివ్రతలనుండి
పెద్దమనుషుల నుండి, పెద్దపులులనుండి
నీతుల రెండునాల్కలు సాచి బుసలుకొట్టే
నిర్హేతుక కృపా సర్పాలనుండి
లక్షలాది దేవుళ్లనుండి వారి పూజారులనుండి
వారి వారి ప్రతినిధుల నుండి
సిద్ధాంత కేసరులనుండి



శ్రీమన్మద్గురు పరంపరనుండి'... ఇందులోని ప్రతి భావం అక్షరసత్యమే. ఇలాంటి వారి నుంచి ఈ సమాజాన్ని, దేశాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఎలుగెత్తి చాటిన ధీరుడు తిలక్. అందుకే, తిలక్‌ను ప్రస్తావిస్తూ తన ఎలిజీలో..

'యువ కవి లోక ప్రతి నిధి
నవభావామృత రసధుని
కవితాసతి నొసట నిత్య
రసగంగాధర తిలకం
సమకాలిక సమస్యలకు
స్వచ్ఛ స్ఫటికా ఫలకం' అని అభివర్ణించాడు. తెలుగు సాహిత్యానికే తిలక్ వల్ల సార్థకత లభించిదనడం అతిశయోక్తి కానేకాదు. వ్యావహారిక భాష, రస దృష్టి, వాస్తవికతా దృక్పథం తిలక్ సాహిత్యాన్ని పరిపూర్ణం చేశాయి. భావుకతతో పెనవేసుకున్న అభ్యుదయాన్ని అతనిలా ఆవిష్కరించిన రచయిత అంతకు ముందుగానీ, ఆ తర్వాతగానీ లేడు.. ఇక రాడు. అతను రాసిన ప్రతి కవిత కొత్త శిల్పంతో, సరికొత్త భావంతో రక్తికడుతుంది. సగటు జీవి ఎదుర్కొనే ప్రతి సమస్యపైనా స్పందించే సున్నిత మనస్తత్వమే తిలక్‌ను కొంత కాలం మానసిక ఒత్తిడికి గుఇ చేసింది. తండ్రి మరణం అతని హృదయాన్ని కలిచివేసింది. పదేళ్లపాటు అతను సాహిత్యానికి దూరమై, ఎంతో ఆవేదనతోనూ, ఆందోళనతోనూ గడిపాడు. 1956 లో ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత, తిరిగి రచనలు ప్రారంభించాడు. సాహితీ స్రష్టగా మారాడు. ఒక రకంగా చెప్పాలంటే ఆ చివరి పదేళ్లు అతని జీవితంలో కీలకమైనవిగా చెప్తారు. అనారోగ్యం వెంటాడినా... ఆర్థికంగా చితికిపోయినా... రచనా వ్యాసాంగాన్ని మాత్రం వీడలేదు.

'గాజుకెరటాల వెన్నెల సముద్రాలు
జాజిపువ్వుల అత్తరు దీపాలు
మంత్రలోకపు మణి స్తంభాలు
నా కవితా చందనశాలా చిత్రవిచిత్రాలు
నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు
నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు
నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు'... నిజమే. ఇంత రమ్యంగా చెప్పడం తిలక్‌కు తప్ప మరెవరికైనా కష్టమే. నైతికమైన నిబద్ధతతో, ధర్మనిష్టతో రచనలు సృజించాడు. మనిషి హితాన్ని కోరాడు. సమసమాజాన్ని ఆహ్వానించాడు.

తిలక్ కథలు, కవితలు, కావ్యాలు పాఠకుల మన్సును దోచుకుంటాయి. అదే సమయంలో లోతుగా ఆలోచింప చేస్తాయి. 'అమృతం కురిసిన రాత్రి'లో 'ఆర్తగీతం' తిలక్ నిశిత పరిశీలనకు, బాధితుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. అభాగ్యులు, అన్నార్తులు ఉన్నంతకాలం దేశాన్ని గురించి పాడలేనని తెగేసి చెప్తాడు. 'ఈ రోజు నాకు విషాదస్మృతి, విధి తమస్సులు మూసిన
దివాంధరుతి' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తాడు. 'నా యెడద మ్రోడైన ఒక దుస్థితి' అని తన పరిస్థితిని వివరిస్తాడు. నిజాలు చూడలేని చరిత్ర పుటలను తిరస్కరిస్తూ 'గత చారిత్రక యశఃకలాపమ్ము వివరింపకు, బహళ వీరానేక గాథాసహస్రమ్ము వినిపింపకు.. ఇంక నన్ను విసిగింపకు' అని తెగేసి చెప్తాడు.



'నేను చూశాను నిజంగా ఆకలితో అల్లాడి మర్రిచెట్టు కింద మరణించిన ముసలివాణ్ణి..

నేను చూశాను నిజంగా నీరంధ్ర వర్షానవంతెనకింద నిందుచూలాలు ప్రసవించి మూర్ఛిలిన దృశ్యాన్ని!

నేను చూశాను నిజంగా తల్లిలేక తండ్రిలేక తిండిలేక ఏడుస్తూ ఏడుస్తూ ముంజేతుల కన్నులు తుడుచుకుంటూ మురికికాల్వ పక్కనే నిద్రించిన మూడేళ్ళ పసిబాలుణ్ణి; నేను చూశాను నిజంగా పిల్లలకు గంజి కాసిపోసి తాను నిరాహరుడై.. రుద్ధబాష్పాకులిత నయనుడై ఆఫీసుకు వచ్చిన వృద్ధుని... ఫ్యూన్ వీర న్నని' సమాజం ఎంత ఘోరంగా ఉందో.. పరిస్థితులు ఎం త భయానకంగా మారాయో కళ్లకు కడతాడు తిలక్. ఆకలితో అల్లాడిన ముదుసలి... వర్షం పడుతున్న వేళ, వంతెనే కింద తలదాచుకొని, అక్కడే ప్రసవించిన ఓ తల్లి... ఏడ్చి ఏడ్చి కన్నీరు ఇంకిపోయి, మురికికాలువ పక్కనే నిద్రపోయిన పసివాడు.. పిల్లల కోసం తాను పస్తులుండే వృద్ధ ఫ్యూను.. వీరే తిలక్ స ర్వస్వం.అన్నీ కాకపోయినా, ఒకటో రెండో ఇలాంటి దృశ్యాలను మనలో ప్రతి ఒక్కరం చూసే ఉంటాం. కానీ, మన గాజు కళ్లు పట్టించుకోవు. నిర్లప్తంగా.. నిర్లక్ష్యంగా ముందుకు సాగిపోతాం. తిలక్ లాంటి వారు మాత్రమే స్పందిస్తారు. బాధపడతారు. వారి దైన్యాన్ని కళ్లకు కడతారు. అందుకే తిలక్ అసమాన్యుడిగా ఎదిగాడు. అమరుడయ్యాడు.

చదువుతోనే పేదరికం దూరం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: చదువుతోనే పేదరికం దూరమవుతుందని హైద్రాబాద్ డిఎస్‌పి మాదాసు వీరయ్య అన్నారు. ఆదివారం వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతోనే పేద కుటుంబం విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. చదువుకున్న కళాశాల కోసం తమవంతుగా పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించి పేద విద్యార్థులకు చేయూతనందించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పూర్వ విద్యార్థులు కలుసుకోవడం ఆనందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షులు కర్నాటి కిషన్, నరసింహమూర్తి నరఘువరన్, సుంకరబోయిన వెంకన్న యాదవ్, గిరిబాబు, శ్రీనివాస్, పవన్ కుమార్, రాజేంద్రప్రసాద్, ఎస్ రవి, జానిమియా, సునీత, మంజుల, మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనది

ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్లు అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మొరిపిరాల ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి, పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ మార్గంలో నడిపించి, క్రమశిక్షణను నేర్పిస్తూ ఉన్నతస్థానంలో నిలబెట్టడం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తారన్నారు. యాస పద్మారెడ్డి 38 సంవత్సరాలు ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని వారన్నారు. పదవీ విరమణ ప్రతి ఉద్యోగస్తునికి ఉంటుందని, పదవి విరమణ పొందిన సమాజ సేవలో ఉండాలని కోరారు.ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పిటిసి నరేందర్ గుప్తా, ఎంపీటీసి పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, మండల కాంగ్రెస్ పార్టీ, మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,సంజీవరెడ్డి, నాయకులు నోముల వెంకన్న, ముద్దసాని సిద్ధులు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఎంహెచ్‌ఓ కార్యాలయానికి తప్పిన ముప్పు

చెత్తను కాల్చి వదిలేయగా వ్యాపించిన మంటలు

ప్రజాపక్షం/నల్లగొండ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్‌ఓ కార్యాలయం ఆవరణలో శనివారం రాత్రి మంటలుచెలరేగాయి. కార్యాలయం పక్కనే ఉన్న వాహనాల పార్కింగ్ మెడిసిన్ రూమ్ వద్ద మంటలు రావడంతో అటు నుంచి వెళ్తున్నవారు చూసి అగ్నిమాపక కార్యాలయానికి ఫోన్ చేయడంతో ఫైరింజన్ వచ్చి మంటలు ఆరిపివేయడంతో ప్రక్కనే ఉన్న డిఎంహెచ్‌ఓ కార్యాలయానికి పెద్ద ముప్పు తప్పిట్లయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..శనివారం రాత్రి జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్‌ఓ కార్యాలయం ప్రక్కన పాడుబడిన మెడిసిన్ రూములలో ఒకేసారిగా మంటలు వ్యాప్తి చెందాయి. ఘట్టమైన పొగలు వ్యాప్తి చెందడంతో స్థానిక కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి హుటాహుటిన వచ్చి ఫైర్ కంట్రోల్ సర్వీస్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన ఫైర్ సర్వీస్ సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ రామచంద్రం, రామకృష్ణ, వినోద్, పాండు, సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఆలస్యమై ఉంటే పక్కనే ఉన్న పార్కింగ్ లో ఉన్న వాహనాలు దగ్ధమయ్యేవి డిఎంహెచ్‌ఓ కార్యాలయం లోపలికి మెయిన్ గేటు ముందు పాన్ డబ్బా కబ్జా ఉండడం ద్వారా చిన్న గేటు నుంచి ఫైర్ ఇంజన్ వాహనం రావడానికి తీవ్ర ఇబ్బందులు పడినా ఫైర్ సిబ్బంది మాత్రం మంటలు ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే చిన్న అగ్ని ప్రమాదం కనుక ఎటువంటి ఆస్తి నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

హామీలు వెంటనే అమలు చేయాలి

ప్రజాపక్షం/నల్లగొండటౌన్ : భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15వేల రూపాయలు ఇస్తామన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారియేలయ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు కౌలు రైతులకు 15 వేల రూపాయలు ఇల్లు లేని వ్యవసాయ పేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీలను తక్షణమే నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని పేదలను కౌలు రైతులను ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలను తెల్ల రేషన్ కార్డు లేని వారిని పింఛన్లకు అర్హత కలిగిన వాళ్లను ఇప్పటివరకు గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తుందని తెలియజేశారు లబ్ధిదారులను గుర్తించకుండా సంక్షేమ పథకాలను ఎట్లా అమలు చేస్తారని ప్రశ్నించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు , దండంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, మన్నే బిక్షం, చింతపల్లి లోర్డు, పాల్గొన్నారు.

దేశ్‌ముఖిలో పలు పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దేశ్ ముఖి గ్రామంలో జడ్పీ నిధుల ద్వారా రూ.10 లక్షలతో రూ.5 లక్షలతో పాఠశాల అదనపు తరగతి గది కనుముకులలో రూ.10 లక్షలతో యువజన సంఘ కాంపౌండ్ వాల్ రూ.5 లక్షలు స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, దోతి గూడెం రూ.10 లక్షలతో బిసి భవనం, దంతుర్‌లో రూ.5 లక్షలతో నిర్మించే గౌడ సంఘ కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, ఎంపీడీవో భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి, ఎంపీఓ మజీద్ , స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఎంపీటీసీ చిల్లర జంగయ్య. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్డ్ తదితరులు ఉన్నారు.

రోడ్డుపై రోడ్డు..!

దోపకానికి లేని అడ్డు...?

అభివృద్ధి పేరుతో అంతా దోపకం

ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆ నాటి బిఆర్ఎస్ పాలకుల దోపకాలు ఒక్కోక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అభివృద్ధి పేరుతో వారు చేసిన దోపకం అంతా ఇంతా కాదు... అసెంబ్లీ ఎన్నికల ముందు ఓట్లను దండుకునేందుకు వారికి అనుకులమైన ప్రజాప్రతినిధులకు, గుత్తేదారులకు ఆర్థికంగా లబ్ధి చేకూరేందుకు ప్రజా ధనాన్ని పెద్ద ఎత్తున దుర్వినియోగం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనేక ప్రాంతాల్లో నేటికి సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను పట్టించుకోని పాలకులు కమీషన్ల కోసం కోట్లాది రూపాయలతో రోడ్లపైనే రోడ్డు వేసి వృధా చేశారు. రోడ్ల నిర్మాణంలో అధికారులు కూడా నాణ్యత ప్రమాణం పట్టించుకోకపోవడంతో ఆరు నెలల్లోనే అవి పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నాటి పాలకుల ఆదేశాలతో మున్సిపల్ అధికారులు గత అసెంబ్లీ ఎన్నికల ముందు పట్టణంలో హడావుడిగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఎన్నికలకోడ్ అమలులో ఉన్నా ప్రజా అవసరాల కోసం అంటూ అంతకు ముందే ఈ పనులు మంజూరు అయ్యాయని సాకులు చెబుతూ రాత్రి, పగలు అనే తేడా లేకుండా పూర్తి చేశారు. దీన్ని చూసిన ప్రజలు సూర్యాపేట పట్టణం సుందరంగా తీర్చిదిద్ది తెలంగాణలో నెంబర్ 1గా నిలిపి దేశ చిత్రపటంలో స్థానం కల్పిస్తామని నాటి పాలకులు చెప్పిన మాటలు నిజమవుతున్నాయని మురిసిపోయారు. ఆరు నెలలు గడిసేలోపే వారి అసలు బండారం బట్టబయలైంది. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని 7,20,21, 22, 23, 24, 25, 28, 31, 35, 37, 38, 40, 41, 47, 48 వార్డుల పరిధిలో గతంలో ఉన్న రోడ్లపై నూతనంగా రోడ్ల నిర్మాణం చేశారు. కొన్ని చోట్ల సిసి రోడ్లపై తారు రోడ్డు వేయగా మరి కొన్ని ప్రాంతాల్లో తారు రోడ్డుపై సిసిరోడ్లను నిర్మించారు. డబుల్ రోడ్లు నిర్మించిన వాటిలో సీతారాంపురం, తులచమ్మ హోటల్, జమ్మిగడ్డ, పిఎస్ఆర్ సెంటర్, పూల సెంటర్, అటుకుల బజార్, రాజీవ్ నగర్, అబ్జల్ రైస్ మీల్, ముత్యాలమ్మ గుడి, నాగులమ్మ గుడి, జెజెనగర్, బ్రాహ్మణకళ్యాణ మండపం రోడ్డు, చర్చికంపౌండ్, కుమ్మరిబజారు, గౌడ్ల బజారు, కంచరి బజారు, బొ డ్రాయి బజారు, అన్నాధురై నగర్, కూరగాయల మార్కెట్, వెంకటేశ్వరస్వామి దేవాలయంరోడ్డు,సాయిబాబా దేవాలయం నుండి ఇందిరమ్మ ఆసుపత్రికి వెళ్లే రోడ్డులు ఉన్నాయి. క్వాలిటికంట్రోల్ అధికారులు చెప్తున్న ప్రకారం సిసిరోడ్డు నిర్మాణం లైఫ్ సుమారు 20 నుండి 25 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ రోడ్లన్ని గత ఐదు నుండి పది సంవత్సరాల లోపు నిర్మించినవే. కాని వీటిపైనే తిరిగి ఎస్‌డిఎఫ్ పట్టణ ప్రగతి టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 10కోట్ల నిధులను ఖర్చు చేసి తిరిగి రోడ్లు ఈ నిర్మించారు. ఈ రోడ్ల నిర్మాణం చేపట్టి ఆరు నెలలు పూర్తి కాక ముందే రోడ్లన్ని ధ్వంసమయ్యాయి. సిసిరోడ్లపై వేసిన సిసిరోడ్డు కంకరతేలి గుంతలమయం కాగా సిసిరోడ్లపై వేసిన తారురోడ్లు చిన్నపాటి వర్షాలకే పెచ్చు లు ఊడుతున్న పరిస్థితి నెలకొంది. నాటి బిఆర్ఎస్ పాలకుల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇందుకు నిదర్శనం ఈ రోడ్లపై రోడ్లు నిర్మాణం చేపట్టడమే. కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మొదటి నుండి సూర్యాపేట మున్సిపాలిటీలో కోట్ల అవినీతి జరిగిందన్న ఆరోపణలకు బలం చేకూరుతుంది. అభివృద్ధి పేరుతో గత పదేళ్ళ కాలం దోపకమే అనేది దీంతో స్పష్టం అవుతుంది. పాలకులు చెప్పిన మాటలు చేసిన అభివృద్ధి అంతా మేడిపండు చూడు మేలిమై ఉండు... అన్న చందంగానే ఉన్నదని ధ్వంసమైన రోడ్లను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ విషయమై మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను వివరణ కోరగా నాటి పాలకులు, కమిషనర్ ఏలా ఆదేశిస్తే అలా తాము పని చేశామని చెప్తున్నారు.ఇందులో తమ తప్పు ఏమి లేదని దాటవేస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించివిచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ఎస్‌జిపిఏటి డిమాండ్

ప్రజాపక్షం/ ఖమ్మం : అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలను సత్వరం పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్‌జిపిఏటి) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఎస్‌జిపిఏటి ఖమ్మంజిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నగరంలోని రోటరీ నగర్ ఉన్నత పాఠశాలలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించాల్సి ఉన్న నాలుగు విడతల డిఆర్‌ను తక్షణమే చెల్లించాలని పెన్షనర్లకు నగదు రహిత, వైద్యం అమలుకు సత్వర చర్యలు తీసుకోవాలని పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరిని 15 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు కుదించాలని సమావేశం కోరుతూ తీర్మానించింది. జూలై 2023 నుండి పిఆర్‌సి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఐఆర్‌ను 20 శాతానికి పెంచి వర్తింపజేయాలని 398 వేతనంతో నియమించబడ్డ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లకు గ్రాట్యూటి, కమ్యూటేషన్ తదితర బకాయిలను సత్వరం చెల్లించాలని ప్రభుత్వం ఈ విషయంలో తక్షణం నిర్ణయం తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం జేఏసి పిలుపు మేరకు జూలై 15 జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని సమావేశం పెన్షనర్లకు పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కన్నెకంటి కృష్ణమూర్తి, పెదమళ్ల సత్యనారాయణ, కొలికొండ శరత్‌బాబు, ఎండి అబ్దుల్ జబ్బార్, వి. లక్ష్మి , గుబ్బల వెంకటేశ్వరరావు, గుర్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు నిబద్ధతతో పని చేయాలి

తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్

ప్రజాపక్షం/నూతనకల్: ప్రభుత్వ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని అధికారులను సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, నివేదికను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఐదు సంవత్సరాల పదవికాలం పూర్తి చేసుకుంటున్న ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలను ఎంపిడిఓ సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విడ్కోలు సమావేశంలో సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపిటిసి పన్నాల రమామల్లారెడ్డి, ఎపిఓ , ఆయా శాఖల అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/ఆలేరు : జిల్లా పరిషత్ నిధుల నుండి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఆలేరు జడ్పిటిసి కుడుదుల నగేష్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలంలో మంతపురి, శర్భనాపురం, గోలకొండ, కొల్లూరు, తూర్పు గూడెం, కొలనుపాక, రాఘవపురం గ్రామాల్లో పలు అండర్ డ్రైనేజీ కమ్యూనిటీహాలు గౌడ సంఘం భవనాలకు మొత్తం 45.95 లక్షల జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ లింకు రోడ్లను అభివృద్ధి చేయడంతో పల్లెవాసులకు మెరుగైన రవాణా సౌకర్యం కలిగిందన్నారు. 8 గ్రామాలలో చేపట్టిన 16 పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని అన్నారు. ప్రజా ప్రతినిధిగా ఐదేళ్ల పరిపాలన సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఏమైనా మిగిలి ఉంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఏ ఈఈ నవ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బక్క రాంప్రసాద్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, పల్లె సంతోష్, రఘుపతి రెడ్డి, కాళిదాసు, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల పూర్తే లక్ష్మణ్‌రావు ఆత్మకు శాంతి

శాసనమండలి చైర్మన్ గుత్తా

ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ నియోజకవర్గంలోని అసంపూర్తి ప్రాజెక్టులన్ని పూర్తి చేసినప్పుడే కీర్తిశేషులు కటికనేని లక్ష్మణరావు ఆత్మ సంతృప్తి చెందుతుందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.పీఏపల్లి మండల తొలి మండల అధ్యక్షుడు దివంగత నేత కటికనేని లక్ష్మణరావు 80వ జయంతి సందర్భంగా అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద ఆయన విగ్రహాన్ని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఎంపిపి వంగాల ప్రతాపరెడ్డి అధ్యక్షతన కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ కరువు కాటకాలతో విలవిలలాడుతున్న ఈ ప్రాంతంలో తలెత్తిన జలసాధన ఉద్యమంలో లక్ష్మణరావు చురుకుగా పాల్గొన్నారన్నారు. తలాపున పారుతున్న కృష్ణా జలాలను మన బీళ్ళకు మళ్లించటానికి జరిగిన అనేక పోరాలలో పాల్గొన్నారని వివరించారు. నియోజకవర్గంలోనే అనేక పదవులను చేపట్టి మండల అభివృద్ధికి కృషి చేశారన్నారు. దేవరకొండ నియోజకవర్గం లోని ఎన్ఎల్బీసీ,డిండి ఎత్తిపోతల,నక్కల గండి తదితర ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించినప్పుడే లక్ష్మణరావు ఆత్మ సంతృప్తి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కోటిరెడ్డి మాజీ ఎంఎల్‌పిలు చందర్రావు,కాశీనాథ్ జలసాధన సమితి కన్వీనర్ ముచ్చర్ల సత్యనారాయణ లక్ష్మణరావు, వెంకట మాధవరావు,వేణు మాధవరావు తోపాటు పలు మండలాల్లోని ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పత్తికి ప్రాణం పోసిన వర్షం

రైతుల కళ్లలో ఆనందం

ప్రజాపక్షం/నల్లగొండ : వర్షాకాలం మొదలై నెల రోజులు దాటినా వర్షాలు రాక రైతన్నలు ఎదురుచూపులు చూస్తున్నారు. వర్షాకాలం ముందస్తుగానే తొలకరి జల్లులు కురవడంతో రైతన్నలు పత్తి విత్తనాలు నాటారు. వర్షాలు రాక నాటిన విత్తనాలు పుడమిలోనే మాడిపోయే దశకు రావడంతో రైతులు నిరాశ చెందారు. ఒకవైపు రైతులు పంట సాగు కోసం వర్షాలు రావాలని ఎదురు చూస్తుంటే మరోవైపు వర్షాకాలంలో వానలు రాక తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో శనివారం రాత్రి నుండి వర్షాలు ముసురుగాకురవడంతో రైతులు, ప్రజలు ఉపశమనంపొందారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల వల్ల పంటసాగుకు పెద్దగా ఉపయోగం లేకపోయినా పత్తి మొక్కలకు ప్రాణం పోసినట్లు అయింది.ఆదివారం జిల్లాలో కురిసిన వర్షాపాతం 239.4 మీల్లిమీటర్లు నమోదైంది. అయితే జిల్లా వ్యాప్తంగా జూన్ మాసం మొత్తం సాధారణంగా వర్షపాతం160.8మాత్రమే నమోదైంది.

* జిల్లాలో కురిసిన వర్షాపాతం నమోదు వివరాలు.... మిర్యాలగూడ 26.7 మి.మీ, తిప్పర్తి 22.8, దామెరచెర్ల 18.0, నిడ్మనూరు 15.9, త్రిపురారం 15.1, వేములపల్లి 12.0, మాడుగులపల్లి 10.8 శాలిగౌరారం 10.6, కేతేపల్లి 10.1, నల్లగొండ 9.9, మునుగోడు 8.6, పి ఎ పల్లి 8.2, అనుముల 7.4, చందంపేట 6.7, చింతపల్లి 6.5 అడవిదేవులపల్లి 6.4, చందూర్ 5.1, కొండ మల్లేపల్లి 4.4, పెద్దవూర 4.3, నేరేడుగొమ్ము 3.8, మఠ్రిగూడ 3.4, దేవరకొండ 3.3, చిట్యాల 2.9, తిరుమలగిరి సాగర్ 2.6, నకిరేకల్ 2.5, గట్టుపల్ 2.3, గుండ్లపల్లి(డిండి) 2.2, కట్టంగూర్ 2.1, కనగల్ 1.9, గుర్రంపోడ్ 1.2, నార్కెట్‌పల్లి1.0, నాంపల్లి 0.7 మీల్లి మీటర్ల వర్షాపాతం నమోదైంది.

ప్రైవేట్ బిల్‌రీడర్ విద్యుత్ చౌర్యంపై స్పందించిన అధికారులు

ప్రజాపక్షం ఎఫెక్ట్

ప్రజాపక్షం/చింతలపాలెం : సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో విద్యుత్‌శాఖలో ప్రైవేట్ బిల్ రీడర్‌గా పనిచేస్తున్న షేక్ మస్తాన్ తన కారం మిల్లునందు విద్యుత్ చౌర్యం వినియోగిస్తున్నాడని జూన్ 8వ తేదీన ప్రచురించబడిన ప్రజాపక్షం కథనానికి విద్యుత్ అధికారులు ఎట్టకేలకు స్పందించారు.విద్యుత్‌శాఖ డిఈ వెంకటకృష్ణయ్య ఆదేశాలలో ఏడిఈ వెంకన్న విచారణ నిమిత్తం షేక్ మస్తాన్ (బిస్మిల్లా కారం మిల్లు) దుకాణంలో ఉన్న సర్వీస్‌నెంబర్ 4260 2032 గల మీటర్ గాను చెక్ చేయగా ఆ మీటర్ సప్లైలోడ్ 1కిలో వాట్ ఉంది కానీ వినియోగం 4.5 కిలో వాట్స్. అందులోనే తానే సొంత బిల్లు రీడర్ కాబట్టి తక్కువ వినియోగం కింద బిల్లును చేసుకున్నట్లు తెలిపారు.అందులో భాగంగా విద్యుత్ అవుట్ గోయింగ్ వైర్ల ను ఇన్‌కమింగ్ వైర్లకు అనుసంధానం చేసి తక్కువ విద్యుత్ బిల్లు నమోదు చేసి నట్లు తెలిపారు. వినియోగదారుడు మీటర్ నందు విద్యుత్ వినియోగ చౌర్యానికి పాల్పడ్డాడు. దీంట్లో భాగంగా సెక్షన్ 135 విద్యుత్ చట్టం 2003 కింద విద్యుత్ చౌర్యం కింద విజిలెన్స్, ఏపిటిఎస్ టీమ్,ఏపి టిఎస్ పోలీస్టేషన్ సూర్యాపేట కార్యాలయం నందు క్రిమినల్ కేసు నమోదు చేశారు. అతనిపై సెక్షన్ 154 చట్ట పరిధిలో కేసును క్లోజ్ చేయడానికి కాంపౌండింగ్ ఫీజు రూ.17వేలు, ఎస్‌హెచ్‌వో, విజిలెన్స్‌అండ్ ఏపిటిఎస్‌టీమ్, ఏపిటిఎస్ పోలీస్టేషన్ సూర్యాపేట లో చెల్లించాలి.దానికి తోడు విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడి ప్రభుత్వ ఆదాయానికి గండి పెట్టినందున విద్యుత్ రెగ్యులటరీ రికవరీ కమిషన్ తరపున రూ.66, 029 రూపాయలను షేక్ మస్తాన్ బిస్మిల్లా కారం మిల్లుకి పెనాల్టీ విధించడం జరిగింది.విద్యుత్ చౌర్యానికి ఎవరైనా వ్యక్తులు పాల్పడినట్లయితే అట్టి వారిపై శాఖపరంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అధికారులు తెలిపారు.

బిజెపి ఎమ్మెల్యేలకు నిధులివ్వకపోవడం దుర్మార్గం

బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది

సింగరేణి ప్రైవేటీకరణపై కాంగ్రెస్, బిఆర్ఎస్ దుష్ప్రచారం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపులు, నిధుల కేటాయింపు, సింగరేణి ప్రైవేటీకరణ దుష్ప్రచారం సహా అన్ని అంశాల్లోనూ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. నిధులు కేటాయింపు, అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి విషయంలో బిజెపి ఎమ్మెల్యేల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపడం దుర్మార్గమన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు సైతం ప్రజలు ఓట్లేస్తేనే గెలిచారనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదే విదంగా వ్యవహరిస్తే పరిస్థితి ఎట్లుంటదో ఆలోచించాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగా రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ ఎంపిలు తమ వద్దకు వస్తే పూర్తిగా సహకరిస్తున్నామన్నారు. ఆదివారం ఉదయం కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులలో బిఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు తేడా లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ఎమ్మెల్యేలకు నిధుల కేటాయింపులో తీవ్ర వివక్ష చూపుతూ దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకే నిధులిస్తోందన్నారు. బిజెపి గెలిచిన చోట

9, 10 తేదీల్లో సిపిఐ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జూలై 9,10 తేదిలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ తరగతులకు హాజరై విజయవంతం చేయాలని వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ కోరారు. ఆదివారం కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్‌లో సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతుల ద్వారా కమ్యూనిస్టు పార్టీసైతాంతిక సిద్దాంతం ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ కొత్త పాత వారికి శిక్షణ ఇస్తూ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న సమస్యల మీద నిత్యం పోరాటం చేయాలనే ఉద్దేశంతో రాజకీయ శిక్షణ తరగతులను ఏర్పాటుచేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఎంతో దోహదం చేస్తుందనానరు. ఈ శిక్షణతరగతులకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుండెబద్రి, సంద్ర కుమార్, మీదిడి అశోక్, పరికలాల రమేష్, ఎండీ ఖాసీం, మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి రాయల, మహిళా కార్యదర్శి బచ్చల స్వప్న, బిసి హక్కుల జిల్లా కార్యదర్శి వెంకన్న, దేవరాజు, మంద ఐల్లయ్య, లక్ష్మీ , అనూష, తదితరులు పాల్గొన్నారు.

రాములు కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

ప్రజాపక్షం/వర్ధన్నపేట : సిపిఐ నాయకులు దామర కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో రాయపురం రాములు ఈ మధ్యకాలంలో ఆకస్మికంగా మరణించడం జరిగింది. రాములు పదవరోజు సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఒక 25 కిలోల బియ్యం సిపిఐ ఇలంద గ్రామ శాఖ ద్వారా అందించిచారు. ఈ కార్యక్రమం లొ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అరేల్లి ప్రభాకర్, బొడ్డుపల్లి సాయిలు, వర్ధన్నపేట సహాయక కార్యదర్శి కడమంచి యాదగిరి, బిక్షపతి, పిల్లల సదానందం తదితరులు వున్నారు.

ఎన్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ సంపత్‌రావుకు పరామర్శ

ప్రజాపక్షం/హనన్‌పర్తి: గ్రేటర్ వరంగల్ పరిధి 3వ డివిజన్‌లోని ఆరెపల్లి శివారులో ఉన్న ఎన్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు తండ్రి నాయినేని రామారావు ఇటీవల అనారోగ్య కారణాల చేత మృతిచెందారు. ఈ సందర్భంగా నాయినేని రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంపత్‌రావును, వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, బొంపల్లి దేవేందర్, కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.

రైతు భరోసా అమలుపై అభిప్రాయ సేకరణ

ప్రజాపక్షం/గీసుకొండ: తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోతున్న రైతు భరోసా కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన సలహాలు, సూచనలు తీసుకోవడం కోసం రైతుల నుంచి అభిప్రాయ సేకరణకు జిల్లా అధికారుల బృందం సభ్యులు గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్ల రైతులతో రైతు వేదికలో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర పర్యటనకు వచ్చిన వరంగల్ జిల్లా సహకార శాఖాధికారి సంజీవరెడ్డి పలువురు రైతుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కార్యక్రమం అమలు విధి, విధానాలపై రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో చర్చ జరుగుతుందని, రైతుల ఆమోదంతో కొత్త పాలసీని ప్రభుత్వం అమలుచేయనున్నదన్నారు. మొగిలిచర్ల పీఏసీఎస్ అధ్యక్షుడు, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్, డీసీఓ కార్యాలయ సీనియర్ ఇన్స్పెక్టర్ పెరుగు శ్రీనివాస్, మొగిలిచర్ల క్లస్టర్ ఏఈఓ ఆబిద్ హుస్సేన్, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సిద్దిపేటకు అంబులెన్స్‌ను అందజేసిన ఐసిఐసిఐ బ్యాంకు ప్రతినిధులు

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: సిద్దిపేట ఐసిఐసిఐ బ్యాంక్, ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అడ్వాన్సుడ్ లైఫ్ సపోర్టెడ్ ఆధునికమైన వైద్య సేవలతో కూడిన అంబులెన్స్‌ను ఐసిఐసిఐ బ్యాంకు తెలంగాణ జోనల్ మేనేజర్ సివి శ్రీనివాస్, కరీంనగర్ జోనల్ మేనేజర్ సతీష్ పాల్‌రెడ్డి, సిద్దిపేట రీజినల్ మేనేజర్ మహమ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మను చౌదరికి అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ పేద ప్రజల వైద్య సేవల కోసం అత్య ఆధునికమైన 42లక్షల విలువైన ఐసియూలో అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఐసిఐసిఐ బ్యాంకు ప్రతినిధులు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని కలెక్టర్ సూచించారు.సిఎస్ఆర్ నిధులతో ఆధునికమైన అంబులెన్స్‌ను ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అందజేసిన ఐసిఐసిఐ బ్యాంకు ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులు నవీన్, అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని గ్రామలలో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి అభివృద్ధి చేస్తానని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం వద్ద గల కమ్యూనిటీ హాల్‌లో జరిగిన చివరి మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే మండలంలోని తండాలకు రోడ్లు అభివృద్ధి కొరకు ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా రూ.36 కోట్లు బీటీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. లింక్ రోడ్ల పనులు సైతం దగ్గర పడ్డాయని మిగతావి ఏప్రిల్ లోగా పూర్తయ్యేలా చూస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా మండలంలోని నూతనంగా ఏర్పడిన 8 గ్రామ పంచాయితీలకు పంచాయతీ కార్యాలయాల నిర్మాణం కొరకు ఒక్కో పంచాయతీ రూ.25లక్షలు చొప్పున రూ.2కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. గబ్బెట రామన్నగూడెం నుండి పాలకుర్తికి వెళ్లే రోడ్డును డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారన్నారు. రైతులకు దేవాదుల ద్వారా వ్యవసాయ సాగుకు నీరందించి, తాగునీరు ఎద్దడి లేకుండా చూస్తానన్నారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయానికి నూతనంగా ఏర్పాటు చేసిన అర్చిని ఆయన ప్రారంభించిన అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొల్లం మణికంఠ (అజయ్), ఎంపీడీవో శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రంగమ్మ, ఎంపీటీసీలు శాగ నాగరాజు, కేమిడి రమ్యరాజు, అల్లిబిల్లి కృష్ణ, బిక్షపతి నాయక్, రచ్చ సోమనాథం, సుల్తాన్ దేవారెడ్డి, పేర్నె ఉషారవి, మేడికొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి, నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మేకల నరేందర్, కోళ్ల రవిగౌడ్, నీలం యువరాజ్, తాటికొండ వెంకటేష్ యాదవ్, గొరిగె రవి, గాదె మహేందర్ రెడ్డి, ఈశ్వరయ్య, జీడికంటి రాజ్‌కుమార్, మాజీసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర

ప్రజాపక్షం/టేకుమట్ల :రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి తరాలకి ఆదర్శప్రాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో డాక్టర్ నవీన్ తండ్రి వెంకట్రావ్‌పల్లి (బి) గ్రామ మాజీ సర్పంచ్ కీ॥శే ఏకు మల్లేష్ జ్ఞాపకార్థంగా విగ్రాహాన్ని ఏర్పటు చేశారు. అంబేద్కర్ విగ్రాహాన్ని ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూనే భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.వారి విగ్రాహాన్ని అవిష్కరించడం అదృష్టంగా భావిస్తునట్లు తెలిపారు.సమాజంలో అస్పృశ్యతను నివారించడం నుండి మానవ సమాజాన్ని సమైక్యం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయనేతగా,సంఘంసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహానాయకుడు అంబేద్కర్ అని ఎమ్మేల్యే గండ్ర సత్యనారాయణరావు కొనియాడారు.విగ్రాహ దాత డాక్టర్ ఏకు నవీన్ మాట్లాడుతూ మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రాహాన్ని మా తండ్రి ఏకు మల్లేష్ జ్ఞాపకార్థంగా ఎర్పటు చేసినందుకు చాలా సంతోషకరం అని అన్నారు.అంబేద్కర్ విగ్రాహ ఏర్పటుకు సహకరించిన ప్రజా సంఘాలకు,ప్రజా ప్రతినిధులకు ఆయాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,కత్తి సంపత్, పొలాల సరోత్తం రెడ్డి,తోట గట్టయ్య, మారపెల్లి మల్లేష్,దొంతుల శ్రీనివాస్,దాసారపు సదానందం,శాస్త్రాల కిరణ్, రాజయ్య, యండి ఖంరోద్దిన్, ప్రజా సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు...

365 రోజులూ ఉచిత అల్పాహార వితరణ

ప్రజాపక్షం /జనగామ ప్రతినిధి: జనగామ చంపక్‌హిల్స్‌లోని మాతాశిశు సంక్షేమ హాస్పటల్‌లో గత 365 రోజులుగా ఉచిత అల్పాహార వితరన చేయడం అభినందనీయమని జనగామ ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320 ఎఫ్ రిజియన్6,7 ఆధ్వర్యంలో ఏడాదిగా (365 రోజులు) ఉచిత అల్పాహార వితరణ చేయడం జరుగుతుంది. ఆదివారం రోజుకు ఏడాది కావడంతో అల్పాహారిని వితరణ చేసే వారిని ఎంఎల్ఎ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ హాస్పటల్స్‌కు అనేక సమస్యలో వచ్చే వారికి అల్పాహారం అందించడం గొప్ప విషయమన్నారు. అలాంటి కార్యాక్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టడడం మరింత అభినందనీయమని కొనియాడారు. వ్యాపారం, రాజకీయాల్లో బిజిగా ఉండే వారు సైతం స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించాలన్నారు. ప్రధానంగా విద్యా, వైద్యం విషయంలో సహాయం చేయడం ఎంతో ఉపయోగకరమైందన్నారు. జనగామ చంపక్‌హిల్స్ హాస్పటల్ పట్టణానికి మూడు కిలో మీటర్లు దూరంగా ఉండడంతో ఉదయాన్నే అల్పాహారం దొరకడం కష్టమవుతుందన్నారు. ముందుకు వచ్చిన లయన్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరావును అభినందించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ జైన రమేష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరావుతో పాలు పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, రీజన్ చైర్మన్ కదిరి రాజశేఖర్‌రెడ్డి, రాపాక విజయ్, జోన్ చైర్మన్లు పప్పు వెంకట్‌రెడ్డి, సిద్దిమల్లయ్య, నరేందర్, ఆరుర్తి శ్రీనివాసరావు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలతో దర్యాప్తు వేగవంతం

జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :జూలై 1 నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు2023 అమలులోకి రానున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. నూతన చట్టాలపై ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి నెల రోజుల పాటు శిక్షణ, అవగాహన కార్యక్రమ ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఎస్పి కిరణ్ ఖరే పాల్గొని నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై పోలిసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని ఎస్పి గుర్తు చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల కార్యక్రమ ఇంచార్జీ డిఎస్పి నారాయణ నాయక్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్సైలు పోలిసు పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అసిస్టెంట్ ఇంజినీరు పదవీ విరమణ సన్మానోత్సవం

ప్రజాపక్షం/భీమదేవరపల్లి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గ్రామీణ నీటి సరఫరాల శాఖలో సుధీర్ఘకాలం పనిచేసిన అసిస్టెంట్ ఇంజనీరు రాజమల్లారెడ్డి పదవి విరమణ సన్మానోత్సవం ఆదివారం జరిగింది. మండలంలోని ములుకనూరు శ్రీసాయి గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి పదవి విరమణ పొందిన రాజమల్లారెడ్డి, ఆయన సతీమణిలను శాలువాతో సన్మానించారు. నీటి సరఫరాల శాఖలో సేవలందించిన రాజమల్లారెడ్డి, శేష జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండల అధికారిగా ప్రజలతో మమేకమై పనిచేసి వారి మన్ననలు చూరగొన్న ఆయన ప్రజా జీవితంలో కొనసాగాలని మరికొంతమంది వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపిపి జక్కుల అనిత, జడ్‌పిటిసి వంగ రవీందర్, ఎంపిడిఒ వీరేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపెల్లి అయిలయ్య, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మండల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సోమవారం నుండి జిల్లాలోని అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఆయా మండలానికి సంబంధించిన సమస్యను సంబంధిత తహసిల్దార్ కు దరఖాస్తు రూపంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూ సమస్యలు పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యూల్ పై ప్రజలు దరఖాస్తు చేయాలనే అంశంపై తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ల్లోను, మీ సేవా కేంద్రాల్లోను ప్రజలకు తెలిసే విధంగా స్పష్టంగా తెలుగులో ఫ్లక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి తహసిల్దారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో దరఖాస్తు పరిష్కారం కానీ పక్షంలో మాత్రమే కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి రావాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వడానికి వస్తున్నారని, పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు దూరా భారంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోను, కలెక్టరేట్ నందు ప్రజావాణి ప్రారంభం అవుతుందని, అధికారులు నిర్దేశించిన సమయంలోగా ప్రజావాణికి హాజరు కావాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

ప్రగతి పథంలో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు

బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావు

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నదని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావు అన్నారు. వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు 28వ వార్షిక మహా జన సభ ఆదివారం వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్‌లోని కేఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మహాజన సభకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. తమ బ్యాంకు స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు ఆరు శాఖలతో విరివిగా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ ఖాతాదారుల మన్ననలు పొందిందన్నారు. 202324 ఆర్థిక సంవత్సరంలో రూ.191.72 కోట్ల డిపాజిట్ల సేకరణతో, రూ.136.16 కోట్ల రుణాల మంజూరితో, రూ.327.72 కోట్ల వ్యాపార టర్నోవర్ కలిగి ఉందన్నారు. ఈ సంవత్సరం సైతం ఖాతాదారులకు 12 శాతం డివిడెండ్‌ను అందించడం జరిగిందని తెలిపారు. బ్యాంక్ వైస్ చైర్మన్ తోట జగన్నాథం, డైరెక్టర్‌లు మహ్మద్ గౌసుద్దీన్, పొన్నా హరినాథ్,ముందాడ వేణుగోపాల్, కూరపాటి చంద్రమౌళి, మంద స్వప్న, బండారి భార్గవి, రాజేంద్రకుమార్, సి ఈఒలు ఎం.సత్యనారాయణ రావు, బాంక్ అధికారి రవ్వ ప్రసాద్ తోపాటు సభ్యులు పాల్గొన్నారు.

ధ్యానం, యోగా అలవరచుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :శ్వాస మీద ధ్యాస పెడుతూ ధ్యానం, శారీరకంగా యోగాను ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో అలవర్చుకుంటే వివిధ రకాల రోగాలు రాకుండా దూరమవ డంతోపాటు ఆరోగ్యవంతులుగా తయారవుతారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పిరమిడ్ స్పిరిచువల్ మూమెంట్ భూపాలపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా శాఖాహార ర్యాలీ అహింస విజయ వేడుక సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. మాంసాహారం వద్దు శాకాహారం ముద్దు అంటూ భూపాలపల్లి లోని సర్వత్మ పిరమిడ్ కేంద్రం నుండి జయశంకర్ విగ్రహం, అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బస్టాప్ మీదుగా సింగరేణి ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ధ్యానం చేసేందుకు గ్రామాలలో ప్రజలకు విస్తృత అవగాహన చేయాలని పిరమిడ్లు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని అన్నారు. నేటి తరంలో యువకులు ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని వారిని సన్మార్గంలో నడిపించేందుకు పిలిచారు. ఆర్గనైజేషన్ ద్వారా అందర్నీ సన్మార్గంలోకి తీసుకువచ్చేందుకు ధ్యానం చేయించేలా ఆర్గనైజేషన్ కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. 24 ఏళ్లుగా మాంసాహారం బంద్ చేసి శాకాహారిగా మారినట్లు మాంసాహారం తినడంలో ఏమి పోషక విలువలు లేవని వివిధ సమస్యలతో వైద్యం కోసం డబ్బులు వృధా ఖర్చు చేస్తున్నామని ధ్యానం యోగ ద్వారా ఆరోగ్యం బాగుంటుందని ఎమ్మెల్యే వివరించారు.ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్స్ కిషన్ రెడ్డి, రహీం, రామకృష్ణ, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు భూపతి రెడ్డి, కాటారం మండల ముఖ్య సలహాదారుడు ఎం ఎల్ ఎన్ మూర్తి, మండల శాఖ అధ్యక్షులు తాళ్ల తిరుపతిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ దారం నగేష్ కుమార్, భూపాలపల్లి కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జడ్పిటిసి సభ్యురాలు గుడాల అరుణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ధ్యాన, యోగ అభ్యాసకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్: రాష్ట్రంలో రైతు సంక్షేమ సర్కారు కొలువు దీరగా, రూ.రెండు లక్షల పంట రుణమాఫీతో సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా నిల్చినట్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రసిద్ధ వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన పంట రుణమాఫీ చారిత్రాత్మకంగా నిలుస్తుందని, దేశంలోనే అద్భుత పథకంగా చోటు దక్కించుకుందని స్పష్టం చేశారు. మెదక్ డిసిసిబి ద్వారా రూ.451 కోట్లు రుణమాఫీ కానుండగా, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 57585 మంది రైతులకు ప్రయోజనం దక్కుతుందని తెలిపారు. ఆగస్టులోగానే రైతులకు పంట రుణమాఫీ వర్తింపజేస్తుండగా, లబ్ధి పొందిన రైతులకు రూ 450 కోట్ల రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతులకు వివిధ రకాలుగా రుణాలు అందజేస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.40 లక్షల రుణం, పట్టణ ప్రాంతాలలో రూ.75 లక్షలు రుణం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా డిసిసిబి ద్వారా చిరు వ్యాపారం, మహిళా సంఘాలు, వాహనాల కొనుగోలు, ఉన్నత చదువుల కోసం రుణాలు అందజేస్తూ వివిధ రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అలాగే అవసరమైన ప్రతి చోట డిసిసిబి బ్యాంకు ఏర్పాటు చేస్తుండగా, ఉమ్మడి మెదక్ జిల్లాలో 55 బ్యాంకుల ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆలాగే వినియోగదారులకు సేవలను మరింత చేరువ చేసేందుకు 28 ఏటీఎంలు అందుబాటులోకి తేగా, రూ 600 కోట్లకు పైగా డిపాజిట్లు సేకరించినట్లు చెప్పారు. శ్రీ విద్యాధరి క్షేత్రం భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందగా, భక్తుల సౌకర్యాలు కల్పన లో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర శర్మ సిద్ధాంతి కృషి ఎంతో ఉందని, అద్భుత క్షేత్రంగా రూపుదిద్దుకుందని వివరించారు.

త్రీటౌన్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి మృతి

సంతాపం వ్యక్త

ఖమ్మం పట్టణంలో జరుగుతున్న రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నాయకులు కామ్రేడ్ కలవేన శంకర్, జిల్లా ఇన్ చార్జ్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యస్.విలాస్. అదిలాబాద్ జిల్లా కార్యదర్శి మునుపు ప్రభాకర్ రెడ్డి, కామ్రేడ్ రామడుగు లక్ష్మన్, మంచిర్యాల్ కార్యదర్శి, కామ్రేడ్.మెట్టు పల్లి వెంకటస్వామి, ఆర్.చంద్ర శేఖర్, మల్లయ్య, ముడుపు నళిని రెడ్డి, పుర్ణిమ తదితరులు.

కొనసాగుతున్న నిజాంసాగర్ నీటి విడుదల

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ ఆయకట్టు కింద అలీసాగర్ వరకు సాగు చేస్తున్న వానాకాలం పంటల సాగు కోసం నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని ప్రధాన కాలువ ద్వారా ఈనెల 23వ తేదీనా విడుదల చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిపారుదలశాఖ అధికారి శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1388.66 అడుగులు, 3.537 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఆయన వెళ్ళడించారు. కాగా నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద రైతులు సాగు చేస్తున్న పంటలకు గాను ప్రధాన పంట కాలువ ద్వారా 1505 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

డిఎస్ మృతికి సిపిఐ సంతాపం

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : పిసిపి మాజీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ తాను విద్యార్థి దశ నుండి తుది శ్వాస వరకు రాజకీయాల్లో అనేక పదవులో ఉంటూ ప్రజలకు సేవలందించడం జరిగిందని సిపిఐ నాయకులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్‌లోని ధర్మపురి శ్రీనివాస్ స్వగృహంలో ఆయన పార్థివదేహంకు సిపిఐ బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ బృందంలో సిపిఐ నాయకులు పి.సుధాకర్, కె. భూమయ్య, వై.ఓమయ్య, కె.రాజయ్య, పి.ముత్యాలు, రంజిత్‌కుమార్, రాధాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పెద్దపల్లి రిపోర్టును ప్రవేశపెట్టిన తాండ్ర సదానందం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : గత రెండు రోజులుగా ఖమ్మం లో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర నిర్మాణా కౌన్సిల్ సమావేశంలో పెద్దపల్లి జిల్లా రిపోర్ట్ ప్రవేశ పెట్టినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పెద్దపెల్లి జిల్లాలో సిపిఐ పార్టీ నిర్మాణం మరియు పార్టీ కార్యక్రమాలను వివరించారు.

లయన్స్ క్లబ్ సేవలు విస్తృత పరచాలి

ప్రజాపక్షం/మల్లాపూర్ : ప్రతి గ్రామంలో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరచాలని లయన్స్ క్లబ్ ఉప గవర్నర్ మోర బద్రేశం అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఏర్పాటు చేసిన మల్లాపూర్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ప్రజలకు విశిష్టంగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన తోట రాజారాం, కార్యదర్శి, కోశాధికారులతో ప్రమాణ స్వీకారం చేయించి, అభినందనలు తెలిపారు. పాల్గొన్న వారిలో రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, జోనల్ చైర్మన్ శంకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు డీలర్ మల్లయ్య, సంజూ రాంప్రసాద్, సభ్యులు తోట రాజ రెడ్డి, జైపాల్ రెడ్డి, రమేష్, సురేష్ రెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ 1861 అమలు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జులై 1 నుండి 31 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరపరాదు, నిషేదిత ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను, జనసమూహం ప్రోగు అవుట, లౌడ్ స్పీకర్‌లు, డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేధం అని, నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ అక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పీ పేర్కొన్నారు.

జెడ్‌పిటిసిగా అజయ్ కుమార్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

ప్రజాపక్షం/వాంకిడి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్‌పిటిసిల, ఎంపిపిల పదవి కాలం ముగియడంతో ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి , జెడ్‌పి చైర్మన్ కోనేరు కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాంకిడి మండల జడ్‌పిటిసి అజయ్ కుమార్ ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ, వారి కష్టాలలో అందుబాటులో ఉంటూ, పార్టీ నియమనిబంధనలు పాటిస్తూ తనదైన శైలిలో వ్యవహరిస్తూ పార్టీని కాపాడుకుంటూ వచ్చారని, అటు రాజకీయ రంగంలో, ఇటు వైద్య రంగంలో పేద ప్రజలకు అనేక సేవలను అందించారని కొనియాడారు.

రాజకీయాలకతీతంగా ఆసిఫాబాద్ అభివృద్ధి

మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

ప్రజాపక్షం/కాగజ్ నగర్/ఆసిఫాబాద్ : జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో అధికారులకు సహకరించే బాధ్యత ప్రజా ప్రతినిధులదని, మంచి నిర్ణయాలతో అభివృద్ధి చేసే బాధ్యత అధికారులదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోనేరు కృష్ణారావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబులతో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి అంకిత భావంతో జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. కాగజ్ నగర్ మండలం శ్రీరాంనగర్ లోని పల్లె దవాఖాన, ఈస్గాంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాగజ్ నగర్ పట్టణంలోని 12వ వార్డులో గల పల్లె దవాఖాన, ఎఎంసి (కాపు వాడ) లోని మిషన్ భగీరథ అర్బన్ వాటర్ సప్లయి పథకాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించే అవకాశం ప్రజలు కల్పించారని, అధికారంలో లేని సమయంలో సైతం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు విశేషంగా కృషి చేశామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడుతూ ఆయా జిల్లాలలో కలెక్టర్లుగా, అధికారులుగా మీపై ఉన్న నమ్మకంతో నియమించడం జరిగిందని, ఈ నమ్మకాన్ని పూర్తి స్థాయిలో కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించేలా విధులు నిర్వహించాలని తెలిపారని వివరించారు. అధికారుల బదిలీలలో రాజకీయ ప్రమేయం ఏ మాత్రం ఉండదని తెలిపారు. ప్రజాప్రతినిధిగా పదవి అనేది అలంకారం కాదని, బాధ్యతతో ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ కార్యవర్గం రైతుల సంక్షేమం కోసం అధికారుల సమన్వయంతో పనిచేయాలని, కల్తీ విత్తనాలు, నకిలీ ఎరువులను అరికట్టాలని, రైతులు తీసుకువచ్చిన పంట దిగుబడిని దళారీల పాలు కాకుండా సరైన మద్దతు ధర అందించి రైతు లబ్ధి పొందే విధంగా కృషి చేయాలని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి సేవలను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని అన్నారు. పోడు రైతులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పోడు వ్యవసాయ సాగు చేస్తున్న రైతులకు భరోసా కల్పించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును పునరుద్ధరించి సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని, సిర్పూర్ పేపర్ మిల్లు పరిశ్రమను పునరుద్ధరించి స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ ప్రకారంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రకాల విద్యా సౌకర్యాలు కల్పిస్తాం

ప్రస్తుత విద్యా సంవత్సరంలో డైట్ కళాశాలలో చేరే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన డైట్ కళాశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు జెడ్ పిటిసి నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైట్ కళాశాల ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల విద్యా సౌకర్యాలు అందుబాటులో ఉండాలని దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు.

నిత్యం ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజాపక్షం/చందుర్తి : చందుర్తి మండల సాధారణ సర్వసభ్య సమావేశం చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సాదాసీదాగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందజేసే ప్రగతి నివేదికలు మండలంలో జరిగిన అభివృద్ధి పనులకు ప్రతిబింబంల ఉండాలని అన్నారు. అధికారులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చాలని సూచించారు. జూలై మూడవ తారీకుతో ఎంపీటీసీ జెడ్పీటీసీల పదవీ కాలం ముగుస్తుండడంతో వారికి సలహాలు సూచనలు చేశారు. పదవితో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తీరిస్తే ప్రజలే తమకు ఉన్నత స్థానాలు కల్పిస్తారని, అందుకు నిదర్శనం తానెనని గుర్తు చేశారు. అనంతరం సభ్యులను శాలువాతో సన్మానించారు. చందుర్తి ప్రజల చిరకాల వాంఛ చందుర్తి మోత్కరావుపేట రోడ్డు అటవీశాఖ అనుమతులు రానున్న పది, పదిహేను రోజులలో పూర్తిచేసి వర్షాకాలం ముగియగానే ఆ రోడ్డు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని 54 సర్వే నెంబర్ లో గల 45 గుంటల భూమిలో 20 గుంటల స్థలాన్ని ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణానికి, మిగతా స్థలాన్ని గ్రామంలోని భూమిలేని నిరుపేదలకు అందజేసి, ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున అందజేస్తామని అన్నారు. మండలంలోని అంతర్గత రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణాలు , ఇతర సమస్యలు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ, జెడ్పిటిసి నాగం కుమార్, ఎంపీపీ బైరగొని లావణ్య, ట్యాక్స్ చైర్మన్లు జలగం కిషన్ రావు,తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ ఉండాల శ్రీనివాసరావు, అధికారులు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లిలో పడకేసిన పారిశుద్ధ్యం

పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలోని పలు వీధుల్లో చెత్తాచెదారంతో అపారిశుద్ధ్యం నెలకొంది. దీంతో, వ్యాధు లు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు ఉపయోగించిన చెత్తచేదారంతో పాటు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులన్ని డ్రైనేజీలో ఒకే చోట పడేయడంతో డంపింగ్ యార్డుల తలపిస్తుంది. రోడ్డు పక్కనే పడేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించే స్థానిక గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టుపక్కలనున్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో దుర్వాసనతో పాటు దోమలు మరింత వృద్ధి చెందే అవకాశం ఉందని దానివల్ల వ్యాధులు మరింత ప్రభలే అవకాశముంటుందని గ్రామస్తులు భయపడుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో పేరుకుపోయిన పారిశుద్ధ్యాన్ని వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : మహిళలు తమ స్వశక్తితో ఎదగాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 నెలల పాటు ఉచిత కుట్టు శిక్షణ,మెహందీ తరగతులు శిక్షణ పూర్తియనందున సందర్భంగా పెద్దపల్లి ఏమ్మెల్యే విజయరామణారావు చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. అభయఫౌండేషన్ ఆధ్వర్యంలో 34 మంది మహిళలకు ఉచిత శిక్షణతో పాటు సర్టిఫికెట్ సబ్సిడీతో మిషన్స్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు తమ స్వంత ఉపాధి మార్గాన్ని ఎంచుకొని కుంబుంబానికి ఆసరాగా నిలిచేలా ఉండాలని మహిళలు ముందుకొస్తే ఏదైనా సాధించగలరని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజిరావు,ఎంపీడీఓ దివ్య దర్శనరావు,అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర, మాజీ సర్పంచ్ వీరగోని సుజాత రమేష్,ఎంపీటీసీ పులి అనూష, కో ఆర్డినేటర్ అరుణ, ట్రైనర్ స్వప్న, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం,మాజీ సింగిల్ విండో చైర్మన్ జానీ,మహిళలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : పోలీస్ సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, కేసుల్లో సాంకేతికపరమైన సహాయం అందిస్తూ వాటి పరిష్కరానికి కృషి చేయాలని కొమురం భీం ఆసిఫాబాద్ ఎస్‌పి డి.వి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల డిసిఆర్‌బి (డిస్ట్రిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో), ఐటి కోర్, డిపిఒ పలు విభాగాల్లోని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి రికార్డులు అప్ టు డేట్ ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి సంబంధించిన అన్ని సర్వీస్ బుక్కులను, లీవ్ అన్ని రకాల రిజిస్టర్స్‌ని పరిశీలించారు. ప్రతిదీ ఆన్ లైన్‌లో అప్ టు డేట్ ఉండాలని తెలియజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్, ఎఆర్ (ఆర్మూడ్ రిజర్వ్) హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. భరోసా సెంటర్ ద్వారా ఇప్పటివరకు రిజిస్టర్ అయిన కేసులను, భరోసా సెంటర్ ద్వారా సహాయం పొందిన మహిళలు, బాలికల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. బెల్ ఆఫ్ ఆమ్స్‌లో గల వివిధ ఆయుధాలను, వాటి యొక్క కండిషన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయుధాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ఎస్‌బి సిఐ రాణా ప్రతాప్, డిసి ఆర్ బిసిఐ రమేష్, అడ్మిన్ ఆర్ఐ పెద్దయ్య ఎంటి ఆర్ ఐ అంజన్న, భరత్ భూషణ్, ఏవో శ్రీనివాస్, ఏ సూపర్డెంట్ ,బిసూపర్డెంట్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్ ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయి పురస్కారం

ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్రస్థాయి బాలసాహిత్య పురస్కారాన్ని ప్రముఖ కవి సిర్పూర్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్‌రావు ఆదివారం సిద్ధిపేట్‌లో అందుకున్నారు. శ్రీవాణి సాహిత్య పరిషత్, పెందోట బాలసాహిత్య పీఠం సిద్ధిపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి బాలసాహిత్య పురస్కారాల సభను నిర్వహించి అవార్డు గ్రహితలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కాసర్ల రచించిన బడిపిల్లల నాటికల సంపుటి 'జై విజ్ఞాన్' పుస్తకానికి ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం కింద కాసర్లకు శాలువ మెఎమోంటో సర్టిఫికెట్ నగదు పురస్కారాన్ని నిర్వాహకులు సంస్థ అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సన్మాన సభలో ప్రముఖ కవులు డాక్టర్ దాశరథుల బాలయ్య, ఐతా చంద్రయ్య, డాక్టర్ కొండల్ రెడ్డి, వాసర వేణి, పరశురాముఉలు, రాంచంద్రారెడ్డి, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు 100 మంది కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ కాసర్ల నరేష్ మాట్లాడుతూ బాలసాహిత్య పుస్తకాలకు రాష్ట్రస్థాయిలో పోటీ నిర్వహించగా అందులో తాను రచించిన 'జై విజ్ఞాన్' బడిపిల్ల నాటికల పుస్తకం ఎంపికైనందుకు సంతోషంగా ఉందన్నారు. సంస్థ బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సుమారు 3 దశాబ్దాలుగా జిల్లాలో సాహిత్య సేవలందిస్తున్న డాక్టర్ కాసర్ల నరేష్‌రావు ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక అధ్యక్షులుగా ఉంటూ ఇటీవలే సిర్పూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా చేరారు.

దొడ్డికొమురయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటివేణు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుడు కామ్రెడ్ దొడ్డికొమురయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటివేణు, రాష్ట్ర యాదవసంఘం నాయకులు వీరవేణి మల్లేషం ఎల్లారెడ్డిపేటలో అన్నారు. ఆదివారం సిరిసిల్లాలో జరిగే దొడ్డి కొమురయ్య సభ కరపత్రాన్ని యాదవ సంఘం సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు. రాజన్నసిరిసిల్లాలో జూలై 4న వాసవికళ్యాణ మండపంలో 78వ వర్ధంతి సన్నాహక కమిటీగా ఏర్పడి ఘనంగా నివాళి సభను ఏర్పాటు జరుగుతుందన్నారు. దొడ్డికొమరయ్య గొర్రెల పెంపకం దారుల కుటుంభంలో జన్మించారని నైజాం సర్కారు, భూస్వాముల, జమిందారుల దొరలదోపిడి, వెట్టిచాకిరి, భానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. రజాకార్ల గుండాల దాడులను ఎదుర్కొన్న ఏకైకవ్యక్తి కొమురయ్య అని చెప్పారు. 1969 తొలి, మలిదశలో తెలంగాణకు స్ఫూర్తియే దొడ్డి కొమురయ్య వీరమరణం పొంది అమరడయ్యాడని గుంటి వేణు సంభోదించారు. ఇలాంటి అమరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించడానికి రాజన్నసిరిసిల్లా జిల్లాలో దొడ్డికొమురయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. సభకు వక్తలుగా టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి, సిరిసిల్లా మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళా చక్రపాణి, మాజీ చైర్మెన్ తుల ఉమ, సిరిసిల్లా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహెందర్‌రెడ్డి హాజరు కానున్నరని అన్నారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు కానపురం లక్ష్మణ్, యాదవసంఘం రాష్ట్ర కార్యదర్శి వీరవేణి మల్లేషం యాదవ్, బుర్రమల్లేషంగౌడ్, మెండె శ్రీనివాస్ యాదవ్, మాందాటి దేవెందర్ యాదవ్, ద్యాపదే వయ్య, అనవేని రవియాదవ్, మల్యాల ఎల్లంయాదవ్, బట్టు దేవ య్య, కరపత్రం ఆవిష్కరణలో పాల్గొన్నారు.

అభివృద్ధి లేక కుంటుపడుతున్న గ్రామాలు

ప్రజాపక్షం/గోవిందరావుపేట : తెలంగాణ ఏర్పడి10 సంవత్సరాలు గడుస్తున్న గ్రామీణ పల్లె ప్రాంతాలు ఎన్ని ప్రభుత్వాలు మారిన ఇంకా పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందకపోవడం విడ్డూరమే అని అనుకోవాలి. 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో కొత్తగా ఏర్పడి 9 సంవత్సరాల పాలన చేసిన మారుమూల గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి అంతంత మాత్రమేనని అభివృద్ధి కోసం గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పరిచి పల్లెలు పచ్చదనంలో ఉండాలని పల్లెల కోసం ఎన్నో మహాత్తర కార్యక్రమాలు ఏర్పరచిన అవి అమలు పరచడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పొచ్చు. గత సంవత్సరం 2023 అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి తెలంగాణలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్న పల్లెల అభివృద్ధి విషయంలో నామమాత్రం చూపు ఉందని పల్లెల్లో అభివృద్ధికి నిధులు ఇప్పటి వరకు ఏమాత్రం విడుదల కాలేదని గత సంవత్సరం అక్టోబర్ నుండి ఎన్నికల కోడ్ వలన గ్రామాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని అలా మంజూరు చేయకపోవడం వలనే గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిపోతుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. 2024 ఫిబ్రవరితో గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించి గ్రామ కార్యదర్శులతో పాలన కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తిస్తూ వీరు దగ్గరుండి విధులను చూసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిన నిధులు లేక అభివృద్ధి పనులు ఏం చేయాలో తోచక గ్రామ కార్యదర్శులు అపసోపాలు పడుతున్నారు. గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామాల పరిస్థితి అయితే అంతంత మాత్రమేనని అభివృద్ధి కార్యక్రమాలు లేక అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు కాక గ్రామాల్లో ప్రజలు అయోమయ స్థితిలో ఉంటున్నారు. వచ్చేది వర్షాకాలం గనుక గ్రామాలలో ప్రజలు వారి గ్రామాలలో పరిస్థితులను ప్రత్యేకాధికారులకు, కార్యదర్

అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

మహిళా సమాఖ్య డిమాండ్

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : చిన్నపిల్లలు, మహిళలకు అత్యాచారాలకు పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని మహిళా సమైఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్‌లోని పోచమ్మైదాన్ సెంటర్‌లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ వరంగల్ మండల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్‌బినగర్‌లో నాలుగు సంవత్సరాల పాపపై జరిగిన అత్యాచారానికి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాయల మాట్లాడుతూ అత్యాచారానికి గరైన పాపకు సరైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. గంజాయి, డ్రగ్స్‌కు బానిసై చిన్నపెద్ద తేడా లేకుండా మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యాచార నిందితులకు ఉరిశిక్ష విధించాలన్నారు. కార్యక్రమంలో వరంగల్ మండల కార్యదర్శి బచ్చల స్వప్న, నేతవత్ లక్ష్మీ, ఐరబోయిన అనూష, సరస్వతి, భార్గవి, రాసమల్ల భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు జారీ చేసి సంక్షేమ పథకాలు అందించండి

ప్రభుత్వానికి సిపిఐ, ఎఐవైఎఫ్ వినతి

ప్రజాపక్షం/నేరేడుచర్ల : నూతన రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బోడలదిన్నె గ్రామంలో జరిగిన సిపిఐ ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు తప్పనిసరి అని అధికారులు అడుగుతున్నారన్నారు. దీంతో అర్హులైన వారు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్‌కార్డులు జారీ చేయకుండా ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అనేక మందికి రేషన్‌కార్డులు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు అనర్హులుగా గుర్తిస్తుంచబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి అర్హులైన ప్రతిఒక్కరికి రేషన్‌కార్డులు అందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ఎఐఎస్ఎఫ్ నాయకులు కొమర్రాజు వెంకట్, రైతు సంఘం నాయకులు యల్లబోయిన వెంకన్న, యల్లబోయిన నరసయ్య, దామరచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ప్రైవేట్ హాస్టళ్లు

ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులకు అస్వస్థత

శ్రీచైతన్య కాలేజీ హాస్టల్ మూసివేయాలి

విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్

ఆసుపత్రిలో విద్యార్థులకు పరామర్శ

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ నగరంలో పాఠశాలలు, కళాశాలలు విచ్చలవిడిగా ప్రైవేట్ హాస్టళ్లు నిర్వహిస్తున్నారని, వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ కరువయిందని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు విమర్శించారు. పట్టణంలోని మంకమ్మతోటలో గల శ్రీ చైతన్య కళాశాల హాస్టల్‌లో టిఫిన్ తిన్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురికావడం కళాశాల నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. హాస్టల్‌ను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. అస్వస్థకు గురైన విద్యార్థులను నగరంలోని రాఘవేంద్ర హాస్పిటల్‌లో ఆదివారం ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపల్లి యుగంధర్, నగర కార్యదర్శి చెంచల మురళి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పారపు రోహిత్, నగర కార్యదర్శి వినయ్ సాగర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చెంచల నవీన్, ఎఐఎస్ఎఫ్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, వినయ్ పరామర్శించారు. శ్రీచైతన్య కళాశాల యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ కళాశాల ముందు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో విచ్చలవిడిగా ప్రైవేట్ హాస్టళ్లు నెలకొన్నాయని, వీటిని పర్యవేక్షించే అధికారులే లేకపోవడం వల్ల ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ హాస్టళ్లు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదన్నారు. శ్రీ చైతన్య కాలేజీలో ఉదయం జరిగిన సంఘటన దీనికి ఉదాహరణ అని ఆయన ఆరోపించారు. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ కళాశాలలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వీరిని నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతి రోజు ఇచ్చే ఆహారం నాణ్యత లోపిస్తుందని, నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నెలకు ఒకసారి అయినా ఫుడ్ అధికారులు, మున్సిపల్ అధికారులు వసతిగృహాలను సందర్శిస్తే వీరు ఇచ్చే ఆహారం ఏ విధంగా ఉంటుందో అర్థమవుతుందన్నారు. హాస్టళ్లలో రాత్రి మిగిలిన అన్నాన్ని కిచిడిగా మార్చుతున్నారని, పరిశుభ్రత పాటించకుండా నాణ్యత లేని నిత్యావసర వస్తువులను నాసిరకం వాడుతున్నారని, దీంతో విద్యార్థులకు నష్టం జరిగిందన్నారు. ఇంత జరిగినా శ్రీ చైతన్య కళాశాల చైర్మన్ అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించకపోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కిందిస్థాయి అధికారులను ఆదేశించి ప్రతి హాస్టళ్లలో తనిఖీలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాల్లో అతుల్ కుమార్ అంజాన్‌కు నివాళి

ప్రజాపక్షం/ఖమ్మం : భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అతుల్‌కుమార్ అంజాన్‌కు సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాల సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అతుల్‌కుమార్ అంజాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, అఖిల భారత రైతు సంఘం జాతీయ అధ్యక్షుడిగా పనిచేసిన అంజాన్ కుమార్ ఇటీవల మరణించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ విద్యార్థి, యువజన ఉద్యమాల నుంచి అతుల్‌కుమార్ అంజాన్ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తూ వచ్చారన్నారు. అంజాన్‌కుమార్ నిబద్ధత గల కమ్యూనిస్టు అని రైతాంగ సమస్యలపై అవగాహన కలిగిన అంజాన్ వాటి పరిష్కారం కోసం కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివని, మరపురానివని నారాయణ తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, బాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతిగృహాలపై చిన్నచూపు

14 ఏళ్లుగా పెరగని కాస్మోటిక్ చార్జీలు

విద్యార్థుల బోధన ఫీజులు తక్షణమే విడుదల చేయాలి : ఎఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : సంక్షేమ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఎఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా కన్వీనర్ కైలాష్ ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థుల బోధన ఫీజులు తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లుగా కాస్మోటిక్ చార్జీలు పెంచడం లేదన్నారు. బాలికలకు రూ. 75, బాలురకు రూ.50 మాత్రమే నెలకు చెల్లిస్తోందన్నారు. కాస్మోటిక్ చార్జీలు పెంచాలంటూ గత ప్రభుత్వం ఆమోదం తెలిపినా, ఉమ్మడి రాష్ట్రంలో 2008 మార్చిలో అమలు చేసిన కాస్మోటిక్ చార్జీలనే ఇప్పటికి అమలు చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదివే సంక్షేమ పసతి గృహాలు, గురుకులాలపై ప్రభుత్వం దురుద్దేశ్యంతోనే ఎలాంటి చార్జీలను పెంచడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు సంబంధించి గత పది నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్ ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ, పీజీతో పాటు వివిధ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బోధన ఫీజులు, ఉపకార వేతనాల బకాయిలు నాలుగేళుగా విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారిందన్నారు. ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన బిల్లులకు సంబంధించిన ఎక్కడి టోకెన్లను అక్కడే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఎలాంటి విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభించిందో ఈ ప్రభుత్వం కూడా అదే విధానాలను అవలంబిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలు పాలనలో విద్యా రంగానికి ఒరింగిందేమి లేదన్నారు. ఇప్పటికయిన ప్రభుత్వం స్పందించి తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బాకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్, వినోద్, నవీన్ పాల్గొన్నారు.

సింగరేణి స్థలం కబ్జాపై ఎమ్మెల్యేకు ఎఐవైఎఫ్ వినతి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : రామగుండం మండలం మల్కాపూర్ శివారు సర్వేనెంబర్ 83 లో గల సింగరేణి స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాక్కాన్‌సింగ్ ఆదివారం ఎఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం మండలం మల్కాపూర్ శివారు సర్వే నెంబర్ 83లో గల సింగరేణి స్థలం సాయి లీల బార్ అండ్ రెస్టారెంట్ కు ఆనుకొని ఉండడం వల్ల ఆ స్థలం కనబడకుండా చుట్టూ చెట్లు నాటి దానినీ పార్కింగ్ స్థలంగా వాడుకుంటూ కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సుమారు రెండు కోట్లు విలువ చేసే ఆ స్థలాన్ని కాపాడడానికి వెంటనే స్పందించి ఆ స్థలం చుట్టూ ప్రహరి నిర్మాణం చేయాలని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో ప్రధాన రహదారి వెంట సింగరేణి స్థలాలు కబ్జాకు గురవుతున్న సింగరేణి అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడం విచారకరణమన్నారు. సింగరేణి స్థలానికి కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు. విలువైన సింగరేణి భూములు అనేకం కబ్జాలకు గురవుతున్నాయని దీని వెనుక సింగరేణి ఎస్టేట్ అధికారుల ఉన్నతాధికారుల అవినీతి ఉందని ఆరోపించారు. సింగరేణి ఏరియాల్లో చిన్న రేకుల షెడ్డు వేసుకుంటేనే అప్పటికప్పుడు అక్కడ వాలిపోయే ఎస్ అండ్ పిసి అధికారులు, కోట్ల రూపాయల విలువ చేసే సింగరేణి భూములు కబ్జాకు గురవుతున్న కనీసం అటువైపు చూసే పరిస్థితి లేకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఆ స్థలంపై సమగ్ర విచారణ జరిపి కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌జీ వన్ జీఎంకి ఫోన్ చేసి వెంటనే సింగరేణి స్థలాన్ని కాపాడాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు తాళ్లపెల్లి సురేందర్, రాణవేని సుధీర్‌కుమార్, పోతరాజు నాగరాజు, తొట్ల సురేష్ పాల్గొన్నారు.

అమల్లోకి కొత్త చట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

రానున్నాయని వెల్లడించారు. చట్టాలు కేవలం పేరు మార్పుకే పరిమితం కాదని, చట్టాల్లో పూర్తి సవరణలను తీసుకొచ్చామన్నారు. ఈ నూతన చట్టాలను పూర్తిగా భారతీయులే రూపొందించారని, దీని ఆత్మ, శరీరం పూర్తిగా భారతీయమేనని అన్నారు. ఈ కొత్త చట్టాలు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయాన్ని నిర్ధరిస్తాయని హోం మంత్రి తెలిపారు.

ఈ నిబంధనలు ప్రత్యేకం... ఈ కొత్త చట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తైన 45 రోజుల్లోపు తీర్పు ఇవ్వాలి. మొదటి విచారణ నుంచి 60 రోజులలోపు అభియోగాలు నమోదు చేయాలి. అత్యాచార బాధితుల వాంగ్మూలాన్ని సంరక్షకుల సమక్షంలో మహిళా పోలీసు అధికారి నమోదు చేయాలి. అత్యాచార బాధితురాలి వైద్య నివేదికలు ఏడు రోజుల్లో రావాలి. పిల్లలను కొనడం, విక్రయించడాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. మైనర్‌పై సామూహిక అత్యాచారానికి జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధిస్తారు. భారతీయ శిక్షాస్మృతిలోని 511 సెక్షన్ల స్థానంలో ఇప్పుడు 358 సెక్షన్లు మాత్రమే ఉంటాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 18 సెక్షన్లు ఇప్పటికే రద్దు చేశారు.

డిజి లాకర్‌లో సాక్ష్యాలు భద్రం..సాక్షుల వాంగ్మూలాలు, ఆడియో, వీడియో సాక్ష్యాలన్నింటినీ జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన డిజీ లాకర్‌లో భద్రపరుస్తారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ ద్వారా ఇప్పటికే దేశవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లను అనుసంధానం చేయడం వల్ల సాక్ష్యాలను ఆన్‌లైన్ ద్వారా పంపుతారు. దీనివల్ల ఆధారాలు మాయం చేయడం సాధ్యం కాదు. పెళ్లి చేసుకుంటానన్న తప్పుడు వాగ్దానాలు ఇచ్చి లైంగిక సంబంధాలు పెట్టుకుని మహిళలను విడిచిపెట్టే వారికి కూడా కొత్త చట్టాల్లో కఠిన నిబంధనలు రూపొందించారు. జీరో ఎఫ్ఐఆర్‌ను ప్రవేశపెట్టడం వల్ల ఒక వ్యక్తి అధికార పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీసు స్టేషన్‌లో అయినా ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చు. కొత్త చట్టాల ప్రకారం మహిళలపై నేరాలకు సంబంధించి బాధితులు కేసు పురోగతిపై 90 రోజులలోపు అప్‌డేట్ పొందేందుకు అవకాశం కల్పించారు. క్రిమినల్ కేసుల విచారణలో ఆలస్యాన్ని నివారించేందుకు కోర్టులు గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలి. ఆర్థిక సంబంధ నేరాల్లో నిందితుల ఆస్తులు, నేరం ద్వారా సంక్రమించిన సొమ్ముతో వారు కొన్న స్థిర, చరాస్తులనూ జప్తు చేసే అధికారం పోలీసులకు ఉంటుంది.

పాలనలో ప్రణాళిక శాఖ పాత్ర కీలకం : చిన్నారెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రణాళిక శాఖ పాత్ర కీలకమని, ఈ శాఖ రూపొందించే గణాంకాలు, క్షేత్ర స్థాయి సర్వేలు రాష్ట్ర పాలనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. హైదరాబాద్,ఖైరతాబాద్ లోని అర్థ గణాంక శాఖ ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆ శాఖ డైరెక్టర్ దయానంద్ పదవీ విరమణ, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దయానంద్‌ను ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ అర్థ,గణాంక శాఖలో 35 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న దయానంద్ దక్షతను గుర్తించి ప్రభుత్వంలో రానున్న రోజుల్లో తగిన గుర్తింపు దక్కుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో వ్యవసాయ, అనుబంధ సంస్థల వివరాలు, భూముల గణాంకాలు, మనుషులు, పశు, పక్షుల సంపద, ప్రభుత్వ ఆస్తుల వివరాలు, జనాభా లెక్కలు సహా అనేక వివరాలు ప్రణాళికా శాఖ సేకరించి, ప్రతి ఏటా ప్రచురణకు విడుదల చేస్తుందని చిన్నారెడ్డి తెలిపారు. సివిల్స్, గ్రూప్స్, ఇతర పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ప్రణాళికా శాఖ ప్రచురణలు ఎంతో ఉపయోగకరమన్నారు.

గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రికి తెలియజేశారు. స్మార్ట్ సిటీలో చేపట్టిన పనులు పూర్తి కానందున, ప్రజా ప్రయోజనార్థం ఈ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్‌ను 2025 మార్చి 31వ తేదీ వరకు పొడిగిస్తూ శనివారం రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని, కొత్త పనుల మంజూరు ఉండవని ఈలేఖలో స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేస్తుంది. అందుకే వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఖట్టర్‌కు బండి ధన్యవాదాలు... దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీ మిషన్‌ను వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు పొడిగించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌లకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్రనిర్ణయం వల్ల కరీంనగర్, వరంగల్ పట్టణాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి అయ్యే అవకాశాలు మెరుగయ్యాయని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ నిధులను విడుదల చేయాలని గతంలో తాను మూడుసార్లు లేఖ రాశానని, కరోనా వల్ల రెండేళ్ల కాలం వృధా కావడంతో స్మార్ట్ సిటీ మిషన్‌ను పొడిగించాలని కోరడం జరిగిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తుల పట్ల కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వచ్చే మార్చి నెలాఖరు వరకు స్మార్ట్ సిటీ మిషన్‌ను పొడిగించినందుకు సంతోషంగా ఉందన్నారు. కేంద్ర నిర్ణయంతో కరీంనగర్, వరంగల్ పట్టణాలకు మహర్దశ రానుందన్నారు.

'టీచర్ల' కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేసిన విషయం తెలిసిందే.

ఒక్క విద్యార్థి లేని పాఠశాలకు ఇక ఉపాధ్యాయులను కేటాయించకుండా జాగ్రత్త పాటించింది.అలాగే ప్రతి పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున బదిలీలు చేపట్టనున్నారు. ఇందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల కంటే ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరితే. వారికి అనుగుణంగానే ఉపాధ్యాయుల కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గత ప్రభుత్వ హయాంలో 019 వరకు విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఒకరు, 20 నుంచి 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఇద్దరు, 61 నుంచి 90 వరకు విద్యార్థులు కలిగిన పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేలా 2015, జూన్, 27న .జిఒ నం:17,అలాగే 2021,ఆగస్టు21న జిఒ నం: 25ను ప్రభుత్వం జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ విధానంతో చాల ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులు లేరు, మరి కొన్ని పాఠశాలల్లో తక్కువ విద్యార్థులు ఉన్నప్పటికీ ఎక్కువ మంది ఉపాధ్యాయులు, ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాల్లో తక్కువ మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. తద్వారా నాణ్యతా ప్రమాణాలు బాగా తగ్గుతున్నాయని పాఠశాల విద్యాశాఖ గుర్తించింది. అందుకే పాత విధానానికి స్వస్తిపలకాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. పాత బదిలీల విధానంలో పాఠశాల విద్యాశాఖ పలు మార్పులు తీసుకొచ్చింది. విద్యార్థుల సంఖ్యను కుదించింది. గతంలో 0 నుంచి 19 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఒక ఉపాధ్యాయున్ని కేటాయించగా ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యను పదికి కుదించింది. విద్యార్థుల సంఖ్య, వారికి మెరుగైన విద్యా బోధనను దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టనున్నట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎ.దేవసేన తెలిపారు.

విద్యార్థుల సంఖ్య– ఉపాధ్యాయుల కేటాయింపు

1 నుంచి 10 మంది విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు, 11 నుంచి 40 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు, 41 నుంచి 60మంది విద్యార్థులు ముగ్గురు ఉపాధ్యాయులు, 61పైన విద్యార్థులు ఉంటే ఆ పాఠశాలకు మంజూరైన అన్ని పోస్టుల భర్తీ.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com

హైదరాబాద్‌లో భారీ వర్షం

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ఆదివారం సాయంత్రం భారీవర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లి, కెపిహెచ్‌బి, హైదర్‌నగర్, నిజాంపేట్, ప్రగతి నగర్, బోరబండ, యూసుఫ్‌గూడ, ముసాపేట్, సనత్ నగర్, మైత్రీవనం, అమీర్‌పేట, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, ఫిలింనగర్, బేగంపేట, బోయిన్‌పలి, తిరుమలగిరి, బొల్లారం, సికింద్రాబాద్, ముషీరాబాద్, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, నారాయణగూడ, కోఠి, అబిడ్స్, నాంపల్లి, దిల్‌సుఖ్ నగర్, ఎల్‌బినగర్, హయత్‌నగర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. వరదనీటితో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. గాలివానకు చాలా చోట్ల చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం నెలకొంది. జిహెచ్ ఎంసి, విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

ఉచిత హెల్త్ క్యాంప్

ప్రజాపక్షం/నార్సింగి : రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల వార్డులో ఆదివారం మెగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ శరవతో పంజాగుట్ట శ్రీసాయి బాబా స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు వైద్యసేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లంకల పద్మ, డాక్టర్స్ వారు పాల్గొన్నారు.

వాడివేడిగా జరగనున్న బల్దియా సమావేశాలు

మేయర్, డిప్యూటీ మేయర్ సహా పలువురు కార్పొరేటర్లు సైతం పార్టీలు మారిన పాలకమండలి సభ్యులు బిఆర్ఎస్ సభ్యుల తీరుపై సర్వత్రా ఆసక్తి 6న పాలకమండలి సర్వసభ్య సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) సర్వసభ్య సమావేశం ఈనెల6న నిర్వహించనున్నారు. 4న జిహెచ్ఎంసి స్థాయీసంఘం సమావేశం మేయర్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. గత సమావేశం సమయంలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రస్తుతం అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరారు. ఆమేకంటే ముందుగానే డిప్యూటి మేయర్ శ్రీలతరెడ్డి కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెల్సిందే. పాలకమండలిలో అధిక సంఖ్యలో ఎంఐఎం, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన సభ్యులు ఉన్నారు. కొంతమంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. పాలకమండలి సభ్యులు పార్టీలు మారిన అనంతరం జరుగుతున్న సమావేశం రసవత్తరంగా జరిగే అవకాశం ఉంది. మేయర్, డిప్యూటి మేయర్ అధికార పక్షంలో చేరడంతో బిఆర్ఎస్ సభ్యులు వ్యవహరించే తీరుపై ఆసక్తి నెలకొంది. స్థాయీసంఘం సమావేశంలో ప్రవేశపట్టేందుకు వివిధ, అభివృద్ధి, పరిపాలన సంబంధించిన అంశాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు రావడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండటంతో సమావేశాలు జరపని పరిస్థితులు నెలకొన్నాయి. గత మార్చి 3వ తేదీన స్థాయీసంఘం నూతన కమిటీ ఏర్పడిన అనంతరం మార్చి 6న సమావేశం నిర్వహించిన మేయర్ అనంతరం ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇప్పటి వరకు సమావేశం నిర్వహించలేదు. ఎన్నికల కోడ్ అమలు తేదీ గడువు ముగిసిన అనంతరం జిహెచ్ఎంసి గత కమిషనర్ రోనాల్డ్ రోస్ సెలవులో వెల్లడంతో స్థాయీసంఘం సమావేశం నిర్వహణలో జాప్యం నెలకొంది. ఈ నేపథ్యంలోనే జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ బదిలీ కావడం, కొత్త కమిషనర్‌గా అమ్రపాలి కాటా బాధ్యతలను చేపట్టిన విషయం తెల్సిందే. దీంతో స్థాయీసంఘం, పాలకమండలి సర్వసభ్య సమావేశాల నిర్వహణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నగరంలో వర్షాకాల ప్రణాళిక, చెత్త సేకరణ రెండవ స్థాయికి చేరుకోలేదు. పారిశుద్ధ్య విభాగంపై వస్తున్న ఆరోపణలు, కార్మికుల హాజరులో చోటుచేసుకున్న అక్రమాలు, కాజేసిన వందల కోట్ల రూపాయల రికవరీ వంటి అంశాలు సర్వసభ్య సమావేశంలో చర్చించాలని కార్పొరేటర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైరల్ ఫీవర్, అంటురోగాలు, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలకుండా చర్యలపై, నిర్వహణ పనులపై సమావేశం వాడివేడిగా జరిగే అవకాశం ఉంది.

బలహీనంగా మారిన బల్దియా ఖాజానా..

ప్రస్తుతం జిహెచ్ఎంసి ఆర్థిక పరిస్థితి అత్యంత బలహీనంగా మారింది. రూ.6880 కోట్ల మేర అప్పుల్లోకి కూరుకపోయింది. నగరంలో కొత్త ప్రాజెక్టులు, నిర్వహణ పనులు చేపట్టాలన్నా నిధుల కొరత నెలకొంది. ఎస్ఎన్‌డిపి, ఎస్ఆర్‌డిపి, సిఆర్ఎంపి, 2 బిహెచ్‌కె వంటి పథకాలు రెండో దశ పనులు చేపట్టడం, పూర్తిచేయడం జరగాలంటే నిధులు తప్పనిసరి. నగరాన్ని ముంపు భారీ నుండి తప్పించాలంటే ఎస్ఎన్‌డిపి రెండవ దశ పనులు అత్యవసరంగా చేపట్టాల్సి ఉంది. అయితే ఈ పనులు చేపట్టేందుకు బల్దియా ఖాజానాలో పైస లేకపోవడంతో అధికారులు మిన్నుకుండిపోయారు. లబ్ధిదారులకు కేటాయించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల గృహప్రవేశాలు జరగాలంటే మిగిలిపోయిన పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జరగనున్న పాలకమండలి సర్వసభ్య సమావేశం హాట్ హాట్ సాగే అవకాశం ఉందని కొంతమంది కార్పొరేటర్లు అన్నారు.

ఎస్‌పి జీవితం ఆదర్శం : ఉప్పల

ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్‌మెట్ : ఎస్‌పి బాలసుబ్రమణ్యం జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల శ్రీనివాస్ అన్నారు. పెద్ద అంబర్‌పెట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారంలో అదివారం స్పదన సొసైటీ బాయ్స్ అండ్ గర్ల్స్ అధ్వర్యంలో నిర్వహించినా ఎస్‌పి బాలసుబ్రమణ్యం 78వ జయంతి వేడుకలకు హాజరై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయశేఖర్‌రెడ్డి, నాయకులు దేవిడి వేణుగోపాల్‌రెడ్డి, శర్మ, ఉత్తమ్‌కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

ప్రజాపక్షం/వనస్థలిపురం : డివిజన్‌లో జరుగతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని వెంకటరమణ కాలనీలో సీసీ రోడ్డు పనులను కాలనీ సంక్షేమ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం వాసులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకిచ్చిన హామీలు అమలు చేయండి : విహెచ్‌పిఎస్

ప్రజాపక్షం/యాచారం : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నిక ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయాలని జులై 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అదివారం మండల కేంద్రంలోని దివ్యాంగుల భవనంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సలీం, యాచారం జంగయ్య, కొమ్మురాములు,శ్రీనివాస్, అత్తిరాం, దశరథ, జాల మహేశ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం : టిఎన్‌టియుసి

ప్రజాపక్షం/షాద్‌నగర్: సౌత్ గ్లాస్ కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయునున్నట్లు టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకర్ వివరించారు. ఆదివారం షాద్‌నగర్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో కాలం చెల్లిన యంత్రాలతో పనులు చేయడం వల్లనే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, నైపుణ్యం లేని కార్మికులతో పరిశ్రమల్లో పనులు చేయిస్తున్నారని, దాంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎంఎల్ఏ బక్కని నర్సింలు, మాజీ ఎంపిపి చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, కుమార్ గౌడ్‌లు ఉన్నారు.

ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాపక్షం/షాద్‌నగర్: ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే తత్వాని శ్రేణులు నేర్చుకోవాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యులు బక్కని నర్సింలు సూచించారు. ఆదివారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బక్కని నర్సింలు మాట్లాడుతూ ప్రజల్లో రాజకీయ చైతన్యం, ప్రశ్నించే తత్వాన్ని నేర్చుకున్నప్పుడే సమాజం అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, బూర్గుల కుమార్‌గౌడ్, అశోక్‌లు ఉన్నారు.

ఉచిత వైద్యసేవలు అభినందనీయం

ప్రజాపక్షం/వనస్థలిపురం : ఉచిత వైద్య సేవలు అభినందనీయమని బిఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీసాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో హరిహరపురం కాలనీలో ఉచిత వైద్య శిబిరంను స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉచిత కవటి పరీక్షలు చేయడం పట్ల ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శంకర్ గౌడ్, స్వతంత్రరెడ్డి, సంజీవరెడ్డి, రాములు, రఘురాంనేత పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుల వివరాలివ్వాలి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను నిర్ణీత పద్ధతిలో అందజేయాలని జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి (డి పిఒ) సురేష్ మోహన్ తెలిపారు. ఆదివారం సమావేశంలో చేవెళ్ల ఎంపి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చువివరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికలకు సంబంధించి రోజు వారీ ఖాతా రిజిస్టర్, నగదు లావాదేవీల రిజిస్టర్, బ్యాంక్ రిజిస్టర్, స్టేట్‌మెంట్ (పార్ట్ ఒకటి నుండి ఐదు వరకు), షెడ్యూల్ లో 1 నుండి 11 వరకు గల ఎన్నికల ఖర్చుల వివరాలను సరిచూసుకుని సరైన క్రమసంఖ్యతో కూడిన అన్ని బిల్లులు, వోచర్లు, ఒరిజినల్ అఫిడవిట్, స్వీయ ధృవీకరణతో కూడిన బ్యాంకు స్టేట్‌మెంట్ తదితర వాటిని ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన రోజు నుండి 30 రోజుల లోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. గడువు ముగియనున్న నేపథ్యంలో రికన్సీలేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యానర్స్, పోస్టర్స్, దినపత్రికలు, టీవీ ఛానల్‌లో ఇచ్చిన యాడ్స్ వివరాలు, వాటికైనా ఖర్చుల వివరాలు కూడా తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా అభ్యర్థులు, వారి ఏజెంట్లకు సరైన రీతిలో ఖర్చుల వివరాలను సమర్పించేలా ఎఇఒలు మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను సకాలంలో, నిర్ణీత పద్ధతిలో సమర్పించని పక్షంలో అలాంటి వారికి నోటీసులు జారీ చేస్తామని, నిర్ణీత కాల వ్యవధిలోపు స్పందించని వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 10 ఎ ప్రకారం అనర్హత విధించాలని కోరుతూ, ఎలక్షన్ కమిషన్ కు లేఖ పంపడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇసి ద్వారా అనర్హులుగా ప్రకటించబడిన వారు మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కోల్పోతారన్నారు. సమావేశంలో చేవెళ్ల నియోజకవర్గం నుండి పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు, ఎఇఒలు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ రాకెట్ గుట్టు రట్టు

ఇద్దరి అరెస్టు... రూ.25.55 లక్షలు స్వాధీనం

ప్రజాపక్షం/హైదరాబాద్ : టాస్క్‌ఫోర్స్ పోలీసులు క్రికెట్ బెట్టింగ్ రాకెట్ గుట్టు రట్టును చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.25.55లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి వైవిఎస్ ఉధీంద్ర కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనగర్‌కాలనీకి చెందిన వ్యాపారి(ప్రధాన బూకీ)మహ్మద్ అబ్దుల్ సోహైల్(28) మారుతీనగర్‌కు చెందిన ఎండి ఫర్హతుల్లా(55)లు కొంతకాలంగా క్రికెట్ మ్యాచ్‌లలో బెట్టింగ్, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. ఫర్హతుల్లా తనకు పరిచయం ఉన్న 20 నుంచి 25 మంది పంటర్లతో కలిసి లైవ్ క్రికెట్ మ్యాచ్‌లకు బెట్టింగ్ నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే వీరిద్దరు మారుతీనగర్‌లోని ఫర్హతుల్లా ఇంట్లో శనివారం జరిగిన టి20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో తలపడిన భారత్–దక్షిణ ఆఫ్రికా మ్యాచ్ బెట్టింగ్ నిర్వహిస్తున్నా విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రామకృష్ణ, ఎస్ఐలు నవీన్‌కుమార్, డి.శ్రీకాంత్‌గౌడ్‌లో రహమతుల్లా ఇంటిపై దాడి చేశారు. సొహైల్, ఫర్హతుల్లాలను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.25.55లక్షలతో పాటు ల్యాప్‌టాప్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

రైతులకు అండగా సహకారసంఘం

ప్రజాపక్షం/యాచారం : రైతులకు అండగా ఉండి వారి అభివృద్ధికి సహకార సంఘం కృషి చేస్తుందని సహకార సంఘం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. అదివారం యా చారం మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసాపై రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ రైతులను ఆదుకోడానికి సంఘం పని చేస్తుందన్నారు. రాష్ట్ర వాప్తంగా సహకార సంఘాల ద్వారా రైతు భరోసాపై రైతులతో సమావేశాలు నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 29 నుండి జులై 4 వరకు ప్రత్యేక సమావేశాలు జరిగుతాయన్నారు. రైతుభరోసాను 10 ఎకరాల వరకు ఇవ్వాలని కొంతమంది రైతులు చెప్పగా మరి కొంతమంది 5 ఎకరాల వరకే రైతుభరోసా ఇవ్వాలని రైతులు అధికారుల దృష్టికి తెచ్చారన్నారు. రైతులందరికీ గత ప్రభుత్వం మాదిగానే రైతు భరోసా ఇవ్వాలని మరి కొంతమంది రైతులు సమావేశంలో కోరారన్నారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుంతో వేచి చూడాలన్నారు. ఎంపిపి సుకన్య మాట్లాడుతూ రైతులను మభ్యపెట్టి ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా రైతుభరోసా ఇవ్వాలన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్యభాష, జెడ్పిటిసి చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, అడిట్ అధికారి నాగలింగం చారి, ఫీల్డ్ ఆఫిసర్ సరస్వతి, సహకార సంఘం వైస్ చైర్మేన్ కారింగ్ యాదయ్య, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మాధవి, ఐలయ్య, పురుషోత్తంరెడ్డి, లక్ష్మయ్య, వ్యవసాయాధికారి సందీప్, సహకార సంఘం సిఈఒ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : చేవెళ్ల బిఆర్ఎస్ శ్రేణులు అధైర్య పడొద్దని, మీకు నేను ఏళ్ల వేళల అండగా ఉంటానని, కెసిఆర్ మార్గదర్శనంలో పార్టీ ఉన్నతికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పార్టీ మారడంతో నియోజకవర్గ పరిధిలోని మొయినాబాద్ మండలం నుండి ఆదివారం పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చి సబితా ఇంద్రారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని భరోసా ఇచ్చిరు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలిపారు. మొయినాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డిని కలిశారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా ఉన్న వారే నిజమైన నేతలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

హరీష్‌రావును కలిసిన ఉప్పల వెంకటేష్

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును ఆదివారం మర్యాద పూర్వకంగా హైదరాబాదులో పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కలిశారు. కల్వకుర్తి నియోజకవర్గం నాయకులతో కలిసి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన తాజా రాజకీయ అంశాల గురించి వివరించారు. కార్యక్రమం తలకొండపల్లి ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, నరేష్ గౌడ్, ప్రశాంత్ కోటేష్, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా వైద్యసేవలందించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్: కార్పొరేట్‌కు ధీటుగా రోగులకు వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి డాక్టర్లు కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బుగ్గారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడంతోపాటు ఉచితంగా హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అంధించేందుకు చర్యలు తీసుకోవాలని, రోగుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. షాద్‌నగర్ చుట్ట పక్కల ప్రజల్లో ఎక్కువ శాతం పేదవాళ్ళు ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని వైద్యసేవలు అందించాలని తెలిపారు. డాక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఆస్తమా, దగ్గు, దమ్ము, మోకాళ్ళ నోప్పులు, కీళ్ళనొప్పులు, కిడ్నీల సమస్య, ఊపిరితిత్తుల సమస్య, చర్మం, గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలు అంధించడం జరిగిందని వివరించారు. ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలతో చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. బుగ్గారెడ్డి ఆసుపత్రి కల్పిస్తున్న అవకాశాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్‌కుమార్‌రెడ్డి,మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్‌లు వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ బక్కని నర్సింలు, కాంగ్రెస్ నేతలు బాబర్‌ఖాన్, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, రాయికల్ శ్రీనివాస్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఆదివారం జరిగిన భద్రాద్రి సాంస్కృతిక వారథి అంతారామమయం కార్యక్రమంలో కూచిపూడి నృత్యప్రదర్శన చేసిన నాగోల్ లలితా నగర్‌కు చెందిన దేవకి కూచిపూడి నృత్యాలయ బృందం

రైతులపై ఆంక్షలు ఎందుకు ?

ప్రజాపక్షం/వెల్దండ : రైతుప్రభుత్వం అని చెప్పే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర రైతాంగంపై ఎందుకు ఆంక్షలు పెడుతున్నారని మాజీ వ్యవసాయశాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్రఫుడ్ కమీషన్‌చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితోకలిసి మాట్లాడుతూ సమైక్యరాష్ట్రంలో రాష్ట్రవ్యవసాయరంగం సంక్షోభంలో ఉందని గమనించిన కెసిఆర్ స్వరాష్ట్రంసిద్ధించిన తర్వాత మేధావులంతా కూర్చొని రైతులకోసం రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు. అదేవిధంగా రైతురుణమాఫీ విషయంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విఫలమైందని, రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసి మాటనిలబెట్టుకోవాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతాంగానికి ఎంతచేసిన తక్కువేనని , 2లక్షల రుణమాఫీ పొందిన రైతులజాబితా రాష్ట్ర సర్కార్‌వెంటనే విడుదలచేయాలని, ప్రభుత్వం ఏర్పడి ఏడునెలలు అవుతున్న అభివృద్ధిపేరుతో కుంటిసాకులు చెబుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 13దఫాలు 22,817లక్షలకోట్ల రూపాయలతో రైతుబంధును అమలుచేసిన ఘనత కెసిఆర్‌కు మాత్రమే దక్కిందని , కెసిఆర్‌కంటే ఎక్కువచేస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని రాష్ట్రప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఉద్యమకారుడి స్కైలాబ్ పరామర్శ

మలిదశ ఉద్యమకారుడు శనివారం రాత్రి స్కైలాబ్‌తల్లి మృతిచెందడంతో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం, ఎంపిపి పుట్టరాంరెడ్డి, మాజీవైస్ ఎంపిపి వెంకటయ్యగౌడ్, వ్యవసాయమార్కెట్ కమిటిచైర్మన్ సింగంవిజయ్‌గౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, సింగిల్‌విండోడైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, నాయకులు చల్లమధుసూదన్‌రెడ్డి, జంగిలినిరంజన్, గండికోటరాజు, ఈదులపల్లి శ్రీనివాస్, పోలేఅశోక్, జోగురవి పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సన్మాన కార్యక్రమం

ప్రజాపక్షం/కల్వకుర్తి : ఉప్పలచారిటబుల్‌ట్రస్టు చైర్మన్, మిషన్‌భగీరథ మాజీవైస్‌చైర్మన్ ఉప్పలవెంకటేష్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలుపొందిన నవీన్‌కుమార్‌రెడ్డికి ఆత్మీయసన్మానం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమం శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని జిల్లాప్రజాపరిషత్ సభ్యులు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, ఎంపిటిసిలకు సన్మానకార్యక్రమం ఉంటుందన్నారు.

8 నుండి సదరం క్యాంపులు

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : జూలై 8వతేదినుండి 29వతేదివరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డిఆర్‌డిఓ చిన్న ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరంక్యాంపులకు హాజరయ్యే దివ్యాంగులు మీసేవకేంద్రాలలో జూలై 2వతేదినుంచి స్లాట్‌బుకింగ్ చేసుకోవాలని సూచించారు. 8,15,29తేదిలలో శారీరక వికలాంగులకు 5,12తేదిలలో వినికిడిలోపం ఉన్నవారికి 10,22తేదిలలో కంటిచూపులోపం ఉన్నవారికి జిల్లా జనరల్ ఆస్పత్రిలో సదరంక్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11,25తేదిలలో మానసిక దివ్యాంగులకు మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రిలో సదరంక్యాంపులు ఉంటాయని తెలిపారు. స్లాట్‌బుకింగ్‌తేది ప్రకారం సంబంధిత మెడికల్‌రిపోర్టు, మూడుఫోటోలు , ఆధార్‌కార్డుజిరాక్సుతో రావాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/వెల్దండ : మండలపరిధిలోని అజిలాపూర్ గ్రామానికిచెందిన సిద్దగొని అంజమ్మ ఆదివారం మృతిచెందింది. విషయం తెలుసుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మిషన్‌భగీరథ మాజీవైస్‌చైర్మన్ ఉప్పలవెంకటేష్ రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్దగొని రమేష్‌గౌడ్ రూ.3వేలు, గునుగంటిగణేష్ రూ.1000, కాలే తిరుపతయ్య, రూ.1000, గునుగంటి మల్లేష్ రూ.1000, బన్నెశ్రీరాములు వెయ్యిచొప్పున ఆకుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా గ్రామపార్టీ నాయకులు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ బాధితకుటుంబాన్ని తమవంతు భవిష్యత్తులో సహాయసహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

సాగుచేసే రైతులకే రైతుభరోసా

ప్రజాపక్షం/వెల్దండ : సాగుచేసే రైతులకే రైతుభరోసాపథకాన్ని వర్తింపచేయాలని రైతులందరూ తమ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆదివారం మండలకేంద్రంలోని సింగిల్‌విండోచైర్మన్ జూపల్లిభాస్కరరావు, డిసిఓ రఘునందన్‌రావు అధ్యక్షతన రైతుభరోసా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు రైతుభరోసాపై తమ తమ అభిప్రాయాలను సమావేశంలో వెల్లడించారు. ఈసందర్భంగా 15ఎకరాలలోపు సాగుచేసే రైతులకు వారికే రైతుభరోసా వర్తింపచేయాలని, రైతుభరోసాకూడా సకాలంలో అందించే విధంగా కృషిచేయాలని కోరారు. ప్రభుత్వం ఐటిలుచెల్లించే రైతులకు రైతుభరోసా మెలికపెట్టడం సరికాదని కొందరు అభిప్రాయం వ్యక్తంచేశారు. గతప్రభుత్వం రైతుబంధుపేరుతో సకాలంలో రైతులకు పంటపెట్టుబడి ఇచ్చిందని, ఇప్పుడుమాత్రం పంటలగడువు ముగిసిన ఇంకా ఆలస్యంచేయడం ఏమిటని బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ప్రశ్నించారు. కార్యక్రమంలో చైర్మన్ భాస్కరరావు, వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, సంఘందైరెక్టర్లు మట్టవెంకటయ్యగౌడ్, వావిళ్లసంతోష, రైతులు, ఏఈఓలు సురేష్, అనిత పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు అప్పగింత

ప్రజాపక్షం/కల్వకుర్తి : కల్వకుర్తి పోలీస్‌స్టేషన్‌పరిధిలోపోయిన సెల్‌ఫోన్లు ఆదివారం ఐదు ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్‌ద్వారా గుర్తించి ఎస్ఐ మాధవరెడ్డి సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ హన్మంత్‌రెడ్డి, పిసి నజీర్, శ్రీను, చిరంజీవి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో కొత్త టెక్నాలజీ..!

పెండ్యాల, నిడుగొండ సబ్ స్టేషన్‌ల ఎంపిక బ్రేక్ డౌన్‌లను తగ్గించేందుకు టిజి ఎన్‌పిడిసిఎల్ శ్రీకారం అధ్యయనానికి ఒడిశాకు వెళ్లిన అధికారులు, సిబ్బంది

ప్రజాపక్షం / హైదరాబాద్ : విద్యుత్ శాఖ పరంగా టిజి ఎన్‌పిడిసిఎల్ కొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఎన్‌పిడిసిఎల్ పరిధిలోని అన్ని 33/11 కెవి సబ్ స్టేషన్లు, 33,11 కెవి ఫీడర్లును రియల్ టైం మానిటరింగ్ అండ్ కంట్రోలింగ్ టెక్నాలజీని తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ కొత్త టెక్నాలజీ వలన విద్యుత్ సబ్ స్టేషన్‌లో లోడ్ పవర్ ఫాక్టర్, ట్రిప్పింగ్స్‌లు, బ్రేక్ డౌన్ లు, ఎల్.సిలు ఇలా వాటికి జరిగిన పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు . ఈ కొత్త టెక్నాలజీ అమలు పరచడానికి పైలట్ ప్రాజెక్ట్ క్రింద నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ తెలంగాణ లిమిటెడ్ సంస్థ తాజాగా ఎస్‌సిఓపిఈ (SCOPE), ఎస్‌సి హెచ్‌ఎన్‌ఈఐడిఈఎర్ (SCHNEIDER) అనే కంపెనీలకు రెండు సబ్ స్టేషన్‌లు కేటాయించారు. మొదటిది వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం చిన్న పెండ్యాల కాగా రెండోది వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ సబ్ స్టేషన్లు ఇవ్వడం జరిగింది. కాగా జులై 5 వ తేదీ వరకు పూర్తి చేయాలనీ, వీరు ఇచ్చే సమాచారం అనుగుణంగా టెండర్లు పిలవడం జరుగుతుందని టిజి ఎన్‌పిడిసిఎల్ యాజమాన్యం తెలిపింది. ఈ రెండు సబ్ స్టేషన్ల పనితీరునుబట్టి టిజి ఎన్‌పిడిసిఎల్ మొత్తం టెక్నాలజీ అమలు పరుస్తున్నామని యాజమాన్యం పేర్కొంది . దీని వలన మానవ రహిత సబ్ స్టేషన్‌లుగా మార్చవచ్చునని తెలిపింది. కాగా ఈ కొత్త విధానాన్ని అధ్యయనం చేయడానికి టెక్నికల్ టీమ్‌ను తాజాగా నియమించారు. ఈ టెక్నికల్ టీంలో ఇంచార్జి డైరెక్టర్ వి. మోహన్ రావు, జి. శ్రీనివాస్, జిఎం / ఐటి కె. గౌతంరెడ్డి, జిఎం/ ఆపరేషన్, కె. అనిల్ కుమార్, డిఈ / ఐటి శ్రీకాంత్, ఏడిఈ / స్కాడాలు ఉన్నారు. కాగా వీరు ఒడిశాలో టాటా పవర్ వెస్ట్రన్ ఒడిశా డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌లో అవలంభిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేయడానికి జూన్ నెల 11 నుండి 12 వరకు వెళ్లి పలు అంశాలను తమ అధ్యయనం లో పరిశీలించారు. కాగా వీటిలో త్వరిత గతిన స్పందించి సమస్యలను పరిష్కరించడం ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాన్ని తగ్గించడం, తద్వారా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సరఫరా అందించే అవకాశం ఉంటుంది. ఈ అంతరాయ సమయం కూడా కనిష్టంగానే ఉంటుంది. మెరుగైన విద్యుత్ సరఫరాతో పాటు సరఫరాలో పర్యవేక్షణ అలాగే మెరుగైన సరఫరా, పర్యవేక్షణ ఫలితంగా పరికరాల జీవితకాలము పెరుగుతుంది. అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ ఆటోమేషన్ టెక్నాలజీలపై అధ్యయనం చేసుకునే ఛాన్స్ ఉంది. గ్రామీణ డిజిటల్ సబ్ స్టేషన్ స్థాయిని పెంచడంపై సాధ్యాసాధ్యాల అధ్యయనం చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. అలాగే విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కనిష్ట స్థాయికి తగ్గించి నిరంతర విద్యుత్ సరఫరా కొత్త టెక్నాలజీ అందిపుచ్చుకొని వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ఆహర్నిశలు కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.



న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకం ఆవిష్కరణ

ప్రజాపక్షం / హైదరాబాద్ : అడ్వకేట్ ఏపీ సురేష్ రచించిన న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ పుస్తకాన్ని సీనియర్ న్యాయవాది, లోక్‌సభ సభ్యులు రఘునందన్ రావు, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నర్సింహ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రఘునందన్ రావు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ పుస్తకం న్యాయవాదులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అభ్యాసానికి అవసరమైన విలువైన సమాచారాన్ని, జ్ఞానాన్ని అందజేస్తుందని తెలిపారు. ఈ కొత్త పుస్తకాన్ని సకాలంలో విడుదల చేసినందుకు భరత్ గోగియా, ఏపీ సురేష్‌లను అభినందిస్తున్నామన్నారు. కాగా ఈ పుస్తకానికి గోగియా లా ఏజెన్సీ ప్రచురించింది. హైదరాబాద్ ఫోరమ్ ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో కొత్త నేర చట్టాలపై రూపొందించిన ఈ పుస్తకాన్ని విడుదల చేశారు. కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్షియ అధినియం, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత తదితరాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టాలు నేటి (జూలై 1, 2024)నుండి అమల్లోకి వస్తున్నాయి. ఈ పుస్తకం కొత్త చట్టాల సమగ్ర విశ్లేషణను అందిస్తుంది. పాత క్రిమినల్ చట్టాలతో పోల్చుతూ విశ్లేషణాత్మకంగా ఈ పుస్తకం ఉంటుంది. ఇందులో ప్రతి నిబంధనపై, సంక్షిప్త వివరణాత్మక వ్యాఖ్యలతో పాటు కొత్త చట్టాల ద్వారా ప్రవేశపెట్టిన మార్పులను తెలియజేస్తుంది.

రూ. లక్షన్నర డ్రగ్స్ పట్టివేత..

సినిమా పక్కిలో చేజింగ్ చేసిన ఎస్‌టిఎఫ్..

ప్రజాపక్షం/హైదరాబాద్: ఉత్తరఖాండ్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠా గుట్టును ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్ సూపరింటెండెంట్ ప్రదీప్‌రావు బృందం రట్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కీసర మండలం రాంపల్లి గ్రామానికి చెందిన రిత్విక్ (25) అనే వ్యక్తి తరచు హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. ఉత్తరాఖాండ్ నుంచి డ్రగ్స్ (హాసిష్)ను రైలు మార్గం ద్వారా తీసుకువస్తున్నాడు. ఈ మేరకు స్టేట్ టాస్క్‌ఫోర్స్ సూపరింటెండెంట్ ప్రదీప్‌రావుకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్‌రెడ్డి ఎస్ఐలు నవనీత,వెంకటేశ్వర్ తో పాటు సిబ్బంది ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కాపు కాచారు. ఉత్తరఖాండ్ నుంచి ఢిల్లీకి వెళ్లి అక్కడి నుంచి రైలులో సికింద్రాబాద్‌కు చేరుకున్నాడు. అతన్ని గుర్తించిన అధికారులు పట్టుకునేందుకు ప్రయత్నించగా రిత్విక్ పారిపోయేందుకు యత్నించాడు. అయితే అధికారులు అతన్ని సినిమా పక్కిలో చేజింగ్ చేసి ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 80 గ్రాముల డ్రగ్స్ (హాసిష్) అనే రకం డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ విలువ దాదాపు రూ. లక్షన్నర ఉంటుందని ప్రదీప్‌రావు తెలిపారు. డ్రగ్సు పట్టుకున్న ఎస్‌టిఎఫ్ బృందాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు.

'ధన్వంతరి ఫౌండేషన్' కేసును సిఐడికి బదిలీ చేయాలి

బాధితుల సంఘం నేత గిరిప్రసాద్ శర్మ

ప్రజాపక్షం/హైదరాబాద్: ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టించుకొని బ్రాహ్మణులను మోసం చేసిన కమలాకర్ శర్మ కేసును సిసిఎస్ నుండి సిఐడికి బదిలీ చేసి సిట్ ఏర్పాటు చేయాలని ధన్వంతరి బాధితుల ఫోరం కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితులతో కలిసి ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కుంభకోణం కన్నా ఇది పెద్దదని సుమారు మూడు వేల మంది బాధితులు ఉన్నారని, దాదాపు రూ.వెయ్యి కోట్లు మోసం చేశారని ఆరోపించారు. ధన్వంతరి ఫౌండేషన్ లో పలువురు ఐఏఎస్ , ఐపీఎస్ , ఐఎఫ్ఎస్ లను డైరెక్టర్లుగా నియమించుకొని అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. ఇందులో ప్రవాస భారతీయులు, అలాగే హైదరాబాద్ విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు ప్రముఖ ప్రాంతాలలో నివసించే బ్రాహ్మణులు ధన్వంతరి ఫౌండేషన్ లో పెట్టుబడులు పెట్టారని తెలిపారు. అధిక వడ్డీ పేరుతో లక్ష నుంచి పది కోట్ల వరకు బాధితుల నుంచి దోచుకున్నారని తెలిపారు. ఈ డిపాజిట్ దారుల్లో చాలామంది 75 ఏళ్ల పైబడిన వారే ఉన్నారని పేర్కొన్నారు. ఇటీవల కోర్టు నుండి బెయిల్ పై బయటకి వచ్చిన కమలాకర్ శర్మ ... బ్రాహ్మణులను మోసం చేసి కూడగట్టుకున్న ఆస్తులను అమ్మడానికి యత్నిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం ధన్వంతరి బాధితులకు న్యాయం చేయాలని రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్, ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేసి ఐజీ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమలా శర్మ ఆస్తులను అమ్మకాలు జరగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నిందితుడి పాస్ పోర్ట్ , ఆస్తులు అకౌంట్లు అన్ని సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మంత్ర ముగ్ధం 'మన్యం వీరుడి' నృత్య రూపకం

ఆద్యంతం ప్రేక్షకులను కట్టి పడేసిన ప్రదర్శన

ప్రజాపక్షం/హైదరాబాద్ : 'మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు' భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులలో మహోన్నత వ్యక్తి. ఆ మహనీయుడి జీవిత కథను ప్రఖ్యాత నర్తకి, పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ దర్శకత్వం వహించిన నృత్యరూపకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నృత్య రూపకాన్ని శతాబ్ది వార్షికోత్సవ వేడుకలలో భాగంగా డ్యాన్స్ థియేటర్ ప్రొడక్షన్ నిర్మాణంలో భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శంకరానంద కళాక్షేత్ర ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో ప్రదర్శించారు. ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య అద్భుత ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. భారతదేశ గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఒకరు. ఆ మహోన్నత వ్యక్తి ధైర్యసాహసాలు, స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని, భరత మాత పట్ల సాటిలేని ప్రేమను సజీవంగా తీసుకువచ్చే ఒక ప్రయత్నమే ఇది. ఈ సందర్భంగా ఆనంద శంకర్ జయంత్ మాట్లాడుతూ పుట్టుకతో తమిళుడిని, కానీ ఆత్మతో తెలుగు వాడినని అన్నారు. తెలుగు వాగ్గేయకారులు త్యాగరాజు, భక్త రామదాసు, అన్నమయ్య, ఆధునిక కవులు దేవుళ్లపల్లి కృష్ణ శాస్త్రి, రాయప్రోలు సుబ్బారావు, వేంకట పార్వతీశం కవులు తదితరుల స్ఫూర్తితో నా కొరియోగ్రఫీలు ఎన్నో ఉన్నాయన్నారు. తాజాగా స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు కథను మీ ముందుకు తెచ్చానన్నారు. శంకరానంద కళాక్షేత్ర బృందంలోని 21 మంది నృత్యకారులు, అతిథి కళాకారులు మిథున్ శ్యామ్, సురేందర్ నాథ్, హైదరాబాద్, బెంగుళూరుకు చెందిన యువ నృత్యకారులతో అద్భుతమైన నృత్య నిర్మాణంలో సీతారామరాజు ఉత్తేజకరమైన దేశభక్తిని సజీవంగా తీసుకువచ్చామన్నారు. మార్షల్ ఆర్ట్స్ , ఉత్కంఠభరితమైన పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో కూడిన అద్భుతమైన కొరియోగ్రఫీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. 45 నిమిషాల ఈ ప్రదర్శనలో ముగింపులో స్టాండింగ్ ఓవేషన్ ప్రేక్షకులను ఎంతగా మంత్ర ముగ్ధులను చేసిందో అర్థం చేసుకోవచ్చు. స్వాతంత్ర్య సమర యోధుల కథలను యువతకు చేరవేయాలంటే ఇలాంటి నృత్య ప్రదర్శనల అవసరం ఎంతో ఉంది. ప్రఖ్యాత నర్తకి పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ నృత్యరూపకం విలక్షణమైనది. శ్వేతా ప్రసాద్, ఐవీ రేణుకాప్రసాద్ అందించిన సంగీతం ఆకట్టుకుంది. వెంకట్ గాడేపల్లి తెలుగు కవిత్వం, జయంత్ ద్వారకానాథ్ ఆంగ్ల కథనం, సూర్యారావు లైట్లు, గుంజన్ అష్టపుత్రే డిజిటల్ డిజైన్ అద్భుతంగా కుదిరాయి. బెంగుళూరుకు చెందిన భరతనాట్య నర్తకుడు మిథున్ శ్యామ్, అల్లూరి సీతారామరాజుగా, కూచిపూడి నృత్యకారుడు సురేందర్ నాథ్ బ్రిటిష్ కెప్టెన్‌గా తమ పాత్రలలో జీవించారు. 'మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు' ఈ కథను పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తప్పక చూడాలని అతిథులు డాక్టర్ మమ్మిడి హరికృష్ణ, రమా భరద్వాజ తదితరులు కోరారు.

క్యాడర్‌ను కాపాడుకునేందుకే ...

ప్రజాపక్షం / పెబ్బేరు : వనపర్తి నియోజకవర్గంలో, మండల కేంద్రంలో, గ్రామాలలో పార్టీలు మారుతున్న భారత రాష్ట్ర సమితి క్యాడర్‌ను కాపాడుకునేందుకే భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో ఫోటోసెషన్లు ఏర్పాటు చేసి పార్టీ ఫిరాయింపులు చేయకుండా క్యాడర్‌ను కాపాడుకుంటున్నారు. వారం రోజుల క్రితం వనపర్తి నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మన్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు అందర్ని తీసుకెళ్లి ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఉన్న మాజీ ముఖ్యమంత్రితో కల్పించి కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసానిచ్చిన పరిస్థితులు వనపర్తి నియోజకవర్గంలో నెలకొని ఉన్నాయి.

ప్రమాద బాధితునికి పరామర్శ

ప్రజాపక్షం / కొత్తకోట : కొత్తకోట మున్సిపాల్టీ కేంద్రానికి చెందిన సందకొండన్న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బాధితున్ని ఉమ్మడి జిల్లా సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్లతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎద్దుల నాగేష్ , కొత్తకోట మాజీ వార్డు సభ్యులు సింధు వెంకటేష్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వరరెడ్డి, వహిద్ తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

ప్రజాపక్షం / పెబ్బేరు : కొత్తకోట పట్టణంలోని శిశు మందిర్ కాలనీ వద్ద మేకలపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. దాడిలో ఆరు మేకలు మృతి చెందాయి. ఆదివారం కావడంతో తెచ్చిన మేకలపైన కుక్కలు దాడి చేసినట్లు యాజమాని కటిక ఖాజా తెలిపారు. మేకలపై దాడి పట్ల పలువురు కాలనీవాసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో కుక్కల స్వైర విహారం పెరిగిందని చెబుతున్నారు. దాడిలో చనిపోయిన మేకల విలువ రూ. 80వేలు ఉంటుందని ఖాజా తెలిపారు. జరిగిన నష్టానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరారు.

అడవిని తలపిస్తున్న రోడ్డు

మురుగుతో నిండిన డ్రైనేజీ

ప్రజాపక్షం/కొత్తకోట : కొత్తకోట మున్సిపల్ కేంద్రం 11వ వార్డులోని శాంతి నగర్ కాలనీలో రోడ్ల చుట్టూ ముళ్ల కంపలతో అడవిని తలపిస్తోందని కాలనీ వాసులు వాపోతున్నారు. దీనికి తోడు డ్రైనేజీ మురుగుతో నిండి దుర్వాసన వెదజల్లుతుండటంతో రోగాల భారిన పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. అసలే వర్షకాలం కావడంతో రోడ్డు బురద మయం కావడంతో పాటు విష సర్పాలు తిరుగుగతుండటంతో బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాన్‌గల్ ఎస్ఐగా కళ్యాణ్‌రావు

ప్రజాపక్షం / పాన్‌గల్ : పాన్‌గల్ మండల నూతన ఎస్ఐగా కళ్యాణ్‌రావు ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ వేణు వనపర్తి సిసిఎస్‌కు బదిలీపై వెళ్లడంతో నాగర్‌కర్నూల్ ఎస్‌బీ ఎస్ఐగా ఉన్న కళ్యాణ్‌రావు బదిలీపై పాన్‌గల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ కళ్యాణ్ రావు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

గౌడ, విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ప్రజాపక్షం / మహబూబ్‌నగర్ ప్రతినిధి : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ కన్వెన్షన్ హాల్‌లో గౌడ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి , ఇంటర్మీడియట్ , ఐఐఐటి, నీట్‌లో ప్రతిభ సాధించిన గౌడ విద్యార్థులకు మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రశంసా పత్రం, నగదు బహుమతులను ఇచ్చి సన్మానించారు. అదే విధంగా పదోన్నతి పొందిన ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ , గ్రేట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తూర్ వెంకటస్వామిగౌడ్ , సాయిలుగౌడ్ , రాష్ట్ర గౌడ హాస్టల్ అధ్యక్షులు చక్రవర్తి గౌడ్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద

ప్రజాపక్షం
మహానగరి
మేడ్చల్ మల్కాజ్‌గిరి — వికారాబాద్
హైదరాబాద్ | సోమవారం | 01 జులై, 2024

బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో కార్పొరేటర్ శ్రవణ్

ప్రజాపక్షం/మల్కాజిగిరి: ఆర్థికంగా వెనుక బడిన బ్రాహ్మణ కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వ పరంగా సహకారం లభించేందుకు తన వంతుగా కృషి చేస్తానని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. తెలంగాణా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సేవా సంఘం గత కొన్నేళ్లుగా పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఫీజులు కట్టటం, అవసరమైన వారికి నిత్యావసర వస్తువులను అందించటం, వైద్య సాయం చేయటం అభినందనీయమని, ఆర్థికంగా బలంగా ఉన్న వారు తమ సామజిక వర్గానికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్, వై. శ్రీనివాస్, వక్కలంక శ్రీనివాస్, రామకృష్ణ, నాగరాజ్, వాణి, మల్లాది చంద్రమౌళి, బి.టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన అధికారికి సన్మానం

ప్రజాపక్షం/నాగారం: నాగారం మున్సిపాలిటీ జలమండలి డిజిఎం నాగరాజు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా నాగారం మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్ నాయకులు,అధికారులతో కలసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం శ్రీనివాస్‌రెడ్డి, సిజిఎం అమరేందర్‌రెడ్డి,యూనియన్ లీడర్ సతీష్‌చంద్ర,మేనేజర్ సతీష్, నాయకులు అన్నంరాజు శ్రీనివాస్, ఉద్యోగులు,మున్సిపాలిటీ జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాపక్షం/నాగారం: వార్డులోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్ అన్నారు.ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు శ్రీనివాస్ నగర్ కాలనీ ఫేస్3లో ఐదు లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలుకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షులు రమణరావు, కుమార్‌చారి, మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్‌గౌడ్, కాలనీ ప్రతినిధులు అశోక్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, మురళి, రమేష్, ఎల్లయ్య, సుమంత్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

భవానీనగర్‌లో త్వరలో సిసి రోడ్లు

కార్పొరేటర్ మేకల సునీత

ప్రజాపక్షం/మల్కాజిగిరి: భవానినగర్‌లో త్వరలోనే సిసి రోడ్లు వేయిస్తానని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత తెలిపారు. ఆదివారం డివిజన్‌లోని సాయి నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న అండర్ డ్రైనేజి పనులను బిఆర్ఎస్‌కు చెందిన రాము యాదవ్, బైరు అనీల్, మల్లేష్ యాదవ్, కిట్టు, నాగేష్ గౌడ్, నర్సింగ్ రావు, తదితరులతో కల్సి పరిశీలించారు. కార్పొరేటర్ సాయినగర్, భవానినగర్ ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాపక్షం/మల్కాజిగిరి: యువత విద్యతో పాటు క్రీడా రంగంలోనూ ప్రావీణ్యత సాధించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. మల్కాజిగిరిలోని గౌతంనగర్ డివిజన్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్‌యాదవ్‌తో కల్సి యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ చేసారు. శ్రీలీలా, శ్రీరామ్, లక్ష్మణ్, బిఆర్ఎస్‌కు చెందిన రాము యాదవ్, బైరు అనీల్, మల్లేష్ యాదవ్, కిట్టు, నాగేష్ గౌడ్, నర్సింగ్ రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామాజిక మార్గదర్శ సత్యసాయి

ప్రజాపక్షం / కొడంగల్: ఆధ్మాతిక ప్రపంచంలో ఆదర్శంగా ఉన్న శ్రీ సత్యసాయి సమాజంలోని మానవులకు సేవలందించి సామాజిక మార్గదర్శిగా పేరుగాంచారని కొడంగల్ సత్యసాయి సేవ భజన మండలి సభ్యులు అన్నారు. ఆదివారం ఈ సంఘం ఆద్వర్యంలో పట్టణ కేంద్రంలోని అభయాంజనేయ స్వామి సన్నిదిలోని అక్షర స్కూల్ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. 125 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 35 మందికి ఆపరేషన్‌లు అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఆపరేషన్ ఉన్న వారికి హైద్రాబాద్‌లోని నానాక్‌రామ్‌గూడ శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ రోగులకు ఉచితంగా బస్సు సౌకర్యం, బోజన సౌకర్యం కల్పించారు. సేవ సమితి సభ్యులు డాక్టర్‌లను ఘనంగా సన్మానించారు. డాక్టర్ సహత్, బాలరాజు, విజయ్‌కుమార్, ఉమారాణి, నందిని, మన్‌ప్రిత్, మహబుబ్‌నగర్ యూత్ కోఆర్డినేటర్ వెంకట్రాములు, సేవ భజన మండలి కన్వీనర్ దశరథ్, శ్రీనివాస్‌యాదవ్, బ్రహ్మం, మల్లప్ప, రేగడిమైలారం ఎం. కృష్ణయ్య, నర్సయ్య, లక్ష్మయ్య, కృష్ణ, సాయి, వీరేషం, ఆంజనేయులు, రమేష్, మాదురి, విజయలక్ష్మి , శైలజలతో పాటు తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :వికారాబాద్ జిల్లా కేంద్రంలోని 2006 2009 శ్రీ సరస్వతి విద్యాలయ డిగ్రీ కళాశాల వికారాబాద్ బ్యాచ్ కి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఒకరి గురించి ఒకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించి గౌరవించారు. నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. 2006 2009 బ్యాచ్ కు చెందిన తమ తోటి వారికి ఎవరికైనా ఏ ఆపద గాని ఏమైనా ఇబ్బంది అయినా అందరం కలిసికట్టుగా వారిని ఆదుకోవడానికి కృషి చేద్దామని పలువురు సూచించారు. ఇంతమంది ఒకచోట చేరడం గొప్ప విషయమని అన్నారు. మన ఫ్రండ్స్ లో ఎవరికి ఆపద వచ్చినా అందరూ కలిసిమెలిసిగా ఉండి వారిని ఆదుకోవడానికి ముందుకు వస్తామని పలువురు పేర్కొన్నారు. ఎన్నో రోజుల తరువాత కలుసుకున్న సందర్భంగా వారి వారి భావాలను వ్యక్త పరుచుకున్నారు. ఇలాగే అప్పుడప్పుడు కలకాలం కలుసుకుంటూ ఉండాలని కోరుకున్నారు. అప్పటి కళాశాల ప్రిన్సిపల్ కనకదుర్గ మేడం నుశాలువతో పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్య బుద్ధులు నేర్పించిన లెక్చరర్లు చైతన్య, దేవ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

చెరువు బఫర్ జోన్‌లో శ్మశాన వాటిక నిర్మాణం

నిర్ధారించిన ఇరిగేషన్ విభాగ అధికారులు

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: దమ్మాయిగూడ పురపాలక సంఘ పరిధిలోని నాసిమ్ చెరువు బఫర్ జోన్‌లో స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నారని నీటి పారుదల శాఖాధికారులు నిర్ధారించారు. బఫర్ జోన్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా జరుగుతున్న ఈ నిర్మాణాన్ని కూల్చి వేస్తామని స్పష్టం చేసారు. వివరాల్లోకి వెళితే, నాసిమ్ చెరువు బఫర్ జోన్ ప్రాంతంలో కొంత మంది నిర్మాణ వ్యర్థాలతో పూడ్చి వేస్తూ స్మశాన వాటిక పనులు చేపడుతున్నారంటూ స్థానికుల ఫిర్యాదు మేరకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి వీటిని సమగ్రంగా పరిశీలించి అక్రమ నిర్మాణాలను నిలిపి వేయాలని ఆదేశించారు. దీంతో నీటి పారుదల శాఖకు చెందిన డివిజనల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, ఏఇ ప్రశాంత్, రెవెన్యూ ఇనస్పెక్టర్ కిషోర్‌లు ఈ ప్రాంతాన్ని సందర్శించి చెరువు బఫర్ జోన్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణమేనని నిర్ధారించిదమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, కీసర తహసీల్దార్, కీసర ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌లకు నివేదిక సమర్పించామని నీటి పారుదల శాఖ డిఈ శ్రీనివాస్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చెరువు ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని తెలిపారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు పోలీసు శాఖతో కల్సి ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తామని ఆయన తెలిపారు.

నీట్ లీకేజీకి నిరసనగా నేడు రాజ్‌భవన్ ముట్టడి పోస్టర్ల విడుదల

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: నీట్ ప్రవేశ పరీక్ష లీకేజి అంశంపై చర్చించేందుకు రాష్ట్ర గవర్నర్ అనుమతించక పోవటాన్ని నిరసిస్తూ జూలై 1న రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించి ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా నేతలు ఆదివారం ఈసిఐఎల్‌లో పోస్టర్లను విడుదల చేసారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, గిరిబాబు, శేఖర్, స్వప్న, వెంకట్, శ్రీను, ఆనంద్, వినోద్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లక్షలాది మంది విద్యార్థులు వైద్య కోర్సు ప్రవేశాల కోసం హాజరైన నీట్ పరీక్ష లీకేజి అంశం దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోలేక పోయిందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపడుతున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ అంశంపై తెలంగాణా గవర్నర్‌ను కల్సి సమస్యను విన్నవించేందుకు అనుమతి కోరినా నిరాకరించారని, దీనికి నిరసనగా రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరవ్వాలన్నారు.

వదిలేసిన ఆర్‌టిసి కాలనీ ప్రధాన రహదారి పనులు పూర్తి చేయించాలి

ప్రజాపక్షం/మల్కాజిగిరి: మౌలాలి డివిజన్‌లోని ఆరు మాసాల క్రితం సగంలోనే వదిలేసిన ఆర్టీసీ కాలనీ ప్రధాన రహదారి పనులను పూర్తయ్యేలా చూడాలని స్థానికులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కోరారు. మైనంపల్లి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రారంభించిన ఈ రహదారి పనులు ఇప్పటికీ పూర్తి చేయక పోవటం వల్ల తరచు ప్రమాదాలకు దారి తీస్తోంద ని, గుంతలుగా ఏర్పడి చిన్న పాటి వానలకు నీరు నిండి గుంతలు కనపడ క పోవటం వల్ల వాహనదార్లు కింద పడి గాయాలకు గురవుతున్నారన్నా రు. దీనికి స్పందించిన మాజీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి సత్వరమే రహదారి పనులను పూర్తి చేయాలని కోరారు. ఆర్టీసీ కాలనీకి చెందిన సుధాకర్, వినయ్‌గౌడ్, యాదగిరి, నర్సింగరావు, రిజ్వాన్, షౌకత్, బిలాల్ బాయ్, నిజాముద్దీన్, నారాయణ, వెంకటేశ్వర్లు, రాజేష్, హరీష్, కృష్ణ, సోమయ్య, బాలమణి, పోతుల వినోద యాదవ్, సతీష్‌కుమార్, చుంకు శ్రీనివాస్ తదితరులు మాజీ ఎమ్మెల్యేను కల్సిన వారిలో ఉన్నారు.

విజ్ఞానపు గని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విజయవంతంగా 280వ వారం జ్ఞానమా

అంబేద్కర్ ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం

అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య

ప్రజాపక్షం/బోడుప్పల్:అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 280 ఆదివారాలుగా బోడుప్పల్లో విజయవంతంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ప్రొఫసర్, అడ్వకేట్ ముత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫసర్ ముత్తయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అంటే విజ్ఞానపు గని అని, ఒక దళిత కుటుంబంలో పుట్టి ప్రపంచ మేటి విజ్ఞాన వేత్తగా పేరు సంపాదించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ దృష్టిలో సమయం అంటే విజ్ఞానమని మన సమయాన్ని జ్ఞానాన్ని పొందడానికి వినియోగించినప్పుడే అన్ని రంగాల్లో సంపూర్ణమైన విజ్ఞానం కలిగి అప్పుడే విజయం సాధిస్తామని అన్నారు. అదేవిధంగా 280 వారాలుగా జ్ఞానమల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలను నేటి తరానికి పరిచయం చేస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షుడు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని ప్రొఫసర్ ముత్తయ్య అన్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు విజ్ఞానాన్ని అందిస్తూ పేరు ప్రఖ్యాతలు పొందిన ప్రొఫసర్ ముత్తయ్య ముఖ్య అతిథిగా రావడం సంతోషమని అలాంటి మేధావుల సలహాలు సూచనలతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణసమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, చంద్రయ్య, వడ్డే ఎల్లన్న, కొమ్ము నరేష్, నత్తి విజయ్, కుమార్, కమగల బాబు, చిల్ల అంజయ్య, గరుగుల యాకయ్య, ఏ రాజేష్, బండారి సాయి,యేసు రాజు ,వెస్ట్ గోదావరి జిల్లా శ్రీనివాస్, శేఖర్,రాజు,ఒంగోలుదళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి

కక్షపూరిత రాజకీయాలు తగవు :ఎంపి ఈటల రాజేందర్

పీర్జాదిగూడ కౌన్సిల్ సమావేశనికి హాజరు కావలసిందిగా ఆహ్వానించిన మేయర్

ప్రజాపక్షం/బోడుప్పల్: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమొక్కను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నగర పరిధిలో పెండింగ్లో ఉన్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పురోగతిని వారికి వివరించారు. పీర్జాదిగూడ నుండి పర్వతాపూర్ వరకు సుమారు రూ.26కోట్ల హెచ్ఎండిఎ నిధులతో నిర్మిస్తున్న 4 లైన్ రోడ్డు విస్తరణ పనులను గత ప్రభుత్వంలో ప్రారంభమై కొంత వరకు పనులు జరిగినప్పటికీ ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో నిధులు విడుదల చేయక పోవడం, పనుల్లో జాప్యం జరుగుతుండటంతో ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో భారీ వర్షాల కారణంగా నగరాన్ని వరదలు ముంచేత్తడంతో శాశ్వత పరిష్కారంలో భాగంగా ఎస్ఎన్‌డిపి నిధులు సుమారు రూ.110 కోట్లను పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్ట్రాం వాటర్ డ్రైన్ కొరకు నిధులు మంజూరు చేసినప్పటికీ నిధులు కొరత, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు మధ్యలోనే నిలిచిపోయాయని గుర్తుచేశారు.నగర ప్రజలకు దాహర్తిని తీర్చాలనే లక్ష్యంతో గత కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం మిషన్ భగీరథ ఫేస్2 లో భాగంగా గతంలో ఉన్న 40 లక్షల లీటర్ల నీటి నిల్వకు అదనంగా 90 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థం కలిగిన రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ లు నిర్మించి ప్రారంభించినప్పటికి ఇప్పటికి వాటిని వినియోగంలోకి తీసుకురాలేక పోవడంతో ప్రజలు తీవ్ర నీటి ఇబ్బందులకు ఎదురుకోవలసి వస్తుందని వివరిచడంతో హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్‌బి సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్ లో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించి పెండింగ్ పనులు ప్రారంభించవలసిందిగా సూచించారు. అనంతరం పీర్జాదిగూడ నగర పాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశానికి రావలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాగారం చైర్మన్ చంద్రారెడ్డి, కార్పొరేటర్లు బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, మధుసూధన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, నాయకులు బండారి రవీందర్, లేతాకుల రఘుపతి రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్,జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం 10 మంది నిందితుల అరెస్టు

ప్రజాపక్షం/మల్కాజిగిరి: నగరంలో తీవ్రసంచలనం సృష్టించిన మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం కేసులో పది మంది నిందితులను నేరేడ్‌మెట్ పోలీసులు అరెస్టు చేసారు. వీరిపై కిడ్నాప్, అత్యాచారం కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నేరేడ్‌మెట్‌లోని వినాయక్‌నగర్ ప్రాంతానికి చెందిన కార్ డ్రైవర్ చక్కోర్ నరేష్ (26), విజయ్ యుమార్ (23) , బాలాజి (23), కృష్ణ(22), కిరణ్ కుమార్(26), అజయ్(23), జేమ్స్ జేవియర్ (24), ఇంజమూరి మధు(30), దీపక్ (25), హత్యా నాయక్(25)లు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. వీరి నుండి ఒక ఆటో, రెండు ద్వి చక్రవాహనాలు, ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. వీరిలో ఏడుగురి నిందితులూ పాత నేరస్తులే అని పోలీసులు తెలిపారు. భర్త చని పోగా జీవనోపాధి నిమిత్తం నగరానికి తన 14ఏళ్ల కుమార్తెతో పాటు వచ్చిన ఓ మహిళ కాచిగూడలో ఉంటూ ఇళ్లల్లో పాచి పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తోంది. నాలుగవ తరగతి వరకే చదివి మానేసి ఇంట్లోనే ఉంటున్న బాధితురాలికి నరేష్, విజయ్‌కుమార్‌లు ఫోన్ ద్వారా పరిచయమయ్యారు. గంజాయికి బానిసలైన వారు నెమ్మదిగా మాయమాటలతో మరింత దగ్గరై తల్లి ఇంట్లో లేని సమయంలో ఆ బాలికను తమ నివాస ప్రాంతమైన వినాయక్‌నగర్‌కు తీసుకొని వచ్చారు. బాలికను తమ స్నేహితులైన సహ నిందితులకూ పరిచయం చేశారు. అప్పటికే గంజాయికి బానిసలైన నిందితులు బాలికకు సైతం కూల్ డ్రింక్‌లో గంజాయి కలిపి తాగించి వినాయక్‌నగర్‌లోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి పలు సార్లు అత్యాచారం చేసారని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో బాధితురాలు ఐదు మాసాల గర్భవతి అవటంతో అనుమానం ఏర్పడిన తల్లి విషయం తెల్సుకొని పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసిందన్నారు.

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు జిల్లా నుంచి 21 మంది ఎంపిక

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జరిగిన ఎంపిక పోటీల్లో మేడ్చల్ జిల్లా నుండి 21 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి గోపాల్ తెలిపారు. వీరిలో 13 మంది బాలురు, 8 మంది బాలికలు ఉన్నారని ఆయన తెలిపారు. జూల్ 11న రాష్ట్ర స్థాయి పోటీలకు వీరు హాజరు కానున్నారన్నారు.

తాండూరులో దంచి కొట్టిన వాన

నీట మునిగిన పలు కాలనీలు

రోడ్లపై పారుతున్న వరదనీరు

ప్రజాపక్షం/తాండూరు :వికారాబాద్ జిల్లా తాండూరులో వర్షం దంచి కొట్టింది. వాతవరణ శాఖ వికారాబాద్ జిల్లాకు ఎల్లో అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాండూరులో ఆదివారం సాయంత్రం ఉన్నట్లుండి భారి వర్షం కురిసింది. కురిసిన భారి వర్షానికి తాండూరు పట్టణంలోని పలు కాలనీలు తడిసి ముద్దాయి. మరో పక్క తాండూరు వర్షం దాటికి అతులాకుతలం చేసింది. తాండూరు పట్టణంలో మురుగు కాలువలు పొంగి పోర్లడంతో వరద నీరు రోడ్డుపై ఏరులై పారింది. వరద నీటితో పట్టణంలోని పలు కాలనీలు నీట మునిగాయి. రోడ్డుపై మోకాల బంటు నీరు వచ్చి చేరడంతో రోడ్లని గోదారులుగా మారాయి. దీంతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. పట్టణంలోని భద్రేశ్వర చౌరస్తా, గాంధీచౌక్, నేహ్రూగంజ్, సాయిపూ, మల్‌రెడ్డి పల్లి, పాత తాండూరులోని పలు ప్రధాన రహదారులపై వరధ నీరు ఉధృతంగా ప్రవహించి రాకపోకలకు నలిచిపోయ్యాయి. మరో వైపు పట్టణంలోని శాంతినగర్, సాయిపూర్, మల్‌రెడ్డిపల్లి, గ్రీన్‌టి,ఆదర్శనగర్, తులసినగర్, పాతకుంట ప్రాంతాలలో వరదనీటితో జలమయమైంది. ఇళ్ళలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో పక్క 20రోజుల తరువాతం భారి వర్షం కురువడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి వారం ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజావాణి

ప్రజాపక్షం/తాండూరు: తాండూరు ఆర్డిఒ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డిఒ శ్రీనివాస్‌రావు తెలిపారు. ప్రతి సోమవారం తాండూరులోని ఆర్డిఒ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకుని ఫిర్యాదులు అందించుకోవచ్చనని చెప్పారు. మండల స్థాయిలో అన్ని మండల లో ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ప్రతి సోమవారం ఆర్డిఒ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి డివిజన్ స్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు. ప్రజావాణికి హజరు కాని అధికారులపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు తాండూరులో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

తాండూరు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను లబ్ది దారులకు అందజేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఏ బుయ్యాని మనోహర్‌రెడ్డి హజరవుతారని తెలిపారు.

సిసి రోడ్డు పనుల పరిశీలన

బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

ప్రజాపక్షం/దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ 23వ వార్డులోని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సహకారంతో ఇటీవల నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును స్థానిక కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్ తో కలిసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం కాలనీ సభ్యులు ఏర్పాటు చేసిన విందు భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాల క్రిష్ణ, నాయకులు నరసింహ, ఫాసి ఉద్దీన్, రాజు గౌడ్, ఉస్మాన్, విఠల్, మహేష్, సందీప్, శ్రీనివాస్, రాజేష్, రమేష్, మల్లేష్, శ్రీశైలం, రవి, మాదాస్ ఆదిత్య, మారుతి, భారత్, అతీఫ్, శ్రవణ్, మాన్విత్, మధు, మరియు స్థానిక నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడ

ఆదర్శప్రాయమైన విజయం

టీమ్ ఇండియాకు ప్రధాని మోదీ ఫోన్

న్యూఢిల్లీ : టీ20 వరల్ కప్‌లో విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుపై ప్రశంసల జల్లు కురుస్తోంది. సమష్టిగా రాణించి విశ్వ వేదికపై దేశ కీర్తిపతాకాన్ని ఎగురవేసిన ఆటగాళ్లకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సినీ, రాజకీయ, క్రీడా, వ్యాపార ప్రముఖుల నుంచి సామాన్యుల వరకు టీమ్‌ఇండియా కృషిని కీర్తిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రికెట్ జట్టును అభినందించిన వారిలో ఉన్నారు. స్వయంగా ఫోన్‌లో మాట్లాడి మరీ ఆయన తన ఆనందాన్ని ప్లేయర్లతో పంచుకోవడం విశేషం. 'భారత క్రికెట్ జట్టుతో మాట్లాడి, టి20 ప్రపంచ కప్‌లో వారి ఆదర్శప్రాయమైన విజయాన్ని అభినందించాను. టోర్నీ అంతటా వారు అద్భుతమైన నైపుణ్యం, స్ఫూర్తి ప్రదర్శించారు. ప్రతీ క్రీడాకారుడి నిబద్ధత అందరిలో ప్రేరణ నింపుతుంది' అంటూ జట్టు సభ్యులతో మాట్లాడిన అనంతరం మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రోహిత్ శర్మతో స్వయంగా మాట్లాడిన మోదీ.. ఆయన కెప్టెన్సీని కొనియాడారు. తుది మ్యాచ్‌లో అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలకంగా మారిన కోహ్లీ పాత్రను సైతం ఆయన అభినందించారు. మరోవైపు దాదాపు రెండున్న రేళ్లుగా జట్టు కోచ్ బాధ్యతలు నిర్వహిస్తున్న ద్రవిడ్ కృషిని సైతం మెచ్చుకున్నారు. భారత క్రికెట్‌కు చేసిన సేవలకుగానూ ఆయనకు ధన్యవాదాలూ తెలిపారు. ఫైనల్ ఓవర్‌లో అద్భుతమైన ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్య, చరిత్రలో నిలిచిపోయే క్యాచ్‌తో విజయాన్ని ఖాయం చేసిన సూర్యకుమార్ యాదవ్‌ను సైతం ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ద్రవిడ్, రోహిత్ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

మీ కెప్టెన్సీతో కొత్త దిశ..

'మీది అద్భుతమైన వ్యక్తిత్వం. మీ దూకుడు మనస్తత్వం, బ్యాటింగ్, కెప్టెన్సీ భా రత జట్టుకు కొత్త దిశను అందించాయి. మీ టీ20 కెరీర్ అందరికీ గుర్తుండిపోతుంది. మీతో మాట్లాడి నందుకు ఆనందంగా ఉంది' రోహిత్‌తో మోదీ సంభాషణ ప్రేరణనిస్తూనే ఉంటారు..'మీతో మాట్లాడుతున్నందుకు సంతోషం. ఫైనల్స్‌లో ఇన్నింగ్స్‌లా, మీరు భారత బ్యాటింగ్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. మీరు అన్ని ఫార్మాట్లలో మెరిశారు. టి 20 క్రికెట్ మిమ్మల్ని మిస్సవుతుంది. కానీ, కొత్త తరం ఆటగాళ్లకు మీరు ప్రేరణనిస్తూనే ఉంటారని నేను విశ్వసిస్తున్నాను''

కోహ్లీతో ప్రధాని విజయాన్ని తీర్చిదిద్దిన ద్రవిడ్..

'రాహుల్ ద్రవిడ్ అద్భుతమైన కోచింగ్ ప్రయాణం భారత క్రికెట్‌ను విజయ తీరాలకు చేర్చింది. ఆయన అచంచలమైన అంకితభావం, వ్యూహాత్మక ప్రణాళికలు, సరైన ప్రతిభను గుర్తించడం వంటి అంశాలు మెరుగైన జట్టు కూర్పుకు ఎంతో దోహదం చేశాయి. టీమ్‌కు అందించిన సేవలు, రాబోయే తరాల్లో స్ఫూర్తి నింపినందుకు భారత్ ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతోంది. ప్రపంచ కప్ గెలుపొందిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు'' రాహుల్ ద్రవి డ్‌పై మోదీ.

రోహిత్, విరాట్ బాటలో జడేజా

ఇంటర్నేషనల్ టీ20లకు గుడ్‌బై

క్రికెట్ అభిమానులకు వరుస షాకులిస్తూ రిటైర్మెంట్‌లు ప్రకటిస్తున్నారు టీమ్‌ఇండియా క్రికెటర్లు. ఇప్పటికే టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలకగా, తాజాగా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా తన రిటైర్మెంట్‌ను అనౌన్స్ చేశాడు. 'నేను మనస్ఫూర్తిగా అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలుకుతున్నాను. ఎల్లప్పుడూ నా దేశం కోసం నా శక్తిమేరకు అత్యుత్తమ పెర్ఫామెన్స్ చూపించా. ఇకపై ఇతర ఫార్మాట్‌లలో (వన్డేలు, టెస్టులు) కెరీర్‌ను కొనసాగిస్తాను. టీ20 ప్రపంచకప్‌ను గెలవాలన్న నా కోరిక నెరవేరింది. ఇది నా అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో ఓ ఉన్నతమైన శిఖరం. ఇన్నాళ్లు నాకు సపోర్ట్ చేసిన ఫ్యాన్స్‌కు ధన్యవాదాలు' అంటూ ట్రోఫీ పట్టుకున్న ఫొటోను పోస్ట్ చేశాడు. జడ్డూ ఇప్పటి వరకు 74 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 515 పరుగులు చేయడమే కాకుండా 54 వికెట్లు పడగొట్టాడు.

టీమ్‌ఇండియాకు రూ. 125 కోట్ల బహుమతి ప్రకటించిన బిసిసిఐ

టీ20 ప్రపంచ కప్ 2024ను సాధించిన భారత జట్టుకు బిసిసిఐ భారీ బహుమతిని ప్రకటించింది. రూ.125 కోట్ల నగదు బహుమతి ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు బిసిసిఐ కార్యదర్శి జై షా ఎక్స్ (ట్విటర్)లో ప్రకటన చేశారు. శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి రెండోసారి పొట్టికప్‌ను సొంతం చేసుకుంది. 2013 తర్వాత టీమ్‌ఇండియా ఐసిసి ట్రోఫీ నెగ్గడం ఇదే తొలిసారి. దీంతో పొట్టి కప్ నెగ్గిన భారత జట్టుకు బీసీసీఐ భారీ మొత్తాన్ని ప్రకటించింది. 'ఐసిసి పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024ను గెలిచినందుకుగాను టీమ్‌ఇండియాకు రూ.125 కోట్ల నగదు బహుమతిని ప్రకటించినందుకు నేను సంతోషిస్తున్నాను. టోర్నమెంట్ ఆసాంతం జట్టు అసాధారణమైన ప్రతిభ, సంకల్పం, క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అద్భుతమైన విజయం సాధించిన ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయక సిబ్బందికి అభినందనలు'' అని జై షా ఎక్స్‌లో పోస్టు పెట్టాడు.

రీల్

అర్జునుడిగా చరణ్, కృష్ణుడిగా మహేష్..

ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాల్లో అలాగే పాన్ ఇండియా వైడ్‌గా కూడా కల్కి 2898 ఎడి మ్యానియా ఏ రీతిలో నడుస్తుందో చూస్తున్నాం. అయితే ఈ సినిమా వచ్చాక దాదాపు అంతా మన పురాణాల కోసమే చర్చించుకుంటున్నారు. మెయిన్‌గా సోషల్ మీడియాలో యువత అంతా కల్కి మహాభారతం సీక్వెన్స్ ల కోసమే మాట్లాడుకుంటుండగా అందులో ఒకో పాత్ర ఒకొకరికి సెట్ అవుతుంది అని చెప్పుకుంటున్నారు.అలా కల్కిలో పవర్ఫుల్ పాత్రలు అర్జునిడిగా యంగ్ హీరో విజయ్ దేవరకొండ నటించగా ఈ రోల్ కి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా పర్ఫెక్ట్‌గా సెట్ అవుతాడు అని చరణ్ ఫ్యాన్స్ చెబుతున్నారు. ఇక అర్జునుడి రథ సారథిగా అయితే సూపర్ స్టార్ మహేష్ యూనానిమస్‌గా సెట్ అవుతారని అందులో డౌట్ లేదని మహేష్‌బాబు అభిమానులు మాత్రమే కాకుండా ఇతర అభిమానులు కూడా భావిస్తున్నారు. అయితే ఇవి కల్కిలో సాధ్యం అవుతాయి అవ్వవు అనేది పక్కన పెడితే మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ఉంది ఆ సినిమాకి మాత్రం సాధ్యం కావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అదే దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి డ్రీం ప్రాజెక్ట్ మహాభారతం ఈ సినిమా చేస్తానని జక్కన్న ఎప్పుడు నుంచో చెబుతుండగా ఈ సినిమాలో వారిని ఇలా చూడాలని అభిమానులు డిమాండ్, రిక్వెస్ట్ అన్నీ చేస్తున్నారు. మరి ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుంది అనేది ఇంకా ఆసక్తిగా మారింది. మరి చూడాలి జక్కన్న తన డ్రీం ప్రాజెక్ట్‌లో ఎవరెవరికి ఎలాంటి పాత్రలు ఇస్తారు అనేది.

విజయ్ ఆంటోని తుఫాన్ ట్రైలర్..

తమిళ హీరో విజయ్ ఆంటోని సినిమాలకు తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంటుంది. ఆయన నటించిన బిచ్చగాడు సినిమా ఇక్కడ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇక విభిన్నమైన కథలతో సినిమాలు చేసే విజయ్ ఆంటోనికి ఇక్కడ ఫాన్ ఫాలోయింగ్ కూడా ఉంది. ఈ క్రమంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రం తుఫాన్ పై మంచి బజ్ క్రియేట్ అయ్యింది. తాజాగా తుఫాన్ చిత్ర ట్రైలర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. పూర్తిగా యాక్షన్ ఎంటర్టైనర్ కథతో తెరకెక్కిన తుఫాన్ ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్ గా కనిపిస్తుంది. సినిమా కథకు సంబంధించి ట్రైలర్ లో ఆసక్తిని క్రియేట్ చేశారు. గతం గుర్తులేని వ్యక్తిగా విజయ్ ఆంటోని ఈ సినిమాలో నటిస్తున్నట్లుగా ఇందులో కనిపించారు. ఇక విజయ్ ఆంటోని కొత్త లుక్ లో చాలా అట్రాక్టివ్ గా కనిపిస్తున్నాడు. విజయ్ మిల్టన్ డైరెక్ట్ చేస్తున్న తుఫాన్ మూవీలో సత్యరాజ్, మేఘ ఆకాష్, డాలి ధనంజయ, మురళీ శర్మ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను జూలైలో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

ఓటిటిలో కాజల్ అగర్వాల్ సినిమా

సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ మెయిన్ లీడ్ లో నటించిన లేటెస్ట్ చిత్రం సత్యభామ కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని సుమన్ చిక్కాల దర్శకత్వం వహించగా ఈ చిత్రం రీసెంట్ గానే థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది. అయితే ఈ చిత్రం కాజల్ కెరీర్ లో బెంచ్ మార్క్ చిత్రం 60వ సినిమాగా రాగా ఇది అనుకున్న రేంజ్ లో రెస్పాన్స్ ని అందుకోలేదు కానీ ఓటిటి లో మాత్రం సాలిడ్ రెస్పాన్స్ ని అందుకున్నట్టుగా తెలుస్తుంది. జస్ట్ రీసెంట్ గానే సినిమా ఓటిటిలో ఎంట్రీ ఇచ్చింది. ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి రాగా ఈ చిత్రం ఇందులో అదరగొడుతుంది. తెలుగులో నెంబర్ 1 స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతుండగా ఓవరాల్ ఇండియా వైడ్ గా నెంబర్ 2 లో ట్రెండ్ అవుతుంది. దీనితో ఓటిటిలో మాత్రం కాజల్ సినిమాకి మంచి రెస్పాన్స్ నే దక్కింది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించగా శశి కిరణ్ తిక్క, బాబీ తిక్క నిర్మాణం వహించారు.



కేదార్‌నాథ్‌లో మంచు ఉప్పెన..

కేదార్‌నాథ్: ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం 'కేదార్‌నాథ్ ధామ్ సమీపంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. కేదార్‌నాథ్ ఆలయానికి నాలుగు కిలోమీటర్ల ఎగువన ఉన్న గాంధీ సరోవర్‌పై ఆదివారం మంచు ఉప్పెన విరుచుకుపడింది. చోరాబరి హిమానీనదంలోని గాంధీ సరోవర్ ఎగువ ప్రాంతం నుంచి పెద్దమొత్తంలో మంచు కిందికి దూసుకొస్తున్న దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆలయ సందర్శనకు వెళ్లిన భక్తులు ఇదంతా తమ ఫోన్‌లలో చిత్రీకరించారు. ఈ ఘటన కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లలేదని రుద్రప్రయాగ్ జిల్లా విపత్తు నిర్వహణ అధికారి నందన్ సింగ్ రాజ్‌వార్ తెలిపారు. కేదార్‌నాథ్ సహా మొత్తం ప్రాంతం సురక్షితంగా ఉందని చెప్పారు. గత ఏడాది సైతం ఇలాంటి ఘటనలు నమోదయ్యాయి. దీంతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్, వాడియా ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో సర్వేలు నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. హిమాలయ ప్రాంతంలో ఇటువంటివి సాధారణమేనని తెలిపారు. అయితే, కేదార్ నాథ్ ధామ్ ప్రాంతంలో భద్రతను మెరుగుపరచాలని సూచించారు.

త్వరలో నీటి సమస్యకు పరిష్కారం: ఆతిశీ

న్యూఢిల్లీ : భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన చంద్రవాల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోని పంప్‌హౌస్‌ను ఢిల్లీ జలవనరుల శాఖ మంత్రి ఆతిశీ ఆదివారం సందర్శించారు. త్వరగా దానికి మరమ్మతులు చేయాలని, సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ఇతర ప్లాంట్‌లపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ గురించి ఎక్స్ వేదికగా ఆతిశీ మాట్లాడుతూ 'అధిక వర్షాల వల్ల చంద్రవాల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లోని పంపింగ్ హౌస్‌లో మోటార్లు దెబ్బతిన్నాయి. దీని వల్ల దేశ రాజధానిలోని అనేక ప్రాంతాల్లో నీటి అంతరాయం కలిగింది. సమస్యను పరిష్కరించడానికి జల్ బోర్డు రంగంలోకి దిగింది. ప్లాంట్లో దాదాపు 80 శాతం మరమ్మతులు పూర్తయ్యాయి. త్వరలో అంతరాయం లేకుండా నీటి సమస్యను పరిష్కరిస్తాం'' అని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లోకి పెద్ద మొత్తంలో వరదనీరు వచ్చి చేరింది. గత 24 గంటల్లో సఫ్దార్‌జంగ్‌లో 228.1 మిల్లీమీటర్ల వాన పడింది. వాతావరణ శాఖ దేశ రాజధానిలో జులై 2వరకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఇటీవల ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్1 పైకప్పులో కొంతభాగం కూలి ఒకరు మృతిచెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. రోహిణీ కాలనీలో విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి (39) మృతిచెందగా.. న్యూ ఉస్మాన్‌పుర్ ప్రాంతంలో వర్షపునీటి కుంటలో మునిగి ఇద్దరు చిన్నారులు, నిలిచిన నీటిలో మునిగి మరో యువకుడు మృతిచెందారు.

రాజ్యాంగంపై ప్రజలకు ఎనలేని విశ్వాసం

ప్రజాస్వామిక ప్రక్రియపై అచంచల నమ్మకం

ప్రపంచంలో అతిపెద్ద' ఎన్నికలలో 65 కోట్ల మంది ఓటు వేశారు

ప్రజలకు అభినందనలు : 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : 'ప్రపంచంలోనే అతిపెద్ద' ఎన్నికలలో పాల్గొనడం ద్వారా ప్రజలు దేశ రాజ్యాంగం, ప్రజాస్వామిక ప్రక్రియ పట్ల తమ అచంచల విశ్వాసాన్ని వ్యక్తం చేశారని, ఎన్నికల్లో 65 కోట్ల మందికి పైగా వోటు వేశారని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంలో వెల్లడించారు. మూడవ విడత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోడీ తన తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల కమిషన్‌ను, ఎన్నికల ప్రక్రియతో సంబంధం ఉన్న ప్రతి వ్యక్తి ప్రధాని మోడీ అభినందించారు. సుమారు 30 నిమిషాల సేపు సాగిన రేడియో ప్రసంగంలో ప్రధాని మోడీ అనేక అంశాలు ప్రస్తావించారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఫిబ్రవరిలో నిలిపివేశారు. వచ్చే నెల ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనబోయే భారతీయ అథ్లెట్లకు ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి ప్రేరణ ఇవ్వడానికి 'చీర్4భారత్' హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించవలసిందిగా ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. గత టోక్యో ఒలింపిక్స్‌లో భారతీయ క్రీడాకారుల ప్రదర్శన ప్రతి పౌరుని మనస్సులు గెలుచుకుందని, పారిస్ ఒలింపిక్స్ కోసం సన్నాహకాల్లో అథ్లెట్లు హృదయపూర్వకంగా పాల్గొంటున్నారని మోడీ చెప్పారు. 'మనం క్రీడాకారులు అందరినీ కలుపుకుంటే వారందరూ సుమారు 900 అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్నారు, అది నిజంగా భారీ సంఖ్య' అని ఆయన పేర్కొన్నారు, భారతీయులు మొదటిసారి కొన్ని విషయాలు చూడబోతున్నారని మోడీ సూచించారు. 'షూటింగ్‌లో మన క్రీడాకారుల ప్రతిభ వెల్లడవుతోంది. పురుషులు, మహిళల జట్లు అర్హత సాధించాయి. మన షూటర్ తనయలు భారతీయ షాట్‌గన్ బృందంలో భాగం. ఈ పర్యాయం మన బృందం సభ్యులు కుస్తీ, గుర్రపు స్వారీ కేటగరీలు అన్నిటిలో పాల్గొంటారు. ఆ కేటగరీల్లో వారు ఇంతకుముందు ఎన్నడూ పాల్గొన లేదు' అని ప్రధాని చెప్పారు. ఈ సారి కీడల్లో భిన్న స్థాయి ఉత్సుకత చూడబోతున్నామని మోడీ చెప్పారు. భారతీయ బృందం ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో కూడా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిందని ఆయన తెలిపారు. 'మన క్రీడాకారులు చదరంగం, బ్యాడ్మింటన్‌లో కూడా అద్భుత విజయాలు సాధించారు. ఇప్పుడు మొత్తం దేశం ఒలింపిక్స్‌లో కూడా మన క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇస్తారని, పతకాలు గెలుస్తారని, దేశ ప్రజల హృదయాలు గెలుచుకుంటారని ఆశిస్తోంది. రానున్న రోజుల్లో భారత బృందాన్ని కలుసుకునే అవకాశం నాకు కూడా లభిస్తుంది. మీ తరఫున వారిని ప్రోత్సహిస్తాను' అని ప్రధాని మోడీ చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'ఏక్ పేడ్ మా కె నామ్' పేరిట ప్రారంభించిన అడవుల పెంపకం కార్యక్రమం గురించి కూడా ప్రధాని రేడియో ప్రసంగంలో ప్రస్తావించారు. తన మాతృమూర్తి స్మారకార్థం తాను కూడా ఒక మొక్క నాటినట్లు మోడీ తెలియజేశారు. 'తల్లి స్మారకార్థం లేదాఆమె గౌరవార్థం మొక్కలు నాటే ప్రచారోద్యమం శీఘ్రగతిని పురోగమిస్తుండడం చూసి ఎంతో ఆనందిస్తున్నాను. ప్రజలు తమ తల్లులతో కలసి మొక్కలు నాటుతున్న చిత్రాలు లేదా వారి ఫోటోలు సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు' అని మోడీ తెలిపారు. ఈ ప్రచారోద్యమం 'భూ మాత' పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని ఆయన అన్నారు, 1857లో తొలి స్వాతంత్ర్య పోరుకు చాలా ముందుగానే 1855లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సంతాల్ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన ఆదివాసీ సమర యోధులు వీర్ సిధు, కన్హులకు ప్రధాని ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివాసీ జనాభా జూన్ 30ని 'హూల్ దివస్'గా పాటిస్తారని, విదేశీ పాలకుల అత్యాచారాలను దీటుగా ప్రతిఘటించిన వీర్ సిధు, కన్హుల సాటిలేని సాహసంతో ఈ రోజు ముడిపడి ఉందని మోడీ తెలిపారు. వర్షాకాలం ముంచుకు వస్తుండడంతో మోడీ కేరళ అట్టప్పడిలో ఆదివాసీ మహిళలు రూపొందించిన 'కర్తుంభి' గొడుగుల గురించి మాట్లాడారు. 'కర్తుంభి గొడుగుల ప్రస్థానం కేరళలోని ఒక చిన్న గ్రామం నుంచి బహుళ జాతీయ సంస్థల వరకు సాగింది. స్థానికత గురించి గొప్పగా చెప్పుకోవడానికి దీనికి మించిన ఉదాహరణ ఏమి ఉంటుంది' అని ఆయన అన్నారు. సంస్కృత వార్తల కార్యక్రమం 50 ఏళ్లు పూర్తి చేసుకోవడంపై ఆకాశవాణిని మోడీ తన ప్రసంగంలో శ్లాఘించారు. ఆ ప్రాచీన భాష భారతీయ పరిజ్ఞానం, విజ్ఞాన శాస్త్రం పురోగతిలో విశేష పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు, 'మనం సంస్కృతాన్ని గౌరవించాలని, మన దైనందిన జీవితంలో దానితో అనుసంధానం కావాలని ఇప్పటి రోజుల్లో డిమాండ ఉన్నది' అని ఆయన చెప్పారు. బెంగళూరులోని ఒక పార్కులో స్థానికులు సంస్కృతం మాట్లాడేందుకు ప్రతి ఆదివారం సమీకృతం అవుతారని మోడీ తెలియజేశారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కలిసే పోటీ

చిన్న పార్టీల ప్రయోజనాలను కాపాడుతాం : పవార్

పుణె : ఈ ఏడాది అక్టోబరులో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎన్‌సిపి (ఎస్‌పి), ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని శివసేన (యుబిటి) కలిసే పోటీ చేస్తాయని ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన పుణెలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిన్న పార్టీల ప్రయోజనాలను కాపాడాల్సిన నైతిక బాధ్యత పెద్ద పార్టీలపై ఉందన్నారు. ఆ పార్టీలు లోక్‌సభ ఎన్నికల్లో కూడా భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయని చెప్పారు. ప్రతిపక్ష పక్షాలు సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుని మహారాష్ట్ర ప్రజల ముందు నిలబెట్టాలని సూచించారు. రాష్ట్రంలో మార్పు రావాల్సిన అవసరముందని, దానిని తీసుకురావాల్సిన నైతిక బాధ్యత ప్రతిపక్షాలదేనని చెప్పారు. మహాభారతంలో అర్జునుడి దృష్టి పక్షి కన్నుపై ఉంటే... తమ దృష్టి అంతా మహారాష్ట్ర ఎన్నికలపై ఉందని చెప్పుకొచ్చారు. మహావికాస్ అఘాడీ కూటమిలో సీట్ల పంపకాలపై చర్చలు ఇంకా మొదలు కాలేదన్నారు. త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలు ఎన్‌సిపి (ఎస్‌పి), శివసేన (యుబిటి), కాంగ్రెస్‌కు పెద్ద ఎత్తున మద్దతు పలికారని చెప్పారు. ఈ పార్టీలతో పాటు వామపక్షాలు, రైతులు, వర్కర్స్ పార్టీ (పిడబ్ల్యుపి) కూడా తమ కూటమిలో భాగస్వామ్యపక్షాలుగా ఉన్నాయని, అయితే వాటికి లోక్‌సభ ఎన్నికల్లో సీట్లు కేటాయించలేదని పవార్ తెలిపారు. చిన్న పార్టీల ప్రయోజనాలను కూడా కాపాడడం తమ బాధ్యత అని అన్నారు. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రశ్నించగా, మార్కెట్‌లోకి ఖాళీ చేబులతో వెళితే ఏమవుతదని పవార్ చమత్కరించారు. బడ్జెట్ కొన్ని రోజుల అంశమే అయినా నిజం ఏమిటో త్వరలోనే తెలుస్తదన్నారు.

రిజర్వేషన్లు పెంచేందుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలి : కాంగ్రెస్

న్యూఢిల్లీ : రిజ్వేషన్‌పై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసి, అంతకు మించి పెంచేలా పార్లమెంట్‌లో చట్టం చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్‌లో భాగస్వామ్యపక్షంగా ఉన్న జెడియు శనివారం నాడు న్యాయ పరిశీలన, రక్షణ కోసం రిజర్వేషన్ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ప్రతిపాదించిన విషయం తెలిసిందే. అదే విధంగా షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సిలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టిలు), ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసి)కు రిజర్వేషన్లను 50 శాతం నుండి 65 శాతానికి పెంచుతూ బీహార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టివేస్తూ ఇటీవల పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై జెడియు కార్యవర్గ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లపై కాంగ్రెస్ స్పందించింది. 1994లో తమిళనాడు చట్టం చేసిన మాదిరిగా ఎస్‌సిలు, ఎస్‌టిలు, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లకు సంబంధించిన అన్ని రాష్ట్ర చట్టాలను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఘోషించాయని 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ గుర్తుచేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారంలో ప్రతిపక్షాలు, శనివారం జరిగిన జెడియు కార్యవర్గ సమావేశంలో రిజేర్వషన్ల అంశంపై డిమాండ్ చేయడం శుభపరిణామమన్నారు. అయితే రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ దాని మిత్రపక్షమైన బిజెపి మాత్రం ఈ విషయంలో పూర్తిగా మౌనంగా ఉందని రమేష్ అన్నారు. 50 శాతం పరిమితికి మించిన రిజర్వేషన్ చట్టాలను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురావడం సమస్యకు పరిష్కారం కాదని, ఎందుకంటే 2007లో వెల్లడించిన సుప్రీం కోర్టు నిర్ణయం ప్రకారం, చట్టాలు న్యాయ సమీక్షకు కూడా లోబడి ఉంటాయని, దీని కోసం రాజ్యాంగ సవరణ చట్టం అవసరం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితిలో, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు అన్ని వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు 50 శాతానికి మించటానికి వీలు కల్పించే రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించడమే ఏకైక మార్గం అని ఆ యన అన్నారు. ప్రస్తుత 50 శాతం పరిమితిని రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించలేదని, అయితే సుప్రీంకోర్టు వివిధ నిర్ణయాల ద్వారా నిర్ణయించిందే నన్నారు. రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేయడం కాంగ్రెస్ హామీల్లో ఒకటిగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో నాన్‌బయోలాజికల్ ప్రధాని తన వైఖరిని స్పష్టం చేస్తారా అని ప్రశ్నిస్తూ... పార్లమెంటు తదుపరి సెషన్‌లో అలాంటి బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

మణిపుర్ సమస్య మోదీ సర్కార్‌కు పట్టడం లేదు: జైరాం రమేశ్

న్యూఢిల్లీ : జాతుల మధ్య వై